PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 44 సంచిక : 205 | విజయవాడ, బుధవారం 26 ఫిబ్రవరి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Wednesday 26 February 2025 | Rs

మతతత్వ బిజెపిని, అవినీతికర తృణమూల్‌ను
ఓడిద్దాం
- సిపిఎం సమన్వయకర్త ప్రకాశ్ కరత్ పిలుపు

7

కదం తొక్కిన ఢిల్లీ బౌలర్లు
- గుజరాత్ జెయింట్స్ మహిళలపై ఘన విజయం

8

రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం

గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో చంద్రబాబునాయుడు
అందరూ గర్వపడేలా రాజధాని • మే నెలలో తల్లికి వందనం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గత ఐదేళ్లలో అన్ని విధాలా దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ఆయన జవాబిస్తూ పరిపాలన చేయలేని కొంతమంది రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారని అన్నారు. నిరుద్యోగం, ఉపాధిలేమికితోడు పెద్దఎత్తున అప్పులు పెరిగాయని, ఆర్థిక వ్యవస్థ దెబ్బతినిపోయిందని తెలిపారు. ఈ పరిస్థితిని సరిదిద్ది గాడిలో పెడుతున్నామని చెప్పారు. పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే లక్ష్యమని, ఇళ్లులేని పేదలకు ఐదేళ్లలో ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. గ్రామీణ పేదలకు మూడు సెంట్లు, పట్టణ పేదలకు రెండు సెంట్లు చొప్పున స్థలం ఇస్తామని అన్నారు. ఉగాది రోజున పి4 విధానాన్ని ఆవిష్కరిస్తామని చెప్పారు. 20 లక్షల ఉద్యోగాలను కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ఇప్పటికే రూ.6.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయులు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. తాజా పెట్టుబడుల ద్వారా ఐదు లక్షల ఉద్యోగాలు వస్తాయని వివరించారు . ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని చెప్పారు. కేవలం పింఛన్లకే రూ.34 వేలు కోట్లు ఏటా ఖర్చు చేస్తున్నామని వివరించారు. పోలవరానికి రూ.12 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందని చెప్పారు. అందరూ గర్వించేలా అమరావతి రాజధానిని నిర్మిస్తామని అన్నారు. మే నెలలో తల్లికి వందనం ఇస్తామని, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ అందిస్తామని చెప్పారు. సంక్షేమంలో వెనుకాడ బోమని, అదే సమయంలో అభివృద్ధిని విస్మరించమని



తెలిపారు. గతంలో కేంద్రం ఇచ్చిన గ్రాంట్లను కూడా వాడుకోలేదని చెప్పారు.

రౌడీల మాదిరి వ్యవహరించారు

అసెంబ్లీని గతంలో కౌరవసభలా మార్చారని, రౌడీల్లా వ్యవహరించారని విమర్శించారు. వారు చేసిన అన్యాయాలను తట్టుకోలేని ప్రజలు ఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపించారని చెప్పారు. 11 మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే 11 నిముషాలు కూడా అసెంబ్లీలో కూర్చోకుండా వెళ్లిపోతున్నారని అన్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తే అసెంబ్లీకి వస్తామని చెబుతున్నారని, అది ప్రజలు ఇవ్వాలని, ప్రభుత్వం కాదని చెప్పారు. గత పాలకుల అన్యాయాలను ఎదుర్కొనేందుకే టిడిపి, జనసేన, బిజెపి కలిసి పోటీ చేశామని, దీనిలో స్వార్థం ఏమీ లేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్రం ఆదుకుంటోందని చెప్పారు.

వివేకా హత్య గుర్తుకువచ్చింది: పవన్‌కల్యాణ్

అసెంబ్లీలో వైసిపి విధ్వంసం చూస్తే వివేకానందరెడ్డి హత్య గుర్తుకు వచ్చిందని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ సుధాకర్ చనిపోయిన వైనం, జంగారెడ్డిగూడెం కల్తీసారా మరణాలు, సుప్రీం కోర్టు జడ్జిపై లేఖరాయడం, హైకోర్టు న్యాయమూర్తులపై సోషల్ మీడియాలో అసభ్య పదజాలం తదితర అంశాలు కూడా గుర్తుకు వచ్చినట్లు చెప్పారు. అమరావతి రైతులను రక్తం వచ్చేలా కొట్టారని అన్నారు. వైసిపి నాయకులు గొడవలు, బూతులకు పర్యాయపదంగా మారారని అన్నారు. ఇన్ని సంవత్సరాలు చంద్రబాబు తట్టుకుని నిలబడ్డారంటే ఆయనకు హ్యాట్సాప్ అని అన్నారు. ఇదే సభ్యులు గవర్నర్ ముందు గొడవ చేశారని, ఆయన సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్న సమయంలో ఆయన కళ్లలోకి కూడా చూసేందుకు ధైర్యం చేయలేదని అన్నారు. వైసిపి నేతల తీరుపై గవర్నర్‌కు క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. 15 ఏళ్లపాటు ఎన్‌డిఎ కూటమి అధికారంలో ఉంటుం దని, తాము కూడా కలిసే ఉంటామని, లేకపోతే ప్రజలకు ద్రోహం చేసినట్లేనని చెప్పారు. గవర్నర్‌కు గౌరవం ఇవ్వని పార్టీలు సభలోకి రాకూడదని అన్నారు. మధ్యాహ్నం విరామం అనంతరం శాసనసభ్యులు సుందరపు విజయకుమార్, కె.మురళీమోహన్, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎం.మాలకొండయ్య, ఎన్.ఈశ్వరరావు, గురజాల జగన్‌మోహన్, ఎం.ఎస్.రాజు, ఆరణి శ్రీనివాసులు, బిజెపి శాసనసభా పక్షనేత విష్ణుకుమార్‌రాజు ధన్యవాద తీర్మానంపై మాట్లాడారు.

ఏనుగుల బీభత్సం

ముగ్గురు దుర్మరణం • మరో ఇద్దరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి- రైల్వేకోడూరు, రాయచోటి టౌన్ (అన్నమయ్య జిల్లా)

అన్నమయ్య జిల్లాలో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండల పరిధిలోని గుండాలకోన వద్ద యాత్రికులపై దాడి చేశాయి. ఈ దుర్ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. పోలీసులు అటవీ శాఖాధికారుల కథనం ప్రకారం... బుధవారం శివరాత్రి పండగను పురస్కరించుకొని ఓబులవారిపల్లి మండలం వై.కోట సమీపంలోని గుండాలకోనకు సందర్శకులు రెండు రోజుల నుంచి అధికంగా వస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి సుమారు మూడు గంటల సమయంలో ఆలయానికి నడుచుకుంటూ వెళ్తున్న యాత్రికులపై ఏనుగుల మంద దాడి చేసి బీభత్సవం సృష్టించింది. దీంతో, ఉర్లగట్టుపోడు దళితవాడకు చెందిన వంకాయల దినేష్ (35), కె.బుడుగుంటపల్లె పంచాయతీ కన్నగుంట ఎస్‌టి కాలనీకి చెందిన తుపాకుల మణెమ్మ (30), తిరుపతి చంగల్ రాయుడు (30) మృతి చెందారు. ఉర్లగట్టుపోడు దళితవాడకు చెందిన పలిగెల రాజశేఖర్, సి.అమ్ములు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ప్రథమ చికిత్స

మృతదేహాల వద్ద విలపిస్తున్న మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్

అనంతరం తిరుపతిలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అదనపు ఎస్‌పి (అడ్మిన్) వెంకటాద్రి, సిసిఎఫ్ సెల్వం, డిఎఫ్‌ఒ జగన్నాథ్ సింగ్, సబ్ డిఎఫ్‌ఒ సుబ్బరాజు, ఎఫ్‌ఆర్‌ఒ పిఎ శ్యాంసుందర్ సంఘటనా స్థలిని పరిశీలించారు.

సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రుల దిగ్భ్రాంతి

ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, మిగతా 2లో

ఎమ్మెల్సీ ఎన్నికలకు భారీ బందోబస్తు
- వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీతో పర్యవేక్షణ
- మూడు ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలు

3

15 అడుగుల ఎత్తున బురద
- బోరింగ్ మిషన్‌కు 1.5 కిమీ దూరంలో రక్షణ బృందాలు

7

మండలిలో వాగ్యుద్ధం
- టిడిపి వర్సస్ వైసిపి
- విసిల రాజీనామాలపై సవాళ్లు
- 4లక్షల ఉద్యోగాలిచ్చామని అనలేదు : లోకేష్ వివరణ

2

సిఎం లేఖకే విలువ లేదా?

- ఇది ఆయనకే అవమానం
- దశదిశాలేని గవర్నర్ ప్రసంగం
- మండలి ప్రతిపక్షనేత బొత్స

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని సిఎం కార్యాలయం నుండి లేఖ రాసినా ఖాతరు చేయకపోవడం ముఖ్యమంత్రికే అవమానమని మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ అన్నారు. శాసనమండలి సమావేశాలను మంగళ వారం బాయ్‌కాట్ చేసిన అనంతరం అసెంబ్లీ బయట ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ లేఖను ఎపిపిఎస్‌సి ఖాతరు చేయలేదని తెలుగుదేశం పార్టీవారే చెప్పారని, తాము చెప్పడం లేదని అన్నారు. గ్రూప్-2 అనేది సున్నితమైన అంశమని జాగ్రత్తగా పరిశీలించి న్యాయం చేయాలని వైసిపిగా తాము కోరామని చెప్పారు. రాష్ట్రంలో యూనివర్శిటీ విసిలం దరినీ బెదిరించి రాజీనామా చేయించారని, దీనిపై విచారణ జరగాలని అన్నారు. ఇదే అంశంపై మండలిలో మంత్రి లోకేష్ వ్యాఖ్యలకు సమాధానం చెప్పామని, ఎవరైనా తప్పుచేస్తే వారిపై చర్యలు తీసుకోవాలని కోరామనీ అన్నారు. బడ్జెట్‌పై గవర్నర్‌ది దశాదిశలేని ప్రసంగమని అన్నారు. గవర్నర్‌తో గత ప్రభుత్వం విధ్వంసం చేసిందని చెప్పించడంతోపాటు

మీడియాతో మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ

వ్యక్తిగత విమర్శలు చేయిం చారని అన్నారు. ఆయనతో అసంబద్ధ వ్యాఖ్యలు చేయించడం సరికాదని తెలిపారు. ప్రభుత్వం ప్రజలికిచ్చిన సూపర్‌సిక్స్ హామీలు ప్రస్తావించకుండా 2047లో చేయబోమే సూపర్‌టెన్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. అంటే సూపర్‌సిక్స్‌కు నీళ్లు వదిలేసినట్లేనా అని ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగం రోజున సభకు వస్తే లెక్కకు రాదనే వ్యాఖ్యలను తాము పట్టించుకోబోమని అన్నారు. 'హాజరు కోసం సభకు రాలేదు, మా హక్కును గరవ్నర్ ద్వారా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని మాత్రమే సభకు వచ్చాం' అని బొత్స తెలిపారు. స్పీకర్ పిలిచి అడిగినా ఇదే విషయం చెబుతామని, తమది రాజకీయ పార్టీ అని, అన్ని అంశాలపైనా సందర్భం, సమయాన్ని బట్టి ఏమి చేయాలతో సిద్ధంగా ఉంటామని తెలిపారు. నాయకుడు అప్పటిక ప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకుంటారని, అలా తీసుకోలేక పోతే మిగతా 2లో

కూటమికి ఎదురుగాలి

పిడిఎఫ్‌కు లభిస్తున్న విశాల మద్దతు • మూడు ఎమ్మెల్సీ స్థానాలకు రేపే పోలింగ్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రెండు పట్టభద్రుల, ఒక ఉపాధ్యాయ శాసన మండలి నియోజక వర్గాలకు జరుగుతున్న ఎన్నికల్లో అధికార టిడిపి కూటమికి ఎదురుగాలి వీస్తోంది. పోలింగ్ దగ్గర పడుతున్నకొద్దీ కూటమి అభ్యర్థుల్లో ఓటమి గుబులు కనిపిస్తోంది. ఎలాగైనా గెలిచేందుకు ఎన్నికల కోడ్ ఉల్లఘనలు, అధికార దుర్వినియోగం, ప్రలోభాలను ఆశ్రయించారు. చివరికి బెదిరింపులకు సైతం పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఎంఎల్‌సి ఎన్నికల్లో రాజకీయ పార్టీల జోక్యం తారాస్థాయికి చేరడం గతంలో ఎన్నడూ కనీవినీ ఎరగలేదని ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లు ఆశ్చర్యానికి, విస్మయానికి గురవుతున్నారు. ఉత్తరాంధ్ర మూడు ఉమ్మడి జిల్లాల టీచర్స్ నియోజకవర్గం, ఉభయగోదారి, కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ స్థానాలకు గురువారం (ఫిబ్రవరి 27) పోలింగ్ జరుగుతోంది. మంగళవారంతో ప్రచారం ముగిసింది. కాగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించక ముందు నుంచే అధికార కూటమి ఆ స్థానాలను తమ ఖాతాలో వేసుకునేందుకు ఎత్తులు వేయడం ప్రారంభించింది. శాసన మండలిలో ఎలాగైనా కూటమి బలాన్ని పెంచుకునే లక్ష్యంతో పని చేయనారంభించింది. అందుకనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రత్యేకంగా సమీక్షలు, టెలికాన్ఫరెన్స్‌లు తరచు నిర్వహించి జిల్లా, మండల, క్షేత్ర స్థాయి శ్రేణులను రంగంలోకి దించారు.

మితిమీరిన రాజకీయ జోక్యం

పెద్దల సభ సభ్యుల ఎన్నికలకు రాజకీయ పార్టీలు దూరంగా ఉండటం కద్దు. కాగా అభ్యర్థులను నిలబెట్టే స్థాయికి కూటమి చేరింది. టీచర్స్ నియోజకవర్గ ఎన్నికను సైతం ఈ సారి టిడిపి నేరుగా ప్రభావితం చేస్తోంది. ఎంఎల్‌సి ఎన్నికలు శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు గల ఏడు ఉమ్మడి జిల్లాల పరిధిలోని దాదాపు వంద అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరుగుతున్నాయి. అక్కడ దాదాపు అన్ని సీట్లల్లో కూటమి ఎంఎల్‌ఎలు ఉన్నారు. కొంత మంది మంత్రులూ అయ్యారు. ప్రభుత్వంలోకొచ్చిన ఎనిమిది మాసాల్లో జరిగే ఎన్నికల్లో తమ అభ్యర్థులు ఓటమి చెందితే ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత మొదలైందన్న సంకేతాలొస్తాయని, అవి ప్రతిపక్షాలకు రాజకీయంగా అవకాశంగా మారతాయన్న భయంతో కూటమి ఎన్నికల్లో అడ్డదార్లు తొక్కుతోందన్న చర్చ జరుగు తోంది. అందులో భాగమే కోడ్ ఉల్లంఘనలు, నిరుద్యోగులు, టీచర్లకు అనుకూల వాగ్దానాలు, ప్రకటనలకు దిగింది. ఎన్నికలు జరుగుతున్న ఉత్తరాంధ్ర టీచర్స్ స్థానంలో తమ అభ్యర్థికి ఓటు వేయాలని టిడిపి ఎంఎల్‌ఎలు విద్యాలయాలకు వెళ్లి, ప్రిన్సిపాల్ కుర్చీల్లో కూర్చొని హుకుం జారీ చేసిన సన్నివేశాలు కనిపించాయి. అధికారపార్టీ ఎంఎల్‌ఎలు ఈ విధంగా యధేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాన్ని కూటమి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. చేతిలో ఉన్న అధికారం, డబ్బు, సోషల్ మీడియా, ఇతర ప్రచార సాధనాలతో అసత్య ప్రచారానికి ఒడిగడుతోంది. ఈ ఒక్క నియోజకర్గంలోనే పదుల సంఖ్యలో ఎంఎల్‌ఎలు మోహరించి పని చేస్తున్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులకు అనుకూలత

కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి కెఎస్ లక్ష్మణరావు, ఉభయ గోదావరి పట్టభద్రుల నియోజకవర్గానికి డి వీర రాఘవులు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గానికి కె విజయగౌరి పిడిఎఫ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. వీరు ముగ్గురికీ రాజకీయాలకు అతీతంగా ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఇతర అన్ని వర్గాల నుంచీ విశేష ఆదరణ కనిపిస్తోంది. పలు ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి. తొలి నుంచీ ముగ్గురు పిడిఎఫ్ అభ్యర్థులూ హుందాగా ప్రచారంలో దూసుకెళ్లారు. పిడిఎఫ్‌కు ఉపాధ్యాయ, పట్టభద్రుల, నిరుద్యోగ, విద్యార్థి, యువజన, సమాజంలోని రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక, దళిత, గిరిజన, బిసి, మైనార్టీ తరగతుల సమస్యలపై మండలిలో, బయట పోరాడిన చరిత్ర ఉంది. ఆ వారసత్వమే అన్ని వర్గాల ఓటర్లను ఆలోచింపజేస్తోంది. గ్రూపు-2 పరీక్షల నిర్వహణలో గందరగోళం, మెగా డిఎస్‌సి కాలయాపన, సిపిఎస్ రద్దు, విద్యారంగంలో సంస్కరణలు ఇవన్నీ ఆయా వర్గాల్లో చర్చనీయాంశం కావించారు పిడిఎఫ్ అభ్యర్థులు. తమను గెలిపిస్తే వాటి సాధనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రోజు రోజుకూ పిడిఎఫ్ అభ్యర్థులకు ఆదరణ వెల్లివిరుస్తుండటంతో కూటమి ఆందోళన చెందుతోంది.

వైసిపి నేతలకు ముందస్తు బెయిల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

టిడిపి కార్యాలయం, చంద్రబాబునాయుడు నివాసంపై దాడి కేసులో వైసిపి నాయకులు దేవినేని అవినాష్, జోగి రమేష్, లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, గవాస్కర్ సహా 24 మందికి సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించడంతో వైసిపి నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుధాన్షు దులియా, జస్టిస్ కె వినోద్ చంద్రన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం మంగళవారం విచారించింది. వాదోపవాదాల అనంతరం షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని, లేనిపక్షంలో బెయిల్ ఆదేశాలు రద్దవుతాయని హెచ్చరించింది. పిటిషనర్లు తమ పాస్‌పోర్టులను అప్పగించాలని ఆదేశించింది. దర్యాప్తు అధికారికి తెలియజేయకుండా విదేశాలకు వెళ్లకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. దేవినేని అవినాష్ తరపు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ రాష్ట్రంలో పాలక పక్షం మారిన తరువాత దర్యాప్తు కొత్తగా ప్రారంభించిందని తెలిపారు. సాక్ష్యంగా నమోదు చేసిన సిసిటివి ఫుటేజ్‌లో నిందితుడు అవినాష్‌ను గుర్తించలేదని తెలిపారు.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై తలో దారి !

- ఐరాస భేటీలో బట్టబయలైన విభేదాలు
- అమెరికాను వ్యతిరేకించిన ఇయు దేశాలు
- దాదాపు ఒంటరైన అగ్రరాజ్యం

న్యూయార్క్ : సోమవారం జరిగిన ఐరాస సర్వసభ్య సమావేశంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. సమావేశం రెండు తీర్మానాలను ఆమోదించగా ఓటింగుకు భారత్ గైర్హాజరు అయింది. వీటిలో ఒక దానికి ఉక్రెయిన్, యూరోపియన్ యూనియన్ మద్దతు ఇవ్వగా మరో తీర్మానాన్ని అమెరికా ప్రతిపాదించింది. అయితే అట్లాంటిక్ దేశాలు కొన్ని సవరణల ద్వారా తీర్మానాల్లో మార్పులు చేశాయి. ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించేం దుకు అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, ఇమ్మానుయేల్ మాక్రాన్ వాషింగ్టన్‌లో సమావేశమైన సమయంలోనే పశ్చిమ దేశాల మధ్య భిన్నాభిప్రాయా

రష్యాను దురాక్రమణదారుగా పేర్కొంటూ ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేస్తున్న అమెరికా ప్రతనిధి

లు వ్యక్తం కావడం గమనార్హం. కాల్పుల విరమణ ఏ మేరకు విజయం సాధించిందన్న విషయంపై ఇరువురు నేతలు పరస్పర విరుద్ధంగా స్పందించారు. రష్యాకు ఇజ్రాయిల్ శాశ్వతంగా భూమిని కోల్పోవా ల్సిందేనని అమెరికా అంటోంది. దీనిపై మాక్రాన్ స్పందిస్తూ 'శాంతి అంటే ఉక్రెయిన్ లొంగిపోవడం కాదు. గ్యారంటీలు లేకుండా కాల్పుల మిగతా 7లో

రూపాయికి టారిఫ్‌ల సెగ
- 51 పైసలు పతనం

న్యూఢిల్లీ : అమెరికా టారిఫ్ యుద్ధ అనిశ్చితికి తోడు దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడంతో రూపాయి విలువ మరింత పతనమైంది. స్టాక్ మార్కెట్ల వరుస పతనం.. ఎఫ్ఐఐలు తరలిపోవడంతో నిత్యం ఒత్తిడిని ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 51 పైసలు క్షీణించి 87.23కు దిగజారింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్చేంజీలో డాలర్‌తో రూపాయి విలువ 86.83 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో ఏకంగా 87.23కి పడిపోయింది. తుదకు 51 పైసలు కోల్పోయి 87.23 వద్ద ముగిసింది. ముడి చమురు బ్యారెల్ ధర 0.12 శాతం తగ్గి 74.69 వద్ద ముగిసింది. సోమవారం సెషన్‌లో రూ.6,286.70 కోట్ల ఎఫ్ఐఐలు తరలిపోయాయి. ఈ నెల దాదాపు రూ.30 కోట్ల విదేశీ పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే డాలరుతో రూపాయి విలువ 90కి చేరినా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదని నిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌కు ట్రంప్ ప్రభుత్వం వ్యూహాత్మక భాగస్వామి అని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వానికి ట్రంప్ టారిఫ్‌ల చర్యలతో రూపాయి పతనం, మార్కెట్ల క్షీణతతోనైనా మేలుకొలుపు కావాలని నిపుణులు సూచిస్తున్నారు.

జివో 2 రద్దు చేయాలి

- స్కీం వర్కర్లకు కనీసం వేతనం
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్రప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీసం వేతనం అమలు కాదంటూ రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన జివో 2ను తక్షణం వెనక్కి తీసుకోవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శాసనమండలిలో మంగళవారం ఆయన మాట్లాడుతూ చిరుద్యోగులు, స్కీం వర్కర్లు, అంగన్‌వాడీ కనీస వేతనం, హెచ్‌ఆర్ పాలసీల గురించి గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించలేదని అన్నారు. వారికి మేలు చేయకపోగా కనీస వేతనం అమలు కాదని జివో 2 విడుదల చేయడం అన్యాయమని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో గవర్నర్ ప్రసంగంలో స్పష్టత లేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సి ఎప్పటికీ భర్తీ అవుతుందని ప్రశ్నించారు. పాఠశాల విద్యలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పలేదన్నారు. ఏకపక్షంగా సంస్కరణలు తీసుకొస్తే విద్యారంగానికి నష్టం చేకూరుతుందని చెప్పారు. సమాంతర మీడియం, ప్లస్ టు, పాఠశాల స్ట్రక్చర్‌లపై ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్ మెంట్ అమలు కావడం లేదన్నారు. తొమ్మిది నెలల నుంచి ఎలువంటి సహాయాన్ని అందించకుండానే రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పడం సరికాదని పేర్కొన్నారు. కౌలు రైతులకు ఉపయోగపడే విధంగా ఈ సమావేశాల్లో చట్టం చేయాలని కోరారు. సాగునీటి ప్రాజెక్టులను ఎప్పటికి పూర్తిచేస్తారో చెప్పలేదన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచే మార్గాలు చూపకుండా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత భారత్, రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యం కాదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదని, రూ.25వేల కోట్ల బకాయిలు, 12పిఆర్‌సి, ఐఆర్, డిఎల గురించి ప్రస్తావించలేదన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చెప్పారు. నిరుద్యోగ భృతి ఎప్పటి నుంచి అమలు చేస్తారో ప్రస్తావించలేదన్నారు.

వైసిపి సభ్యులు వ్యవహరించిన తీరు సరికాదు

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గవర్నర్ ప్రసంగం సమయంలో వైసిపి సభ్యులు వ్యవహరించిన తీరు సరికాదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. శాసనసభ రెండో రోజు గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం చర్చ ప్రారంభసమయంలో ఆయన మాట్లాడారు. సీనియర్ నేత బొత్స సత్యనారాయణ పక్కనే ఉండి కూడా జగన్ చేసేది తప్పని చెప్పలేదని, జగన్ భవిష్యత్తులోనైనా విజ్ఞతతో వ్యవహరించాలన్నారు. వైసిపిసభ్యులు చేస్తున్న పని తప్పని చెప్పాల్సిందిపోయి జగన్ నవ్వుకుంటూ ఉన్నారని స్పీకర్ అన్నారు. అనంతరం నందికొట్కూరు శాసనసభ్యుడు జయసూర్యఎమ్మెల్యేలకు శిక్షణా తరగతులు జరగకుండా కోట్ల రూపాయలు వెచ్చించారంటూ సాక్షిపత్రికలో తప్పుడు కథనం రాశారని , సాక్షి మీడియాపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో ఆ మీడియాకు ప్రివిలైజ్ నెటీసులు ఇవ్వాలని సభా హక్కుల కమిటీకి రిఫర్ చేస్తున్నట్లు వెల్లడించారు.

18 మంది డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

ప్రజాశక్తి - అమరావతిబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం 18మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలనాశాఖ మంగళవారం జిఒఆర్‌టి నెంబరు 408ని విడుదల చేసింది. నెల్లూరు జిల్లాలో స్పెషల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న వికె సీనానాయక్‌ను ఎపి మెడికల్ సర్వీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు మెంబర్ సెక్రటరీగా నియమించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

వంశీ రిమాండ్ పొడిగింపు

- తొలి రోజు ముగిసిన పోలీసు కస్టడీ

ప్రజాశక్తి - విజయవాడ

టిడిపి కార్యాలయంపై దాడి, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో అరెస్టయిన గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రిమాండ్‌ను విజయవాడలోని ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక కోర్టు పొడిగించింది. వంశీ 14 రోజుల రిమాండ్ గడువు ముగిసిన నేపథ్యంలో మంగళవారం విజయవాడ జైలు నుంచి వంశీని వర్చువల్‌గా మేజిస్ట్రేట్ ముందు పోలీసులు హాజరుపరిచారు. రిమాండ్‌ను పొడిగించాలని కోర్టును కోరారు. ఈ క్రమంలో వంశీ రిమాండ్‌ను కోర్టు పొడిగించింది. మరోవైపు ఇదే కేసులో వల్లభనేని వంశీని విచారణ కోసం పటమట పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. తొలిరోజు రెండున్నర గంటలపాటు ఆయనను పలు అంశాలపై విచారించారు. టిడిపి కార్యాలయంపై దాడి ఎవరి ఆదేశాలతో చేయించారు? ఎందుకు చేయించారు? సత్యవర్ధన్ స్టేట్‌మెంట్‌పైనా ప్రశ్నలను పోలీసులు సంధించినట్లు సమాచారం. సత్యవర్ధన్ కిడ్నాప్‌నకు సంబంధించి పలు ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. ఈ కేసుతో తనకు ఎటువంటి సంబంధమూ లేదని వంశీ సమాధానమిచ్చినట్లు సమాచారం.

రీ సర్వే చేస్తున్న ప్రాంతాల్లో సర్వేయర్లకు బయోమెట్రిక్ వెసులుబాటు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భూములు రీ సర్వే చేస్తున్న ప్రాంతాల్లోని గ్రామ వార్డు సచివాలయాల్లోని సర్వేయర్లుకు బయోమెట్రిక్ వేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇప్పటి వరకు ఆ సౌకర్యం లేక పోవడంతో ఉద్యోగి ఎక్కడ పోస్టింగ్ ఇస్తే అక్కడే బయో మెట్రిక్ వేయాల్సి రావడంతో ఇబ్బందులు పడుతున్నామనిసర్వేయర్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు జారీ చేసింది.

వేధింపులకు ఇవిగో ఆధారాలు...

- ఎక్స్‌లో వైస్‌ఛాన్స్‌లర్ లేఖను పోస్టు చేసిన వైసిపి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ద్వారా విద్యాశాఖ మంత్రి లోకేష్ రాష్ట్రంలోని యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్లను రాజీనామా చేయాలని ఒత్తిడి తెచ్చారని వైసిపి పేర్కొంది. దీనిపై మంగళవారం పార్టీ అధికారిక ఎక్స్‌లో ఓ విసి రాసిన లేఖను పోస్టు చేసింది. నారా లోకేష్ ఆదేశాలతోనే ఛైర్మన్ స్వయంగా విసిలను పిలిచి రాజీనామా చేయాలని ఆదేశించారని అందులో పేర్కొంది. ఒక విసి తన రాజీనామా లేఖలో మంత్రి లోకేష్ బెదిరించినట్లు స్పష్టంగా రాశారని పేర్కొంది. విసిలను ఎందుకు బెదిరిస్తున్నారని శాసనమండలిలో మంత్రిని ప్రశ్నించగా, వారు గవర్నర్ అధికారాల కిందకు వస్తారని చెప్పారని తెలిపింది. అయితే బెదిరించినట్లు ఆధారాలు చూపడంతో విచారణకు ఆదేశిస్తామని చెప్పారని పేర్కొంది. విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయా ? అని ఎక్స్‌లో ప్రశ్నించింది. దీనికి మౌనమే లోకేష్ సమాధానం అయిందని, బెదిరించిన ఆధారాలను తాము బయటపెడుతున్నట్లు తెలుపుతూ విక్రమ సింహపురి విసి రాసిన లేఖను ఎక్స్‌కు లింకు చేసింది. ఏ మాత్రం నిజాయితీ ఉన్నా మంత్రి లోకేష్ విసిల రాజీనామాపై న్యాయబద్ధంగా విచారణ జరిపించాలని, లేదా నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని అప్పుడే వాస్తవాలు బయటకు వస్తాయని తెలిపింది.

మండలిలో వాగ్యుద్ధం

- టిడిపి వర్సస్ వైసిపి
- విసిల రాజీనామాలపై సవాళ్లు
- 4 లక్షల ఉద్యోగాలిచ్చామనలేదు : లోకేష్ వివరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనమండలిలో అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి సభ్యుల మధ్య పలుసార్లు వాగ్వివాదం చోటుచేసుకుంది. వైసిపి సభ్యులు తుమాటి మాధవరావు, వరుదు కళ్యాణి, పి చంద్రశేఖర్ రెడ్డి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగిస్తున్న సమయంలో మంత్రులు, అధికార పార్టీ సభ్యులు పలుసార్లు జోక్యం చేసుకున్నారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్(విసి)ల చేత బలవంతంగా రాజీనామా చేయించారని పి చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. దీనిపై మంత్రి లోకేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆధారాలు ఇస్తే విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విసిల రాజీనామాపై విచారణ జరిపించాలని కోరారు. అనవసరమైన ఆరోపణలు చేయడం సరికాదని మంత్రి లోకేష్ అన్నారు. గవర్నర్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలు నడుస్తాయని, ఎవరు బెదిరించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మాటలను

ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ ప్రమేయం లేకుండా మొదటిసారి విసిల నియామకాలు చేపట్టామని తెలిపారు. ఈ అంశంపై చంద్రశేఖర్ రెడ్డి, లోకేష్ మధ్య కొంతసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. అనంతరం మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ అంశంపై విచారణ జరిపితే నిరూపిస్తామని డిమాండ్ చేశారు. చట్టం ప్రకారం చేయాల్సింది చేసుకోవాలని, బెదిరిపోయే వారు ఎవరూ లేరని బొత్స సత్యనారాయణ అన్నారు. సభ అదుపులోకి రాకపోవడంతో మండలి ఛైర్మన్ సభను కొంతసేపు వాయిదా వేశారు. అనంతరం తిరిగి ప్రారంభమైన తరువాత కూడా ఇదే అంశంపై ఇరువురి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో సభ నుంచి వైసిపి సభ్యులు వాకౌట్ చేశారు. అంతకుముందు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మద్దతు ఇవ్వకపోతే కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఏర్పాడే అవకాశం లేదని వైసిపి సభ్యులు కళ్యాణి వ్యాఖ్యాలపై మంత్రి లోకేష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. 9 నెలల్లో 4లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించినట్టు గవర్నర్ ప్రసంగంలో చెప్పారని, ఏ శాఖల్లో ఇచ్చారో, ఎక్కడ ఇచ్చారో చెప్పాలని కళ్యాణి ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని రూ.6.5లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, దీనివల్ల 4లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని కల్పించలేదని తెలిపారు. ఈ అంశంపై కూడా టిడిపి, వైసిపి సభ్యుల మధ్య కొంతసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది.

శాసనమండలిలో మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ, నారా లోకేష్

నిరాశపరిచిన గవర్నర్ ప్రసంగం

- వైసిపి ఎమ్మెల్సీ కళ్యాణి, చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గవర్నర్ ప్రసంగం నిరాశపరిచిందని వైసిపి ఎమ్మెల్సీలు టి మాధవరావు, వరుదు కళ్యాణి, పి చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంగళవారం వారు మాట్లాడారు. టి మాధవ రావు మాట్లాడుతూ రైతులకు ఆర్థిక సహాయం కింద రూ.20వేలు ఇవ్వకుండా మోసం చేశారని విమర్శించారు. 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, గడిచిన 9 నెలల్లో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగ భృతి గురించి ప్రస్తావించలేదన్నారు. మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లలో ఒక్కటే ఇచ్చారని తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళలకు ఆర్థిక సహాయం పథకాల ప్రస్తావన లేదన్నారు. 2014-19 మధ్య పరిశ్రమలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, 2019-24 మధ్య తమ ప్రభుత్వం అందించిందని చెప్పారు. పర్యాటక అభివృద్ధిలో మాటలకే ప్రభుత్వం పరిమితమయిందని విమర్శించారు. వరుదు కళ్యాణి మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగాన్ని అధికార పార్టీ రాజకీయ ప్రసంగంగా మార్చిందని విమర్శించారు. తొమ్మిది నెలల పాలన రాష్ట్రానికి అప్పులు, ప్రజలకు తిప్పలు ఉన్నాయని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగంలో సుపరిపాలన అందిస్తున్నామని చెప్పారని, సూపర్ సిక్స్ ఎగ్గొట్టడసుపరిపాలనా అని ప్రశ్నించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. ప్రజలపై రూ.15వేల కోట్ల విద్యుత్ భారాలు మోపారని పేర్కొన్నారు. ప్రత్యేక హోదా సాధించే అవకాశం ఉన్నా సాధించలేదన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించేందుకు కేంద్రం వద్ద రాజీపడ్డారని విమర్శించారు. పి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రెండేళ్లల్లో ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పకుండా విజన్-2047తో ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. దేశంలో ఎక్కడా కూడా ప్రభుత్వం మారిన వెంటనే యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు(విసి) మూక్కుమ్మడిగా రాజీనామా చేయలేదన్నారు. కానీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 17 యూనివర్సిటీల విసిలు రాజీనామా చేశారని తెలిపారు. ప్రభుత్వ విప్ కూన రవికుమార్ మాట్లాడుతూ వైసిపి పాలనలో నిధులన్నీ నాయకులు జేబుల్లోకే వెళ్లాయని, అ విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని బయటకు తెచ్చేందుకు ఎనిమిది నెలలు పట్టిందని అన్నారు. ధన్యవాద తీర్మానంలో లోకం నాగమాధవి తెనాలి శ్రావణ్‌కుమార్, ఆదిరెడ్డి వాసు, పార్ధసారధి, ఎస్.విజయకుమార్, కె.మురళీమోహన్, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎం.మాలకొండయ్యా, ఎస్.ఈశ్వరరావు, గురజాల జగన్మోహన్, ఎంఎస్.రాజు, ఆరణి శ్రీనివాసులు, విష్ణుకుమార్‌రాజు, ఆదినారాయణరెడ్డి, ఎం.ఉగ్రనరసింహారెడ్డి, జివి.ఆంజనేయులు మాట్లాడారు.

వాయిదా తీర్మానం తిరస్కరణ

శాసనమండలి సోమవారం ప్రారంభం కాగానే సూపర్ సిక్స్ పథకాలపై వైసిపి వాయిదా తీర్మానం అందజేసింది. సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి చర్చించాలని సభ్యులు తుమాటి మాధవరావు, బి ఇశ్రాయిల్, కె రవిబాబు ఛైర్మన్ కె మోషేనురాజుకు అందించారు. ఈ తీర్మానాన్ని ఛైర్మన్ తిరస్కరించారు. ఈ అంశంపై చర్చించాలని సభ్యులు వారి స్థానాల నుంచి ఛైర్మన్ పోడియం వరకు వచ్చి ఆందోళన చేపట్టి నినాదాలు చేశారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

- కెవిపిఎస్ పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసన మండలికి ఈ నెల 27న జరగనున్న ఎన్నికల్ల పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్రంలోని పట్టభద్రులు, ఉపాధ్యాయులకు కెవిపిఎస్ విజ్ఞప్తి చేసింది. శాసనమండలి చరిత్రను పరిశీలిస్తే పిడిఎఫ్ తరపున గెలిచిన అభ్యర్థులు ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, నిరుద్యోగ, దళిత, గిరిజనులు, పట్టభద్రుల సమస్యలను, ఇతర ప్రజాసంఘాల పోరాటాలను శాసనమండలి వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేకించి సామాజిక సమస్యలపై మండలిలో ప్రస్తావించారని వెల్లడించారు. దళితుల నిధులు దళితులకే ఖర్చు చేయాలని, దళిత, గిరిజన బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని ప్రస్తావించారని పేర్కొన్నారు. కృష్ణా - గుటూరు, ఉభయ జిల్లాల పట్టభద్ర నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థులు కెఎస్ లక్ష్మణరావు, డివి రాఘవులు, ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ పిడిఎఫ్ అభ్యర్థి కె విజయ గౌరిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం

- మృతుల్లో తల్లీకూతుళ్లు

ప్రజాశక్తి-యంత్రాంగం

గుంటూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ద్విచక్రవాహన్ని లారీ ఢీకొని తల్లీకూతుళ్లు, బస్సును తప్పించబోయి ప్రమాదవశాత్తు బస్సు కిందపడి ఇద్దరు యువకులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు రూరల్ మండలం అడవితక్కెళ్లపాడుకు చెందిన వింజమూరు నాగలక్ష్మి (38), ఆమె కుమార్తె వింజమూరి చరణ్య (14) ద్విచక్ర వాహనంపై రెడ్డిపాలెంలో ఒక శుభ కార్యాక్రమానికి వెళ్తున్నారు. అమరావతి రోడ్డులోని చిల్లీస్ రెస్టారెంట్ వద్ద రోడ్డు దాటుతుండగా గుంటూరు నుంచి అమరావతి వైపు వస్తున్న లారీ వేగంగా ఢీకొనడంతో వారిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు.

తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరం గ్రామంలోని జాలరిపేటకు చెందిన నాగమల్లి ముత్యాలరావు (18), బొడ్డు వెంకటేష్ (16) కలిసి కాటన్ బ్యారేజీ వద్దకు బైకుపై వెళ్లారు. అనంతరం అదే బైకుపై తిరిగి ఇంటికి వస్తుండగా కాటన్‌పేట సమీపంలో ముందు వెళ్తున్న ఆర్‌టిసి బస్సును తప్పించబోయి బస్సు వెనుక టైర్ల కింద పడిపోయారు. బస్సు టైర్లు వారిపై ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని బంధువులు, స్థానికులు రాస్తారోకోకు దిగారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలను ఓదార్చారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

మద్దతు ధర, రుణమాఫీకై పోరాటం

- 5న జిల్లాల్లో, 10న గుంటూరులో దీక్షలు
- ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి- విజయవాడ

కేంద్ర ప్రభుత్వం అన్ని పంటలకూ సి2 ప్లస్ 50 శాతం కలిపి మద్దతు ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు, కౌలురైతులు ఒక పర్యాయం తీసుకున్న పంట రుణాలు మాఫీ చేయాలని కోరారు. 2018లో ప్రకటించిన పిఎం కిసాన్ పథకానికి నిధులు పెంచాలని, ఏటా పెరుగుతున్న సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని పెట్టుబడి సాయాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి సమావేశం మంగళవారం వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు వచ్చే 5న జిల్లా కేంద్రాల్లోనూ, పదిన గుంటూరులోనూ నిరసన దీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వడ్డే మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ సెకీ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు డిమాండ్ చేసి సిఎం అయ్యాక అదే ఒప్పందాన్ని కొనసాగించడం దుర్మార్గమన్నారు. యాక్సస్ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్టుతో యూనిట్ రూ.3.13కు కొనుగోలు చేస్తామని ఒప్పందం చేసుకోవడం, ఆ కంపెనీకి రైతుల భూములను 30 సంవత్సరాలు లీజుకు ఇప్పించడం భవిష్యత్తులో రైతుల భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం తప్ప మరొకటి కాదని వివరించారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మిర్చి ధరల వ్యత్యాస పథకం మోసపూరితంగా ఉందన్నారు. దీనివల్ల మిర్చి రైతులకు ఎటువంటి ప్రయోజనమూ ఉండదని తెలిపారు. రాష్ట్రంలో పండిన మిరప పంట మొత్తాన్ని క్వింటాలును రూ.18 వేలు చొప్పున కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కంది, శనగలు తదితర పంటలను మద్దతు ధరకు సేకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ఈశ్వరయ్య, రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ, ఎపి కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహన్, రైతుసేవా సంస్థ అధ్యక్షులు అక్కినేని భవానీ ప్రసాద్, ఆల్ ఇండియా కిసాన్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.హరినాథ్, ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ అధ్యక్షులు మర్రెడ్డి వెంకటరెడ్డి, ఎపి రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, రైతుకూలీ సంఘం నాయకులు యు.వీరబాబు, డాక్టర్ చలసాని విజయ, కాసాని గణేష్, బి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆంక్షలు తొలగించండి

- మిర్చి కొనుగోళ్లపై ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మిర్చి కొనుగోలుకు అమలు చేయనున్న మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం (ఎంఐఎస్)లో ఆంక్షలు తొలగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. పంటలో 25 శాతం లేక 2.58 లక్షల టన్నులకు మాత్రమే ఎంఐఎస్ పథకం కింద కొనుగోలు చేస్తామనడం, క్వింటాకు ధర రూ.11,781 కంటే తక్కువగా ఉంటేనే అమలు చేస్తామనడం మిర్చి రైతులను దగా చేయడమేనని సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకరెడ్డి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వాతావరణ ప్రతికూలతలు, తెగుళ్లు, చీడపీడలతో పెట్టుబడి ఖర్చులు పెరిగాయని, మరోవైపు మిర్చి పంట దిగుబడి తగ్గినందున క్వింటాకు కనీసం రూ.20వేలు చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. మీన మేషాలు లెక్కించకుండా ఎలాంటి షరతులు లేకుండా ఈ క్రాప్ ఆధారంగా రైతులు పండించిన పంట మొత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేయాలన్నారు.

ఏనుగుల బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై సిఎం, డిప్యూటీ సిఎం అధికారులతో ఫోనో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు రైల్వేకోడూరు ఎమ్మెల్యే అవర శ్రీధర్ అసెంబ్లీ సమావేశాల నుంచి వచ్చి బాధితులను పరామర్శించారు.

మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం

మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.5 లక్షల చొప్పున పరిహారాన్ని డిప్యూటీ సిఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని అటవీ శాఖాధికారులను ఆదేశించారు.

బాధాకరం : జగన్

ఈ ఘటన బాధాకరమని వైసిపి అధినేత వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను టిడిపి కూటమి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మృతుల కుటుంబాలకు రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సంతాపం తెలిపారు.

భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలం : సిపిఎం

ఈ ఘటన బాధాకరమని, గుండాలకోనకు వస్తున్న యాత్రికులకు భద్రత కల్పించడంలో టిడిపి కూటమి ప్రభుత్వం విఫలమైందని సిపిఎం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కుంకీ ఏనుగుల ఒప్పందం ఏమైంది?

రాష్ట్రంలో ఏనుగుల దాడులను అరికట్టేందుకు, వాటిని అదుపు చేసేందుకు కుంకీ (మావటిలు శిక్షణ ఇచ్చిన) ఏనుగులను రప్పిస్తామని, ఇందుకోసం కర్ణాటక రాష్ట్రంతో ఒప్పందం కూడా జరిగిందని పవన్ కల్యాణ్ గతంలో ప్రకటించారు. ఇప్పటి వరకు రాష్ట్రానికి కుంకీ ఏనుగులు వచ్చిన దాఖలాలు లేవు. ఏనుగుల దాడులు కొనసాగుతున్నాయి. ప్రాణ, ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతోంది. వెంటనే కుంకీ ఏనుగులను రప్పించాలని ఏనుగుల బెడద ఎదుర్కొంటున్న ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. కేరళ, తమిళనాడు, కర్ణాటకలలో కుంకీ ఏనుగులు ఎక్కువగా ఉన్నాయి.

సిఎం లేఖకే విలువ లేదా?

(మొదటి పేజీ తరువాయి)

నాయకుడిగా ఎలా ఉంటాడని బొత్స అన్నారు. వైసిపి పక్షంగా ఏమి చేయాలో మాకు తెలుసని, ఒకరు చెబితే నేర్చుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.

పవన్ ప్రతిపక్షంలో ఉంటానంటే అభ్యంతరం లేదు

ప్రతిపక్ష గుర్తింపు అంశంలో పవన్‌కల్యాణ్ అవగాహనలేని వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన ప్రతిపక్షంగా ఉంటామంటే తమకు అభ్యంతరం లేదని అన్నారు. వైసిపికి 40 శాతం ఓట్లు వచ్చినా, జనసేనకు ఆరుశాతం ఓట్లు వచ్చినా సీట్లు ఎక్కువ వచ్చినందున సీట్ల ప్రకారమే ప్రాతినిధ్యం ఉంటుందని తాము అంగీకరిస్తున్నామని చెప్పారు. పవన్‌కల్యాణ్‌కు రాజకీయ అవగాహన లేకనో, ఆవేశంతోనో, లేక ఏదో చెప్పాలనో ప్రతిపక్ష గుర్తింపుపై మాట్లాడారని అన్నారు. శాసనసభలో ప్రస్తుతం మూడు పక్షాలు అధికారపక్షంగా ఉన్నాయని, మిగిలింది వైసిపి గనుక ప్రతిపక్షంగా గుర్తించాలని కోరామని అన్నారు.

పేదరికం లేని రాష్ట్రం ప్రభుత్వ లక్ష్యం

- ఏప్రిల్, మేలో అన్నదాతా సుఖీభవ, తల్లికి వందనం
- మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ రూపకల్పనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సరైన ప్రణాళికలతో ముందుకెళతామ రాష్ట్ర విద్యా, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. శాసన మండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ఆయన సమాధానమిస్తూ సమస్యలపై చర్చించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తామని చెప్పారు. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. గత ఎనిమిది నెలల్లో 6.50 లక్షల కోట్లు పెట్టుబడులు రప్పించామని, వీటితో 4.50 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. మెగా డిఎస్సిలో భాగంగా 16,347 టీచర్ పోస్టులను మే నాటికి భర్తీ చేస్తామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్, మె నెలల్లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు అమలు చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక చెత్తపన్ను, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌లను రద్దు చేసినట్లు చెప్పారు. మధ్యాహ్న భోజన పథకానికి పాఠశాలలు, హాస్టళ్లకు సన్నబియ్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఒక మోడల్ స్కూల్‌ను సిద్ధం చేస్తామన్నారు. వర్సిటీలను ప్రక్షాళన చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్రం సహకారం చాల ముఖ్యమన్నారు. విశాఖ ఉక్కుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.14వేల కోట్లు నిధులు ఇచ్చినట్లు తెలిపారు. పోలవరం నిర్వాసితులకు రూ.వెయ్యి కోట్లు ఇచ్చామన్నారు. అమరావతి పనులు వేగవంతం చేశామని, రానున్న మూడేళ్లలో కోర్ క్యాపిటల్ పూర్తి చేస్తామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా తొలిఏడాది 12.5 శాతం గ్రోత్ రేట్ సాధించామన్నారు. మంత్రి లోకేష్ సమాధానం ముగిసిన అనంతరం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని మండలిలో ఆమోదించారు.

వాడి వేడి చర్చలో చిరునవ్వులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బడ్జెట్ సమావేశాల్లో శాసన మండలిలో అధికార, విపక్షాల మధ్య వాడీవేడీ చర్చ కారణంగా పలు మార్లు ఇరు పక్షాల సభ్యులు వాగ్వివాదానికి దిగుతున్నారు. ఈ క్రమంలో మండలి ఛైర్మన్ మోషేన్ రాజు చేసిన వ్యాఖ్యలు ఆ వాతావరణాన్ని కొంత మేర చల్లబరిచి, సభ్యులు చిరునవ్వులు చిందేలా చేశాయి. వర్సిటీలలో 17 మంది వైస్ చాన్స్‌లర్స్‌ల తొలగింపు అంశంపై అధికార, విపక్ష సభ్యులు మధ్య మంగళవారం వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో ఛైర్మన్ సభను తాత్కాలికంగా వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన అనంతరం మంత్రి లోకేష్ సభలో కోరం లేదని చెప్పారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ... 'కోరం ఉంది. కాని ఘోరంగా ఉంది' అంటూ ప్రాసతో సభలో పరిస్థితి గురించి వ్యాఖ్యానించడంతో సభ్యులు చిరునవ్వులు చిందించారు. అంతకు ముందు వాగ్వివాదం జరుగుతున్న సమయంలో ఛైర్మన్ సభ్యులను విపక్ష సభ్యులను వారి స్థానాల్లో కూర్చోమని ఆదేశించారు. అనంతరం ముందుకెళ్లండి ముందుకెళ్లండి అంటూ చర్చ గురించి వ్యాఖ్యానించారు. దీంతో వైసిపి సభ్యులు మేం వెళ్లిపోతున్నామని సమాధానం ఇచ్చారు. నేను వెళ్లమంది చర్చలో ముందుకు అంటూ ఛైర్మన్ చెప్పారు. ఈ సంభాషణలతో సభ్యులు నవ్వుకుంటూ కాస్త రిలాక్స్ అయ్యారు. విరామం సమయంలో శాసన మండలి విపక్ష నేత బోత్సా సత్యనారాయణ ఎమ్మెల్సీ అశోక్ బాబును ఉద్దేశించి మీ మంత్రిగారి ప్రసంగం విందామనుకున్నా అంటూ వ్యాఖ్యానించారు. దీంతో అక్కడే ఉన్న మంత్రి లోకేష్ బోత్సా సీటు వద్దకు వెళ్లి కొద్ది సేపు ముచ్చటించారు.

బడ్జెట్ కోసం తుది కసరత్తు

- నేడు ఖరారు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఈ నెల 28వ తేదీన ఉభయ సభల్లో ప్రవేశపెట్టనున్న వార్షిక బడ్జెట్ కోసం అధికారులు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. బడ్జెట్ విభాగ కార్యదర్శి నేతృత్వంలో ఇతర అధికారులు ప్రతిపాదనలను ఖరారుచేసేందుకు భేటీ అయ్యారు. బుధవారం సాయంత్రానికి తుది గణాంకాలు సిద్ధం చేసి ముఖ్యమంత్రికి సమర్పించాలని భావిస్తున్నారు. అనంతరం గురువారం నాటికి గవర్నర్‌కు పంపించి ఆమోదం తీసుకోవాలని నిర్ణయించారు. ఇప్పటికే వివిధ శాఖల నుంచి వచ్చిన ప్రతిపాదనలపై ఆయా శాఖల అధికారులు, మంత్రులతో ఆర్థికశాఖ భేటీలు నిర్వహించింది. ఇప్పటివరకు దాదాపు నాలుగు లక్షల కోట్ల రూపాయలకుపైగా ప్రతిపాదనలు వచ్చినట్లు తెలిసింది. దీనిని వీలయినంత కుదించి తుది రూపు రేఖలు ఇవ్వాలని యోచిస్తున్నారు. గత బడ్జెట్‌ను 2.89 లక్షల కోట్లకు ప్రతిపాదించగా, అప్రాప్రియేషన్ బిల్లు సమయానికి 3.04 లక్షల కోట్లకు చేరుకుంది. ఇప్పుడు ఈ బడ్జెట్‌ను 3.18 నుంచి 3.20 లక్షల కోట్లకు సిద్ధం చేసే అవకాశాలున్నాయని ఆర్థికశాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వహించిన పలు సమీక్షల్లో అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో ఆ దిశగానే బడ్జెట్ కూర్పును సిద్ధం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. 28వ తేదీ ఉదయం ముఖ్యమంత్రి నేతృత్వంలో జరిగే మంత్రి వర్గ సమావేశంలో బడ్జెట్‌ను ఆమోదించి, అసెంబ్లీ ముందుకు తీసుకురానున్నారు.

లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బాలికపై లైంగికదాడికి పాల్పడిన కేసులో నిందితునికి 20 ఏండ్ల శిక్ష పడింది. నిందితుడికి శిక్ష విధిస్తూ రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి తీర్పు ఇచ్చారని కందుకూరు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కందుకూరు మండలం పులి మామిడి గ్రామానికి చెందిన తిమ్మగళ్ళ శ్రీనాథ్ ఓ బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ కేసులో అతనిపై క్రైమ్ నెంబర్ 236 / 2017 కేసులో కందుకూరు పోలీస్ స్టేషన్ లో యూ/ఎస్ 376, 417 ఐసిపి సెక్షన్ నెంబర్ 749/ 2018 ప్రకారం కేసు నమోదైంది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మంజులాదేవి వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న జడ్జి నిందితునికి శిక్ష విధించారు. 20 ఏండ్ల జైలు శిక్ష, రూ.ఐదు వేల జరిమానా, బాధితురాలికి రూ.మూడు లక్షల పరిహారం ఇవ్వాలని న్యాయమూర్తి తీర్పు నిచ్చారు.

బౌసా రమణ అరెస్టుపై విచారణ వాయిదా

ప్రజాశక్తి - అమరావతి

సోషల్ మీడియా యాక్టివిస్ట్ బౌసా రమణ అరెస్ట్ వ్యవహారంలో పోలీసులు వాస్తవాలు చెప్పకపోవడంతో తప్పుల మీద తప్పులు జరుగుతున్నాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. దీనిపై డిజిపి నుంచి నివేదిక కోరితే ఇప్పటివరకు సమర్పించలేదని, రాతపూర్వకంగా ఆదేశాలిస్తేనే నివేదిక ఇస్తారంటే... ఉత్తర్వులు జారీ చేస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. రమణ అరెస్టుపై విశాఖ పోలీస్ కమిషనర్, ప్రకాశం జిల్లా కలెక్టర్ల నివేదికలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని తెలిపింది. గడువు కావాలని ప్రభుత్వం కోరడంతో విచారణ మార్చి 11వ తేదీకి వాయిదా వేస్తూ జస్టిస్ రావు రఘునందనరావు, జస్టిస్ కుంచం మహేశ్వరరావు డివిజన్ బెంచ్ మంగళవారం ఆదేశాలను జారీ చేసింది. సిఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ తదితరులకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని రమణను అక్రమంగా నిర్బంధించారంటూ ఆయన భార్య బి. లక్ష్మి పిటీషన్ దాఖలు చేశారు. సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీంద్రారెడ్డి అక్రమ నిర్బంధం వ్యవహారంపై అప్పటి కడప జిల్లా ఇన్‌ఛార్జ్ ఎస్‌ఫి విద్యాసాగర్ నాయుడిని హైకోర్టు పతివాదిగా చేర్చింది. రెడ్డి నిర్బంధంపై వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను మార్చి 10కి వాయిదా వేసింది. తన భర్త రవీంద్రరెడ్డిని పోలీసులు అక్రమంగా నిర్బంధించారని, ఆయనను కోర్టు ముందు హాజరుపరిచేలా ఆదేశాలివ్వాలంటూ వర్రా కల్యాణి పిటిషన్ దాఖలు చేశారు.

తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికపై సిబిఐ దర్యాప్తు

- హైకోర్టులో సుబ్రమణ్యస్వామి పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా జరిగిన ఘటనలపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలంటూ మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ సుబ్రమణ్యస్వామి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. సిబిఐ దర్యాప్తు వీలుకానిపక్షంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగేలా చూడాలని కోరారు. హైకోర్టు రిటైర్డ్ జడ్జితోనైనా విచారణ జరిపించాలని అభ్యర్థించారు. హింసాత్మక ఘటనల్లో పోలీసు అధికారులతో పాటు మిగిలిన అధికారుల పాత్రపై దర్యాప్తు చేసేందుకు సిట్ ఏర్పాటు చేయాలని కూడా కోరారు. పార్టీ ఇన్‌పర్సన్ హోదాలో పిల్ దాఖలు చేసేందుకు ఆయన స్వయంగా హైకోర్టుకు వచ్చారు. రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డిజిపి, కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాల ప్రధాన అధికారులు, సిబిఐ డైరెక్టర్ ఇతరులను ప్రతివాదులుగా చేర్చారు. పోలీస్ శాఖ, ఎన్నికల కమిషన్ అధికారులు అనుసరించాల్సిన విధి విధానాలపై మార్గదర్శకాలను రూపొందించాలని హైకోర్టును కోరారు.

14న అమరావతిలో శ్రీనివాస కల్యాణం : ఇఒ

- హాజరు కానున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

రాష్ట్ర రాజధాని అమరావతిలో మార్చి 14న శ్రీనివాస కల్యాణాన్ని నిర్వహిస్తున్నామని టిటిడి ఇఒ జె శ్యామలరావు తెలిపారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఇఒ వి వీరబ్రహ్మంలతో కలిసి మంగళవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ అమరావతి సమీపంలోని వెంకటపాలెంలో ఉన్న టిటిడి శ్రీవేంకటేశ్వర ఆలయం ప్రాంగణంలో వైభవంగా శ్రీనివాస కల్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా శ్రీనివాస కల్యాణాన్ని చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు గడువులోపు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో అవసరమైన భద్రత, క్యూలైన్లు, కల్యాణం రోజున సందర్శకులు వీక్షించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అమరావతి పరిసర ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు వీలుగా సంబంధిత జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కళా బృందాలు, ఆకట్టుకునేలా విద్యుత్తు, పుష్పాలంకరణలు, అన్నప్రసాదాలు పంపిణీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఇ సత్యనారాయణ పాల్గొన్నారు.

'ఉక్కు' పరిరక్షణకు ఐక్య పోరాటాలు

- సిఎఫ్‌టియుఐ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకునేందుకు ఐక్య పోరాటాలు నిర్వహించనున్నట్టు సిఎఫ్‌టియుఐ నాయకులు దాసరి సురేష్‌బాబు, శ్రీనివాస్ తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1475వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సిఎఫ్‌టియుఐ కార్యకర్తలు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ.. కేంద్రం, స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం అనుసరిస్తోన్న కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాలతో ఎదుర్కొంటామన్నారు. ప్లాంట్‌లో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఐదు నెలలుగా పూర్తి స్థాయిలో జీతాలు లేవని తెలిపారు. ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తున్న వారిని ఆర్థిక ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. ప్లాంట్ ప్రయివేటీకరణ కాకుండా మోడీ సర్కారుపై రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ఒత్తిడి పెంచాలన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు భారీ బందోబస్తు

- వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీతో పర్యవేక్షణ
- మూడు ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. తూర్పు,-పశ్చిమ గోదావరి, కృష్ణ-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ఉపాధ్యాయ నియోజకవర్గాలకు ఈనెల 27న పోలింగ్ జరగనున్న సంగతి తెలిసింది. గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలకు సంబంధించి 939 పోలింగ్ స్టేషన్లు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించి 123 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. పోలింగ్ ప్రక్రియను ఎన్నికల కమిషన్ వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీతో పర్యవేక్షించనుంది. బందోబస్తు కోసం 8,515మంది సిబ్బందిని ఉపయోగిస్తున్నారు.

ఇందులో 15మంది ఎస్‌పి/అడిషనల్ ఎస్‌పిలు, 70మంది డిఎస్‌పిలు, 235మంది సిఐలు, 607మంది ఎస్‌ఐలు, ఎఎస్‌ఐ/హెడ్ కానిస్టేబుల్స్ 1,501 మంది, 3,757మంది కానిస్టేబుల్స్, మహిళా పోలీసులు 348మందిఉన్నారు. ఆర్మ్‌డ్ సిబ్బంది విషయానికి వస్తే ఎఆర్‌ఎస్‌ఐలు 141మంది, హెడ్ కానిస్టేబుల్స్169మంది, కానిస్టేబుల్స్ 864మంది, హోమ్‌గార్డులు 673మంది,మహిళా హోమ్‌గార్డులు 45మంది మూడు టీమ్‌లుగా బందోబస్తు నిర్వహించనున్నారు. పోలింగ్ నిర్వహణకోసం తూర్పు, పశ్చిమ గోదావరి నియోజకవర్గానికి పోలింగ్ సిబ్బందిగా 2,714 మంది, కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి 2,834మంది శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ కోసం 739మందిని నియోగిస్తున్నారు.

కౌంటింగ్ కేంద్రాలివే:

ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మార్చి 3న జరుగనుంది. ఇందుకు సంబంధించి మూడు ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి గ్రాడ్యుయేట్ల నియోజకవర్గానికి సంబంధించి ఏలూరు జిల్లా పెదపాడు మండలం సిఆర్‌ఆర్‌జింజనీరింగ్ కాలేజీలోనూ, కృష్ణ,గుంటూరు నియోజకవర్గాల కౌంటింగ్ గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీ, శ్రీకాకుళం విజయనగరం, విశాఖపట్టణం ఉపాధ్యాయ నియోజకవర్గానికి విశాఖలోని ఆంధ్ర యూనివర్శిటీలో కౌంటింగ్ నిర్వహించనున్నారు.

కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షణ :

ఈనెల 27న ఎన్నికల పోలింగ్, మార్చి 3న ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేందుకు సిఇఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయనున్నారు.

లక్ష్మణరావు ఫిర్యాదుతో ముగ్గురిపై కేసు

విచారణ జరుగుతోందన్న గుంటూరు కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు చేసిన ఫిర్యాదుపై విచారణ జరుగుతోందని గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. గుంటూరులోని తన కార్యాలయంలో ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. లక్ష్మణరావుపై జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ఫిర్యాదు అందిందని, విచారణ నిమిత్తం ఫిర్యాదును ఎస్‌పికి పంపామని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఇతరుల నుంచి ఎటువంటి ఫిర్యాదులూ అందలేదని చెప్పారు. లక్ష్మణరావు ఫిర్యాదును పరిశీలించిన ఎస్‌పి సతీష్‌కుమార్ కేసు నమోదు చేయాలని అరండల్‌పేట పోలీసులను ఆదేశించారు. లక్ష్మణరావుపై సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెట్టి తప్పుడు ప్రచారం చేశారన్న అభియోగాలపై కె.సత్యనారాయణ, పిల్లి కోటి, జట్టి రేణుకపై కేసు నమోదు చేశారు.

మిర్చి క్వింటాకు రూ.20 వేలు

- ఎపి కౌలు రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి పంటను క్వింటాకు రూ.20 వేలు చెల్లించి, ప్రభుత్వ సంస్థలతో కొనుగోలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబులు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. క్వింటాకు రూ.11,780 కంటే ధర తగ్గితే మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. గత ఏడాది ధరలతో పోలిస్తే రైతులు చాలా ఎక్కువగా నష్టపోతున్నారని తెలిపారు. కనీసం గత ఏడాది ధరైనా వచ్చేటట్లుగా చూడాలని కోరారు. కానీ కేంద్రం 25 శాతం పంట మాత్రమే క్వింటాకు రూ.11,780 వర్తిస్తుందని, నెల రోజులు మాత్రమే ఈ పథకం అమలులో ఉంటుందని, వర్కింగ్ క్యాపిటల్ మొత్తం రాష్ట్రమే భరించాలనే నిబంధనలు పెట్టడం ఏ మాత్రం సరికాదన్నారు. రాష్ట్రంలో పండించిన మిర్చిని గత ఏడాది ధరతో పోలిస్తే ఒక్క రూపాయి తక్కువ కాకుండా కొనుగోలు చేయాలని, పెరిగిన ఉత్పత్తి ఖర్చుల రీత్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి రైతులకు తోడ్పాటునందించాలని సంఘం డిమాండ్ చేసింది.

ఉమ్మడి పిజి ప్రవేశ పరీక్ష రద్దు చేయాలి

మహిళా వర్సిటీలో విద్యార్థి సంఘాల ఆందోళన

యూనివర్శిటీ ప్రధాన ద్వారం ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - క్యాంపస్ (తిరుపతి)

ఉమ్మడి ఎపి పిజి సెట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మహిళా యూనివర్సిటీ ప్రధాన ద్వారం ఎదుట మంగళవారం విద్యార్థులు కదం తొక్కారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 2021కు ముందు పిజి సెట్ నిర్వహణ ఏ యూనివర్సిటీకి ఆయా వర్సిటీలు ప్రవేశ పరీక్షలు నిర్వహించేవన్నారు. జాతీయ నూతన విద్యా విధానం అమల్లో భాగంగా కామన్ పిజి ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో ప్రారంభించారన్నారు. ఈ కారణంగా 2021 నుంచి 2024 వరకూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వ విద్యాలయాల్లో 30-60 శాతం అడ్మిషన్ల సంఖ్య తగ్గిపోయిందని, విద్యార్థులు లేక తరగతి గదులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయన్నారు. ఉమ్మడి పిజి సెట్ రద్దు చేస్తామని 2024 ఎన్నికల హామీల్లో భాగంగా నారా లోకేష్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీనే అమలు చేయాలని తాము కోరుతున్నామన్నారు. విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేయాలని చూస్తే దశలవారీగా ఉద్యమిస్తామని తెలిపారు. అవసరమైతే రాష్ట్ర అసెంబ్లీ ఎదుట ధర్నా చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐఎస్‌ఎఫ్, ఎన్‌ఎస్‌యుఐ, ఎఐఎస్‌ఎ, జివిఎస్, ఎన్ ఎల్‌ఎస్‌ఎ, బిసిఎస్‌యు, జిజెఎస్ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ విషయమై మహిళా వర్సిటీ విసి ఉమ స్పందిస్తూ.. ఉమ్మడి ప్రవేశ పరీక్ష రద్దు చేసి, ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ నిర్వహించేలా చూడాలని ఉన్నత విద్యాశాఖ మండలికి, రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపామని విద్యార్థిసంఘాల నేతలకు ఆమె తెలిపారు.

ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి

మంచి రోజులొస్తాయి అధైర్యపడకండి

- ప్రజాదర్బార్‌లో మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-పులివెందుల టౌన్ (వైఎస్‌ఆర్ జిల్లా)

మంచి రోజులు వస్తాయని, ఎవరూ అధైర్య పడకుండా ఉండాలని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వైఎస్‌ఆర్ జిల్లా పులివెందులకు హెలిక్యాప్టర్‌లో ఆయన చేరుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను జగన్ తెలుసుకొని వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామని, ప్రభుత్వం వినకపోతే పోరాటాలు చేసే దానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. టిడిపి కూటమి నాయకుల దాడులకు ఎవరూ భయపడవద్దని, ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని నేతలకు సూచించారు. నియోజకవర్గంలోని తాండాలలో నిర్వహిస్తున్న సుగాలి మహిళలు జగన్‌ను కలిసి హోలీ సంబరాలలో భాగంగా కోలాటాలు చేశారు. మరోవైపు జగన్ రాక సందర్భంగా పులివెందులలో ఆయనను కలిసేందకు అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఇటీవల కొత్తగా పార్టీ పదవులు పొందినవారు అధినేతను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు భాకరాపురంలోని హెలిప్యాడ్ వద్ద జగన్‌కు మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, కడప ఎంపి అవినాష్‌రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్యేలు దాసరి సుధా, అమర్నాథ్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి స్వాగతం పలికారు.

లక్ష్మణరావు మద్దతుదారులకు బెదిరింపులు

- కలెక్టర్, ఎస్‌పికి సిఐటియు నేతల ఫిర్యాదు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా పరిధిలోని వేమూరు నియోజకవర్గంలోని చుండూరు, అమృతలూరు, వేమూరు మండలాలు, రేపల్లె నియోజకవర్గంలోని నిజాంపట్నం, చెరుకుపల్లి, బాపట్ల నియోజకవర్గంలోని పిట్టలవానిపాలెం మండలాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలు జరిగే అవకాశం ఉందని, అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా ఎస్‌పి తుషార్‌డూడిలను సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, సిఐటియు నాయకులు సిహెచ్ మజుందార్, ఎం. వసంతరావు మంగళవారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మండలాల్లో టిడిపి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మద్దతుదారులు పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు మద్దతుదారులను బెదిరింపులకు గురిచేస్తున్నారని చెప్పారు. పిడిఎఫ్ అభ్యర్థి తరపున పోలింగ్ ఏజెంట్లుగా ఎవరూ ఉండకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అధికారం అండగా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని, నగదు పంపిణీ కోసం రంగం సిద్ధం చేస్తున్నారని ఆరోపించారు. పోలింగ్ సజావుగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

వారానికి 47.5 గంటల పని

- క్యాప్‌జెమినీ సిఇఒ అశ్విన్

న్యూఢిల్లీ : ఉద్యోగ, కార్మికుల పని గంటల పెంపునపై కార్పొరేట్లు తమదైన ఎత్తుగడలను, సన్నాయి నొక్కులను నొక్కుతున్నారు. కార్మిక చట్టాలను మార్చాలనే మోడీ సర్కార్ వ్యూహాలకు అనుగుణంగా మరో కార్పొరేట్ దిగ్గజం ప్రతినిధి చిలుకపలుకులు పలికారు. తాజాగా క్యాప్‌జెమినీ ఇండియా సిఇఒ అశ్విన్ యార్డి మాట్లాడుతూ.. రోజుకు 9.30 గంటల చొప్పున వారానికి ఐదు రోజులు పనిచేస్తే చాలని పేర్కొన్నారు. మంగళవారం నాస్కామ్ టెక్నాలజీ అండ్ లీడర్‌షిప్ ఫోరంలో అశ్విన్ మాట్లాడుతూ.. వారంలో ఐదు రోజులు పని చేస్తే చాలని పేర్కొన్నారు. వారాంతంలో ఇ మెయిల్స్ పంపొద్దన్నారు. నాలుగేళ్లుగా తాను అదే పని చేస్తున్నానని తెలిపారు. కొన్ని సార్లు వారాంతాల్లో పని చేస్తానని చెప్పారు. పని వేళల కంటే ఉత్పాదకతే ముఖ్యమని నాస్కామ్ ఛైర్‌పర్సన్ సింధు గంగాధరన్ పేర్కొన్నారు. భారత్‌లోని యువత వారానికి 70 గంటల పాటు పని చేయాలని ఇటీవల ఇన్ఫోసిస్ అధినేత నారాయణ మూర్తి తొలుత చర్చ లేపిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఎల్‌అండ్‌టి ఛైర్మన్ ఎస్‌ఎన్ సుబ్రహ్మణ్యన్ తన ప్రభుత్వ భక్తిని మరింత ప్రదర్శించుకోవడానికి ఏకంగా 90 గంటలు పని చేయాలని వ్యాఖ్యానించారు.

ప్రచయ్ క్యాపిటల్ నుంచి ఎన్‌సిడి పబ్లిక్ ఇష్యూ

హైదరాబాద్ : బ్యాంకింగేతర విత్త సంస్థ (ఎన్‌బిఎఫ్‌సి) అయినా ప్రచయ్ క్యాపిటల్ లిమిటెడ్ సెక్యూర్డ్ నాన్ కన్వర్టేబుల్ డిబెంచర్లు (ఎన్‌సిడి)లను జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. రూ.100 కోట్ల నిధుల సమీకరణకు గాను సెక్యూర్డ్, రేటెడ్, రిడీమబుల్ ఎన్‌సిడిలను విడుదల చేస్తోన్నట్లు పేర్కొంది. ఈ ఇష్యూ ఫిబ్రవరి 28న ప్రారంభమై.. 2025 మార్చి 13న ముగుస్తుందని వెల్లడించింది. నెలవారి వడ్డీ చెల్లింపులతో ఏడాదికి 13 శాతం వరకు రాబడిని అందిస్తాయని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గిరీష్ మురళీధర్ లఖోడియా తెలిపారు. ఈ మొత్తాన్ని మూలధన వినియోగానికి ఉపయోగించనున్నట్లు పేర్కొన్నారు. తమ పెట్టుబడిదారులకు బలమైన, స్థిరమైన రాబడులను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

సరికొత్తగా సామ్‌సంగ్ సర్వీసు సెంటర్లు

గూర్‌గావ్ : ప్రీమియం డిజైన్, అద్భుతమైన కస్టమర్ సర్వీస్‌తో స్మార్ట్‌ఫోన్ సర్వీస్ సెంటర్లను సమూలంగా మారుస్తున్న సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ తెలిపింది. సౌకర్యవంతమైన లాంజ్, స్టైల్ సీటింగ్, వైర్‌లెస్ ఛార్జింగ్, ఉత్పత్తి మద్దతు కోసం ప్రత్యేక కియోస్కులను ఏర్పాటు చేస్తోన్నట్లు పేర్కొంది. లైన్ల రద్దీనీ నియంత్రించేందుకు 3,000కు పైగా సర్వీస్ టచ్ పాయింట్లతో, కొత్త సర్వీస్ సెంటర్ ఫీచర్లు ప్రధాన నగరాల్లో దశలవారీగా అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించింది.

పేపర్‌మిల్లు పరంపర కార్మికుల ధర్నా

పేపర్‌మిల్లు గేటు వద్ద నిరసన తెలుపుతున్న పరంపర కార్మికులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం (తూర్పుగోదావరి జిల్లా)

పరంపర-1, 2 లో ఉద్యోగాలు పొందిన తమను మిల్లు కార్మిక నాయకుడు చిట్టూరి ప్రవీణ్ చౌదరి, మాజీ ఎంపి భరత్, మిల్లు యాజమాన్యం మోసం చేశారని పరంపర కార్మికులు ఆరోపించారు. పరంపర స్కీంలో పేపరు మిల్లులో ఉద్యోగాలు పొందిన 111 మంది యువ కార్మికులు మంగళవారం మిల్లు మెయిన్ గేటు వద్ద ఆందోళన చేపట్టారు. సమానపనికి సమాన జీతం ఇవ్వాలని, చీకటి ఒప్పందం రద్దు చేయాలని, యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలని, స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా పరంపర కార్మికుడు కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ తమ తలిదండ్రులు 40 ఏళ్లపాటు మిల్లులో ఉద్యోగాలు చేశారని ప్రవీణ్ చౌదరి వారిచేత వీఆర్‌ఎస్ తీసుకునేలా చేసి ఆ ఉద్యోగం తమకు ఇస్తామని చెప్పి పరంపర-1, 2 లో ఉద్యోగాలు వేయించారని చెప్పారు. కొందరి దగ్గర రూ2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు డబ్బు తీసుకున్నారని చెప్పారు. యాజమాన్యం ఇచ్చిన నియామకం ఉత్తర్వుల్లో రెండేళ్ళు ట్రైనింగ్ అని ఆ సమయంలో నెలకు రూ.13,000 ఇస్తారని, తర్వాత నెలకు రూ. 29 వేలు జీతం అని చెప్పారని అయితే ట్రైనింగ్ సమయంలో నెలకు రూ. 8 వేలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. అయితే 23 రోజులు సమ్మె జరగడంతో మరో ఆరు నెలలు ట్రైనింగ్ పెంచారని పూర్తయ్యాక నెలకు రూ. 18 వేలు ఇస్తున్నారని ఇది తమను మోసం చేయడమేనని మండిపడ్డారు. యాజమాన్యాన్ని అడిగితే తమకు సంబంధం లేదని, వెళ్ళి ప్రవీణ్ చౌదరిని అడగండని చెప్పి తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రవీణ్ చౌదరిని నిలదీస్తే తనకు సంబంధం లేదని, ఆ డబ్బు అప్పుడు ఎంపీగా ఉన్న మార్గాని భరత్, మిల్లుకు చెందిన ముఖేష్ జైన్, జయకష్ణ తదితరులకు ఇచ్చానని చెబుతున్నాడని కల్యాణ్ వివరించారు. ఈ పరంపర అగ్రిమెంటు సమయంలోనే అప్పటి ప్రతిపక్ష నేత ఇప్పటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముందుగానే తమను హెచ్చరించి, మీకు మోసం జరుగుతోంది జాగ్రత్త అని చెప్పారని కాని తాము ఉద్యోగం వస్తుందన్న ఆశతో ఆయన మాటలు పెడ చెవిన పెట్టామని, దాని ఫలితంగా ఇప్పుడు నష్ట పోతున్నామని చెప్పారు. తమకు కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే, ఎంపీలు ఆదుకుని న్యాయం చేయాలని కోరారు.మరో కార్మికుడు జోగారావు మాట్లాడుతూ తమకు జరిగిన మోసంపై కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు వారు చెప్పారు. తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కార్మికులు కోరారు.

విద్యుత్ పరిశ్రమ బలోపేతమే లక్ష్యం

- ఎలిక్రామ 2025లో మంత్రి పియూష్ గోయల్

న్యూఢిల్లీ : విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంలో భాగంగా ఒక అంతర్జాతీయ ప్రదర్శన వేదికను రూపొందించాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఎలిక్రామ 2025లో మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ పెట్టుబడిదారులను, వ్యాపారాలను ఆకర్షించేలా ప్రస్తుతం ఉన్న ప్రదర్శనలను ఒక పెద్ద స్థాయి ఈవెంట్‌గా విలీనం చేయాలని మంత్రి సూచించారు. బహుళ ఎక్స్‌పోలను ఏర్పాటు చేయడానికి బదులుగా సామర్థ్యాలు, సాంకేతికతను హైలైట్ చేసే ఒకే, పెద్ద స్థాయి వేదికను సృష్టించాలన్నారు. ప్రపంచ ఇంధన అభివృద్ధిలో భారత్ ముందంజలో ఉందన్నారు.

ఐపిఒకు టాటా క్యాపిటల్

ముంబయి : టాటా గ్రూపునకు చెందిన టాటా క్యాపిటల్ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానుంది. పబ్లిక్ ఇష్యూ ప్రతిపాదనకు ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. దీని ద్వారా రూ.1,504 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం 23 కోట్ల తాజా షేర్లను ఇష్యూ చేయనుంది. గృహ, వ్యక్తిగత, వాహన తదితర రుణాలను జారీ చేయడానికి 2007లో ఈ సంస్థ కార్యకలాపాలను ప్రారంభించింది.

నేడు నథింగ్ ఫోన్ (3ఎ) సిరీస్ విడుదల

న్యూఢిల్లీ : లండన్ కేంద్రంగా పని చేస్తోన్న టెక్నాలజీ కంపెనీ నథింగ్ తన ఫోన్ (3ఎ) సిరీస్‌ను భారత్‌లో మార్చ్ 4న మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. అత్యాధునిక ఆవిష్కరణలు, ప్రాసెసర్లు కోరుకునే వారికి ఇది మంచి అనుభవాన్ని ఇవ్వనుందని ఆ సంస్థ ఇటీవల పేర్కొంది.

విశాఖలో తాపీమేస్త్రి దారుణ హత్య

- మద్యం మత్తులో ఓ యువకుడి ఘాతుకం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

మద్యం మత్తులో ఓ యువకుడు వృద్ధుడిని బండరాయితో మోది దారుణంగా హత్య చేసిన సంఘటన విశాఖలోని ఎంవిపి.కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ మేరకు వివరాలను పోలీసులు మంగళవారం మీడియాకు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. రాంనగర్‌లోని రఘు కళాశాల సమీపంలో నివాసముంటున్న కనటి ఆనందరావు (66) తాపీమేస్త్రిగా పని చేస్తున్నారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆస్పత్రికి వెళ్లి వస్తానని కుటుంబీకులతో చెప్పి ఆనందరావు సోమవారం నగరంలోకి వచ్చారు. రాత్రి ఇంటికి వెళ్లే క్రమంలో వెంకోజీపాలెంవైపు వస్తుండగా అప్పటికే పూటుగా మద్యం సేవించి వస్తున్న విజయనగరం జిల్లా నెల్లిమర్లకు చెందిన ఎస్.శ్రీను తారసపడ్డాడు. ఆయన్ను ఏదో విషయమై ఆనందరావు ప్రశ్నించగా శ్రీను కోపంతో పెద్ద బండరాయితో కొట్టి చంపినట్టు స్థానికులు కొందరు తెలిపారు. పోలీసుల ప్రాథమిక విచారణలోనూ ఇదే తేలింది.

ఘటన అనంతరం పరారైన శ్రీనును పోలీసులు గాలించి అరెస్టు చేశారు. ఘటనా స్థలాన్ని ద్వారకా ఎసిపి అన్నెపు నర్సింహమూర్తి, సిఐ మురళి పరిశీలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

శ్రీశైల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- భారీగా తరలివస్తున్న యాత్రికులు

గజవాహన సేవలో ఊరేగుతున్న శ్రీశైల మల్లన్న

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

శ్రీశైలానికి తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర , తదితర ప్రాంతాల నుంచి యాత్రికులు తరలివస్తున్నారు. బుధవారం నిర్వహించే మల్లికార్జున, భ్రమరాంబ కల్యాణం, పాగాలంకరణకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. సోమవారం రాత్రి శ్రీశైలం వచ్చిన రాష్ట్ర గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం స్వామివారిని ఆయన దర్శించుకున్నారు. 11:35 గంటలకు తిరిగి ఆయన విజయవాడకు చేరుకున్నారు. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ దంపతులకు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ రాష్ట్ర గవర్నర్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు..

బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్ల పరిశీలన

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను నంద్యాల జిల్లా ఇన్‌ఛార్జి ఎస్‌పి విక్రాంత్ పాటిల్‌తో కలిసి కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ పరిశీలించారు. క్యూలైన్లు, గుడి పరిసరాలు, సిసి కెమెరాల కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు. బ్రహ్మోత్సవాల్లో యాత్రికులకు ఎలాంటి అసౌకర్యమూ కలగకుండా అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.

గజవాహన సేవలో కైలాస వాసులు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి గజవాహనంపై స్వామి అమ్మవార్లను ఊరేగించారు. ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో గజవాహనంపై ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటుల వేషాలు, కేరళ చండీ మేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ డోల్ దేశ్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్ర డోలు కుణిత, జాంజ్ పథక్, (కర్ణాటక డోలు) డమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోయి, డోలు విన్యాసం, చెంచు గిరిజన తదితర కళారూపాలు ఆకట్టుకున్నాయి.

గంజాయి ముఠాల అరెస్టు

- 76.59 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - పలాస, వజ్రపుకొత్తూరు, ఇచ్ఛాపురం

ఒడిశా రాష్ట్రం నుంచి శ్రీకాకుళం జిల్లా మీదుగా వేర్వేరు పద్ధతుల్లో పెద్ద మొత్తంలో రవాణా అవుతున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని 14 మందిని అరెస్టు చేశారు. ఈ మేరకు వివరాలను పోలీసులు మంగళవారం మీడియాకు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. వజ్రపుకొత్తూరు మండలం బెండిగేటు జంక్షన్ వద్ద ఒడిశా రాష్ట్రం గంజాంకు చెందిన మనయ్ సబర్, ప్రశ్రాంతి మల్లిక్‌తోపాటు వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవుకు చెందిన బైనపల్లి షణ్ముఖను పట్టుకున్నారు. వారి నుంచి 8.280 కేజీల గంజాయి, ఒక మొబైల్ ఫోన్, ఒడిశా రిజిస్ట్రేషన్‌తో ఉన్న బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. పూండీ రైల్వేస్టేషన్‌లో పది కేజీల గంజాయిని తరలిస్తున్న ఒడిశా రాష్ట్రం గంజాంకు చెందిన ప్రశాంత్ కుమార్ సాహు, భారతీ సాహు, ముంబయికి చెందిన నవాబ్ అహ్మద్‌ను అరెస్టు చేశారు. వీరి నుంచి గంజాయితోపాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇచ్ఛాపురం మండలంలోని ఎం.తోటూరు ఎల్‌సి గేటు వద్ద ఒడిశా నుంచి అక్రమంగా గంజాయిని తరలిస్తున్న మహారాష్ట్రకు చెందిన రవిరామ దోత్రి, విశ్వనాథ తుకారంను అరెస్టు చేసి 10.20 కేజీల గంజాయి, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేశారు. ఒడిశా రాష్ట్రం మోహన గ్రామానికి చెందిన బబుల్లా ఉదయగిరిలో గంజాయి పండిస్తూ బెంగళూరుకు చెందిన పార్టీలకు కొంతమంది యువకుల ద్వారా పలాస రైల్వేస్టేషన్ నుంచి సరఫరా చేస్తుంటారు. నరేంద్ర లీమా, లిట్టు రాయిత్, జిల్లు సుందర, బబుల్లా గంజాయి తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు వెళ్లేసరికి సుందర, బబుల్లా పరారయ్యారు. నరేంద్ర లీమా, రాయత్‌ను అరెస్టు చేసి 40 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన ప్రదాన్ రాజేష్ సంతోష్‌భాయ్ అదే రాష్ట్రంలోని కుదలాకు చెందిన సుబ్రమణ్యం నుంచి మూడు ప్యాకెట్లలో 6.210 కేజీల గంజాయిని తీసుకొని విశాఖపట్నం వెళ్లేందుకు సోంపేట బస్టాండ్‌లో ఉండగా పోలీసులు అరెస్టు చేశారు. మరో ఘటనలో ఒడిశా నుంచి 1.900 కేజీల గంజాయి కొని ఒకే మోటారు సైకిల్‌పై బారువ వస్తున్న అవిని గ్రామానికి చెందిన సవలం అన్వేష్, సోంపేట మండలం బారువ కొత్తూరుకు చెందిన కసరాపు దిలీప్, గుంటూరు జిల్లా నవులూరుకు చెందిన ఎం.దినకర్‌ను అరెస్టు చేశారు.

Avaliable
Draft
Political Resolution for 24th Congress
(Adopted at the Central Committee Meeting held on January 17-19, 2025 at Koklata)


Pages : 64
Rs.25/-
ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోర్ నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057
బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

సంపాదకీయం

కుతంత్రానికి ఐదేళ్లు!

తిమ్మిని బమ్మిని చేయడం, వాస్తవాలను తల్లకిందులు చేయడం కమలం పార్టీ పరివారానికి వెన్నతో పెట్టిన విద్య. నేరాలను ప్రేరేపించి, చేయించి... అసలు దోషులను వెనకేసుకొచ్చి... అమాయకులను అన్యాయంగా జైళ్లలోకి నెట్టిన కుతంత్రాలకు సజీవ సాక్ష్యమే ఢిల్లీ అల్లర్ల కేసు. సిఎఎకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలను అణచివేయడమే లక్ష్యంగా సాగిందీ ఘోరకలి. 2020 ఫిబ్రవరి 23 - 26 మధ్య ఈశాన్య ఢిల్లీలో జరిగిన మత ఘర్షణల్లో కేంద్రం లెక్కల ప్రకారం 53 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 200 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. 758 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. సుమారు రెండు వేల మంది జైలు పాలయ్యారు. మృతులు, క్షతగాత్రులు, అరెస్టయిన వారిలో అత్యధికులు ముస్లిములే! ఎలాంటి సాక్ష్యాధారాలు లేకపోయినా క్రూరమైన చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యుఎపిఎ) కింద అరెస్టయిన 20 మందిలో నేటికీ జైళ్లలో మగ్గుతున్న 12 మందీ ఆ తరగతి వారే. మత సామరస్యానికి బాసటగా నిలిచిన వారు సైతం అనేక అగచాట్లు పడ్డారు. వైరల్ అయిన ఓ వీడియోలో ముస్లిం యువకుడిని ఈడ్చుకెళ్తుండగా కాపాడిన సందీప్ భాటియానే నిందితుడిగా చేర్చడం పోలీసుల దర్యాప్తు తీరుకు అద్దం పట్టేదే. హిందూ గ్రూపులు షాపు తగలబెడితే ఆ నేరం షాదాబ్‌పై మోపారు. వీరిని విడిచిపెట్టిన న్యాయస్థానం పోలీసుల దర్యాప్తుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అప్పట్లో పిహెచ్‌డికి ప్రిపేరవుతూ నిరసనల్లో పాల్గొన్న గుల్ఫిషా ఫాతిమా నేటికీ జైలులో మగ్గుతున్నారు. పోలీసులు ఇచ్చిన, ఆర్‌టిఐ ద్వారా వచ్చిన సమాచారం ప్రకారం 80 శాతానికిపైగా కేసులలో నిందితులు నిర్దోషులుగా తేలడమో, కేసులు రద్దు కావడమో జరిగింది. తమ సాక్ష్యాలు మార్చు చేసి రాశారని సాక్షులు చెప్పడం, చాలా కేసులలో పోలీసులే సాక్షులుగా ఉండటం కూడా కేసుల రద్దుకు కారణం.

కేంద్ర ప్రభుత్వం, హోం మంత్రిత్వశాఖ బాధ్యతారాహిత్యం, అలసత్వం, ఢిల్లీ పోలీసుల సహకారం, కొన్ని మీడియా సంస్థల, బిజెపి నేతల విద్వేష ప్రచారమే దేశ రాజధానిలో ఘోరకలికి ప్రధాన కారణమని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మదన్ బి లోకూర్ నేతృత్వంలోని నిజనిర్ధారణ కమిటీ అప్పట్లోనే స్పష్టం చేసింది. అల్లర్లు ప్రారంభమైన ఫిబ్రవరి 23నే రెండు మతాల మధ్య హింస జరగనుందని ఢిల్లీ పోలీసు ఉన్నతాధికారులకు స్పెషల్ బ్రాంచ్, నిఘా విభాగాల నుంచి కనీసం ఆరు అంతర్గత హెచ్చరికలు వచ్చినా, అదనపు బలగాలను మోహరించింది 26వ తేదీనే! ఈ అల్లర్లలో బిజెపి, పరివార్ శక్తుల ప్రమేయంపై ప్రత్యేకంగా విచారణ జరిపించాలని వివిధ రంగాలకు చెందిన 72 మంది ప్రముఖులు రాష్ట్రపతికి 2020 సెప్టెంబర్‌లో లేఖ రాశారు. అల్లరి మూకలు యథేచ్ఛగా హింసకు పాల్పడుతుంటే పలువురు సీనియర్ పోలీసు అధికారులు ప్రేక్షక పాత్ర పోషించారని, మైనారిటీలపై దాడులను ప్రేరేపించిన బిజెపి నేతలను వదిలిపెట్టారన్న వారి లేఖ అక్షర సత్యం. సిఎఎ వ్యతిరేక నిరసనలల్లో పాల్గొన్న వారికి మత ఘర్షణలతో సంబంధమున్నట్టు తప్పుడు కేసులు బనాయించి, ఇంటరాగేషన్ పేరుతో చిత్రహింసలకు గురిచేశారన్న ఢిల్లీ మైనారిటీ కమిషన్ నివేదిక ఈ విషయాన్నే స్పష్టం చేసింది.

ఢిల్లీ అలర్లలో ప్రమేయం ఉందంటూ అప్పటి సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ అపూర్వానంద్, డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్ రాహుల్ రాయ్‌లను కేసులో ఇరికించేందుకుసైతం ఢిల్లీ పోలీసులు అప్పట్లో ప్రయత్నించారు. ఢిల్లీలో రైతుల నిరసనలకు మద్దతుగా కథనాలు ఇచ్చినందుకు స్వతంత్ర వార్తా సంస్థ న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థను చాలాకాలం నిర్బంధించారు. బీమా కొరెగావ్ కేసులలో చాలామంది మేధావులను జైలు పాలు చేశారు. వయో వృద్ధులైన స్టాన్ స్వామిని, వికలాంగులైన ప్రొఫెసర్ సాయిబాబా లాంటి వారికి కనీస సహాయం అందించకుండా చిత్రహింసలకు గురిచేశారు. కేంద్రంలోని పెద్దల ఒత్తిడితో అసత్యాలను వల్లెవేస్తూ... క్రూరమైన చట్టాలతో తప్పుడు అభియోగాలు మోపి అమాయకులను కటకటాల్లోకి నెట్టడం వల్లే ఐదేళ్లుగా అందుకు తగిన సాక్ష్యాలను ఢిల్లీ పోలీసులు చూపలేకపోయారు. అకారణంగా ఏళ్ల తరబడి జైళ్లలో పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే ఇటువంటి దుర్మార్గాలకు అడ్డుకట్టపడుతుంది.

మహనీయుల మాట



మర్యాదగా వినడం, వివేకంతో సమాధానమివ్వడం, ప్రశాంతంగా ఆలోచించడం, నిష్పాక్షికంగా నిర్ణయం తీసుకోవడం ప్రతి మనిషికీ అవసరం
సోక్రటీస్

యూఎస్ ఎయిడ్ అసలు కథ !

విశ్లేషణ



సాయం పేరుతో ఎంత ఖర్చు చేస్తే అంతగా ఆర్థికంగా, రాజకీయంగా అమెరికా లబ్ది పొందింది తప్ప ఊరికే ఒక్క డాలరు కూడా వెచ్చించలేదు.అమెరికా సాయ సంస్థ 1949లో అధ్యక్షుడు ట్రూమన్ హయాం నుంచి తరువాత కాలంలో అనేక మార్పులు, చేర్పులతో సహా అనేక దేశాలకు నిధులు కేటాయిస్తున్నది. వాటిని కమ్యూనిస్టు వ్యతిరేక, తనను వ్యతిరేకించే దేశాలకు వ్యతిరేకంగా ప్రచారం, కుట్రలు, పాలకులు, ప్రభుత్వాలను కూలదోయటం, అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులను ఆకట్టుకొనేందుకు, ఉగ్రవాదులతో సహా ఎన్‌జిఓలు, మరొక పేరుతో ప్రపంచ మంతటా తన తొత్తులను, విద్రోహులను సమకూర్చుకోవటం దానిపని. అందుకోసం ప్రపంచమంతటా పదివేల మంది సిబ్బంది, ఏటా వందబిలియన్ డాలర్ల వరకు బడ్జెట్‌తో నడుస్తున్నది. గూఢచార సంస్థ సిఐఎతో అనుసంధానించుకొని ప్రజాస్వామిక సంస్కరణలు, అభివృద్ధి పేరుతో కథ నడిపిస్తున్నది.

భారత ఎన్నికలలో ఓటర్లు ఎక్కువగా పాల్గొనేలా ప్రోత్సాహక చర్యలు తీసుకొనేందుకు అమెరికా ప్రభుత్వ ఆధ్వర్యాన నడిచే ఏజన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (యూఎస్ఎయిడ్) సంస్థ 21 మిలియన్ డాలర్లు (రు.182 కోట్లు) మంజూరు చేసింది. దీన్ని జో బైడెన్ సర్కార్ కేటాయిస్తే డోనాల్డ్ ట్రంప్ సర్కార్ ఆ నిర్ణయాన్ని 90 రోజుల పాటు స్థంభింపచేస్తూ జనవరి 20న ఆదేశాలు జారీ చేశారు. నిజానికి ఈ మొత్తాన్నే కాదు, ప్రపంచమంతటా వివిధ దేశాలకు ఇస్తున్న మొత్తాలపై ఈ నిర్ణయం జరిగింది. ఈ సొమ్మును గతంలో ఇచ్చారా, రాబోయే రోజుల్లో ఖర్చుచేసేందుకు మంజూరు చేశారా, విడుదల చేశారా లేదా అన్నది స్పష్టం కావాల్సి ఉంది. బిజెపి నేతలు అమిత్ మాలవీయ, రాజీవ్ చంద్రశేఖర్‌ల స్పందన చూస్తే ఈ మొత్తం ఖర్చు చేసినట్లుగా అర్ధం అవుతున్నది. " ఓటర్లు బారులు తీరేందుకు 21 మిలియన్ డాలర్లా ? ఇది కచ్చితంగా భారత్ ఎన్నికల ప్రక్రియలో విదేశీ జోక్యమే. దీన్నుంచి ఎవరు లబ్ది పొందారు ? అధికారపక్షమైతే కచ్చితంగా కాదు " అని అమిత్ మాలవీయ చెప్పారు. ఆయన పరోక్షంగా కాంగ్రెస్ లబ్దిపొందినట్లు ఆరోపించారు. ఈ మాత్రం అర్ధం చేసుకోలేనంత అమాయకంగా మన జనాలు ఉన్నారా ?ప్రజాస్వామ్యాలను బలహీనపరచటం, జోక్యం చేసుకోవటానికి ఇది నిదర్శనం అని మాజీ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ప్రకటించారు. ఒక వైపు ప్రజాస్వామిక విలువల గురించి చర్చ చేస్తూ మరోవైపు నిర్లజ్జగా ప్రజాస్వామిక దేశాలను బలహీనపరిచేందుకు పూనుకోవడం దిగ్భ్రాంతి కలిగిస్తున్నదన్నారు. దీని మీద కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి వివరణ ఇవ్వలేదు. శుక్రవారం నాడు విదేశాంగశాఖ ప్రతినిధి మాట్లాడుతూ తామీ సమాచారాన్ని చూశామని, సహజంగానే ఇది ఎంతో ఆందోళన కలిగిస్తుందని, భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం గురించి ఆందోళనకు దారి తీసిందని చెప్పారు. సంబంధిత శాఖలు, ఏజన్సీలు దీని గురించి చూస్తున్నాయి, ఈ దశలో బహిరంగంగా ప్రకటించటం తొందరపాటు అవుతుంది, తరువాత చెబుతాం ఆయన అన్నారు.

ఎం కోటేశ్వరరావు

నిజానికి ఇంత స్వల్ప మొత్తంతో ప్రభావితమై ఒక రాష్ట్రం లేదా దేశంలో ఓటర్లు కుప్పలు తెప్పలుగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓట్లు వేస్తారా ? ఒక్కో ఎంపీ అభ్యర్థి వంద కోట్లు, ఎంఎల్‌ఏ అభ్యర్థి పాతిక కోట్ల రూపాయల వరకు ఖర్చు పెడుతున్న భారతావనిలో....ఏ మూలన చీమ చిటుక్కుమన్నా పసిగట్టే అమెరికన్లకు ఇంత చిన్న విషయం తెలియదా ? తామిచ్చే 182 కోట్లతో ఓటర్లు బారులు తీరతారా ? సాక్షాత్తూ అమెరికా ప్రభుత్వం వెల్లడించిన ఈ అంశం మీడియాలో చర్చకు దారితీసింది. వాస్తవాలను వెల్లడించేవరకు ఇది చర్చలో ఉంటుంది. సూది కోసం సోదికి పోతే పాత భాగోతాలన్నీ బయటపడినట్లు ఈ వ్యవహారంలో ఎంత పాత్ర ఉందో తెలియదు గానీ అమెరికాలో స్థిరపడిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వీణారెడ్డి అనే ఆమె 2021 ఆగస్టు నుంచి 2024 జూలై వరకు అమెరికా సాయ ఏజన్సీ భారత డైరెక్టర్‌గా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఎవరినో గెలిపించేందుకు ప్రయత్నించారని తాను ఊహిస్తున్నట్లు ట్రంప్ ఒక సాధారణ వ్యాఖ్య చేశాడు. 2014కు ముందు పెద్ద మొత్తంలో అమెరికా సాయం వచ్చిందని, తాము అధికారంలోకి వచ్చాక నామమాత్రమని బిజెపి పెద్దలు చెబుతున్నారు. అదే నిజమైతే ఆ సొమ్మును మోడీ గెలుపుకోసం వినియోగించినట్లు ఎందుకు భావించకూడదు ? ఒక వేళ కాంగ్రెస్ కోసం ఖర్చు చేసి ఉంటే పదేండ్ల నుంచి బిజెపి పాలకులు నిజాల నిగ్గుతేల్చకుండా ఎందుకు మిన్నకున్నారు? బిజెపి మాజీ ఎంపీ మహేష్ జత్మలానీ... వీణారెడ్డి గురించి ఒక ట్వీట్ చేశారు. ఎన్నికలు ముగిసిన తరువాత ఆమె అమెరికా వెళ్లారని, ఇక్కడ ఉంటే దర్యాప్తు సంస్థలు ఈ సొమ్ము గురించి ప్రశ్నించి ఉండేవారని చెప్పారు. తప్పించుకుపోయారన్న అర్ధం దీని వెనుక ఉంది. అమెరికాలో ఉంటే మాత్రం మన కేంద్ర ప్రభుత్వానికి అడిగే అవకాశం లేదా ? యూఎస్ఎయిడ్ ప్రభుత్వ సంస్థ, అందువల్ల వివరాలు ఇవ్వాలని నేరుగా మన ప్రభుత్వమే ఈ పాటికే ఎందుకు అడగలేదు ? జనానికి చెవుల్లో పూలు పెడుతున్నట్లుగా ఉంది. అమెరికా ప్రభుత్వ సమాచారాన్ని ఉటంకించిన ఇండియా టుడే వార్త ప్రకారం వీణా రెడ్డి హయాంలో మన దేశానికి అమెరికా సాయం రు.720 కోట్ల నుంచి 2022లో రు.2,500 కోట్లకు పెరిగినట్లు, 2023లో రు.1,515 కోట్లు, 2024లో రు.1,304 కోట్లు వచ్చాయి. ఈ సొమ్మును దేనికి ఖర్చు చేశారో నిగ్గుతేల్చాల్సింది పోయి, కాంగ్రెస్ మీద, మరొక పార్టీ మీద నిందలు వేస్తే కుదురుతుందా ? ఓటర్లను పెద్ద ఎత్తున రప్పించేందుకు ఇచ్చినట్లు చెబుతున్న 21మిలియన్ డాలర్లు(రూ.182 కోట్లు) అమెరికా కేంద్రంగా పని చేస్తున్న కన్సార్టియం ఫర్ ఎలక్షన్స్ అండ్ పొలిటికల్ ప్రోసెస్ స్ట్రెంతనింగ్-సిఇపిపిఎస్(ఎన్నికలు, రాజకీయ క్రమాన్ని పటిష్ట పరిచేందుకు ఏర్పడిన సహవ్యవస్థ)కు కేటాయించారు. ఇది అమెరికాలో ఉన్న ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎలక్టోరల్ సిస్టమ్స్, ఇంటర్నేషనల్ రిపబ్లికన్ ఇనిస్టిట్యూట్, నేషనల్ డెమోక్రటిక్ ఇనిస్టిట్యూట్ అనే సంస్థలతో కూడిన కూటమి. ఎలన్ మస్క్ నిర్వహిస్తున్న ప్రభుత్వ సామర్థ్య శాఖ(డోజె) వెల్లడించిన సమాచారమే ఇది.

సాయం పేరుతో ఎంత ఖర్చు చేస్తే అంతగా ఆర్థికంగా, రాజకీయంగా అమెరికా లబ్ది పొందింది తప్ప ఊరికే ఒక్క డాలరు కూడా వెచ్చించలేదు.అమెరికా సాయ సంస్థ 1949లో అధ్యక్షుడు ట్రూమన్ హయాం నుంచి తరువాత కాలంలో అనేక మార్పులు, చేర్పులతో సహ అనేక దేశాలకు నిధులు కేటాయిస్తున్నది. వాటిని కమ్యూనిస్టు వ్యతిరేక, తనను వ్యతిరేకించే దేశాలకు వ్యతిరేకంగా ప్రచారం, కుట్రలు, పాలకులు, ప్రభుత్వాలను కూలదోయటం, అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులను ఆకట్టుకొనేందుకు, ఉగ్రవాదులతో సహ ఎన్‌జిఓలు, మరొక పేరుతో ప్రపంచ మంతటా తన తొత్తులను, విద్రోహులను సమకూర్చుకోవటం దానిపని. అందుకోసం ప్రపంచమంతటా పదివేల మంది సిబ్బంది, ఏటా వందబిలియన్ డాలర్ల వరకు బడ్జెట్‌తో నడుస్తున్నది. గూఢచార సంస్థ సిఐఎతో అనుసంధానించుకొని ప్రజాస్వామిక సంస్కరణలు, అభివృద్ధి పేరుతో కథ నడిపిస్తున్నది. మన దేశం, చైనాకు వ్యతిరేకంగా కుట్రలు చేసేందుకు 2004లో మిలీనియం ఛాలెంజ్ కార్పొరేషన్ (ఎంసిసి) ఏర్పాటు చేసి శ్రీలంక, నేపాల్ దేశాలను దానిలో చేరాలని వత్తిడి చేసింది. మొత్తం 29 దేశాలతో 2019 నాటికి 37 ఒప్పందాలు చేసుకుంది. 1990కి ముందు సోవియట్ యూనియన్‌తో ప్రచ్చన్న యుద్ధం సాగించిన కాలంలో దాని పనితీరు ఒక విధంగా ఉంటే తరువాత కొన్ని మార్పులు చేసుకుంది. అవి ఏవైనప్పటికీ ప్రపంచంలో మార్కెట్ సంస్కరణలతో సహా అమెరికా ప్రయోజనాలకు అనుగుణమైనవి, రాజకీయంగా వ్యతిరేకించేవారిని లక్ష్యంగా చేసుకున్నవే. తమ మిలిటరీ, రాజకీయ ఎత్తుగడలో భాగంగా ముందుకు తెచ్చిన క్వాడ్ కూటమిలో చేరాలని బంగ్లాదేశ్‌పై అమెరికా వత్తిడి తెచ్చింది. చిట్టగాంగ్ ప్రాంతంలోని సెయింట్ మార్టిన్ దీవిని తమకు కౌలుకు ఇవ్వాలని, అక్కడ మిలిటరీ కేంద్రం ఏర్పాటు చేస్తామని చేసిన ప్రతిపాదనను షేక్ హసీనా వ్యతిరేకించారు. ఆ కారణంగానే ప్రభుత్వాన్ని కూల్చివేసి, ఆమెను దేశం నుంచి తరిమివేసిన శక్తుల వెనుక " అమెరికా సాయం " ఉందని వార్తలు వచ్చాయి. నిజానికి ఆ కేంద్రాన్ని చైనాను దెబ్బతీయాలని చెప్పినప్పటికీ అది మన దేశానికీ ముప్పు తలపెట్టేదే.

ప్రజాస్వామ్యం, స్వేచ్ఛా మార్కెట్ ఆర్థిక వ్యవస్థ పేరుతో రెండు దశాబ్దాల పాటు ఆఫ్ఘనిస్తాన్ దురాక్రమణకు అమెరికా దాదాపు రెండులక్షల కోట్ల డాలర్లు ఖర్చు చేసింది. దీనిలో అభివృద్ధి కోసం చేసిన ఖర్చు కేవలం 3,240 కోట్ల డాలర్లు మాత్రమే ఉంది. చివరకు తాలిబాన్లకు సలాం గొట్టి అన్నింటినీ వదలివేసి 2021 అమెరికా సేనలు అక్కడి నుంచి పారిపోయాయి. తమ సాయం ఆకలి, దారిద్ర్య నిర్మూలన, విద్య, వైద్యం వంటి వాటికి ఖర్చు చేస్తున్నట్లు అమెరికా చెబుతోంది. ఇరవై ఏండ్ల దురాక్రమణ తరువాత అక్కడ చూస్తే సర్వనాశనం. ముప్పైవేల మంది పౌరులతో సహ 1.74లక్షల మంది ఆఫ్ఘన్లు మరణించారు, 30లక్షల మంది పిల్లలు బడికి దూరం, 1.89 కోట్ల మంది తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొన్నారు. తాలిబాన్లతో సాగించిన పోరులో భయానక చర్యలెన్నో. 950 కోట్ల డాలర్ల మేర ఆఫ్ఘన్ జాతీయ సంపదలను దోచుకున్నారు. ఇలాంటి ఉదాహరణలను ఎన్నో చెప్పవచ్చు. మన దేశంలో కాశ్మీరు, పంజాబ్, ఈశాన్య రాష్ట్రాల వేర్పాటు వాదులు, ఉగ్రవాదుల వెనుక అమెరికా సాయ హస్తం గురించి చెప్పుకోనవసరం లేదు. హాంకాంగ్ స్వాతంత్ర్యం పేరుతో గతంలో విద్యార్థులను రెచ్చగొట్టి రోడ్లెక్కించటం వెనుక, చైనాలో అంతర్భాగంగా ఐరాస గుర్తించిన తైవాన్ స్వాతంత్ర్య నినాదం, టిబెట్ వేర్పాటు వాదుల వెనుక అమెరికా హస్తం, సాయం బహిరంగ రహస్యమే. అమెరికా మేథో సంస్థ కౌన్సిల్ ఆన్ ఫారిన్ రిలేషన్స్(సిఎఫ్‌ఆర్) ఫిబ్రవరి ఏడో తేదీన రాసిన విశ్లేషణలో ప్రతి ఏటా అమెరికా సాయం ఎలా ఉంటుందో వెల్లడించింది. 2023 సంవత్సరంలో ప్రపంచవ్యాపితంగా 7,200 కోట్ల డాలర్లను అందించగా దానిలో 61శాతం యుఎస్ఎయిడ్ ద్వారా పంపిణీ జరిగింది. చైనా తప్పుడు ప్రభావాన్ని ఎదుర్కొనే పేరుతో 2024 సెప్టెంబరులో 32.5 కోట్ల డాలర్లను అమెరికా పార్లమెంటు మంజూరు చేసింది. 2023 నుంచి 2027వరకు ఇదే కార్యక్రమాలకు మొత్తం 162.5 కోట్ల డాలర్లను ఖర్చు చేసేందుకు నిర్ణయించారు. ఇంత మొత్తాన్ని ఎవరి పర్యవేక్షణలో ఎలా ఖర్చు చేస్తారో వెల్లడించలేదు గానీ యుఎస్ఎయిడ్ ప్రతినిధే ఉంటాడు. ఎందుకు ? ఎలా అంటే 2021లో జింబాబ్వే బడా పత్రిక హెరాల్డ్ అసలు విషయాన్ని వెల్లడించింది. ఆఫ్రికా ఖండంలో చైనా పెట్టుబడుల గురించి తప్పుడు వార్తలను ఎలా వండాలో స్థానిక విలేకర్లకు శిక్షణ ఇచ్చేందుకు అమెరికా నిధులు అందచేసిందట. మన దేశంలో కొన్ని పత్రికలు, టీవీలలో వస్తున్న కథనాలు, విశ్లేషణల వెనుక అమెరికా సాయం ఉందంటే తప్పు పట్టాలా ?

అమెరికా సాయాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించగానే కొంత మంది సరికొత్త పల్లవి అందుకున్నారు. ఇప్పటికే బిఆర్ఐ పథకాలతో అనేక దేశాలలో చైనా పాగా వేస్తున్నదని, ఇప్పుడు అమెరికా సాయం ఆగిపోతే అది మరింతగా విస్తరించి అనేక దేశాలను అదుపులోకి తీసుకుంటుందనే పాటపాడుతున్నారు. ఇది రెండు అంశాలను తేటతెల్లం చేస్తున్నది. ఒకటి ఇన్ని దశాబ్దాలుగా సాయం పేరుతో అమెరికా తన ఆధిపత్యం కోసం ప్రయత్నించిందని నిర్ధారించటం, మరొకటి చైనా ఆధిపత్యం పెరుగుతుందనే భయాన్ని రెచ్చగొట్టటం. ఇంతకు ముందే చెప్పుకున్నట్లుగా ఆఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ జోక్యాన్ని నివారించే పేరుతో తాలిబాన్లను తయారు చేయటం, తరువాత ఏకుమేకైన వారి మీదే పోరు సాగించిన అమెరికా మాదిరి ఇంతవరకు ప్రపంచంలో ఎక్కడైనా చైనా వ్యవహరించిందా ? రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత రెండు కొరియాలు ఐక్యం కావాల్సి ఉండగా దాన్ని పడనీయకుండా దక్షిణ కొరియాలో అమెరికా మిలిటరీ తిష్టవేసి కొనసాగిస్తున్నది. ఆ మాదిరి చైనా ఎక్కడైనా కేంద్రాలను ఏర్పాటు చేసిందా? అమెరికా సాయం పేరుతో మన దేశంలో సాగించిన తప్పుడు పనులను బహిర్గతం చేసేందుకు మోడీ సర్కార్ ముందుకు వస్తుందా ? వాటిలో పరివార్ సంస్థలేమైనా ఉంటే అసలు రంగు బయటపడుతుందని భయపడి మూసి పెడుతుందా ? ★

కవిత్వం

నాది కుడి చేయి కవిత్వం!

నీది ఏ చేయి?... అని అడిగితే
'నాది కుడి చేయి' అని
తడుముకోకుండా చెబుతా
బరువులు ఎత్తుతుందని కాదు
పిడికిలి బిగించి నినదిస్తుందని
నాది కుడి చేయి అని చెబుతా
బరువే అనుకుంటే...
ఎడమ చేయి కూడా ఏమంత తక్కువ
కాదు

బరువైన నాగలిని గాడిలో పెడుతూ
సాలుకీ సాలుకి మేడితో అదిమి పట్టేది
నా ఎడమ చెయ్యే అయినా..
తేలిక పాటి కొరడాను ఝులిపిస్తూ
కాడెడ్లను అదుపులో పెట్టేది
నా కుడి చెయ్యే కాబట్టి
నాది కుడి చేతి వాటం అని చెప్పుకుంటా

బారెడు తుపాకిని భుజానికి అదిమి పట్టి
శత్రువు గుండెల కేసి గురి పెట్టేది
నా ఎడమ చెయ్యే అయినా
ట్రిగ్గర్‌ను పేల్చేది మాత్రం నా కుడి
చెయ్యే
అందుకే నాది కుడి చేయి అని
చెప్పుకుంటా

నా కుడి చేతిలో కవిత్వం తిరిగినంతగా
నా ఎడమ చేతికి రాకుండా పోయింది
బహుశా.. మహనీయులను చూడండని
నా కుడి చేయి చూపుడు వేలునే
ఎప్పుడూ చూపిస్తుంటాననేమో!

-వినోద్ కుత్తుం
9634314502

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

పోరాటాలతోనే గిరిజన ఆవాసాల్లో సౌకర్యాలు

అనకాపల్లి జిల్లా నాన్ షెడ్యూల్ గిరిజన ప్రాంతాల్లో అనేక గ్రామాల్లో పాఠశాలలు లేవు. మంచినీటి సౌకర్యం లేదు. అంగన్‌వాడీ కేంద్రాల్లేవు, వైద్య సౌకర్యం లేక డోలీలే గతి. విద్యుత్ సౌకర్యం లేదు. నివాసిత సమూహాలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన సామాజిక బాధ్యత ప్రభుత్వాలది. కానీ పట్టలేదు. ఈ గ్రామాలకు కనీస సౌకర్యాలు కల్పించే వరకు ప్రభుత్వ యంత్రాంగంపై ఒత్తిడి తేవాలని సిపిఎం నాయకత్వం భావించింది. వినతిపత్రాలు, విజ్ఞాపనలతో సమస్య పరిష్కారమయ్యేలా లేదు. దీంతో గిరిజనుల దైనందిన సమస్యలపై పోరాటాల కారణంగా వెలుగులోకి రావడంతో మీడియా ప్రాధాన్యత ఇచ్చి రాసింది. ఇవన్నీ అధికారులను ఆలోచింపజేశాయి. కదిలించాయి. వూరెక్కడుందో తెలీని ప్రజాప్రతినిధులు, అధికారులు నడుచుకొని గిరిజన గ్రామాలకు వచ్చారు. సమస్యలను దగ్గరుండి చూశారు. నీళ్లబంద. జీలుగులావా. సోంపురం, పశువులు బంద పివిటిజి గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని విద్యుత్‌శాఖ కార్యాలయాల వద్ద కాగడాలు పట్టుకొని ధర్నా నిర్వహించాం. ఈ జనవరిలో భోగి రోజున కొండ శిఖర గ్రామాల్లో కాగడాలతో ధర్నా గిరిజనులు ధర్నా నిర్వహించడంతో ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ సహా మండలాధికారులు కొండపైనున్న గిరిజన గ్రామాలు సందర్శించడంతో నీళ్లబంద. పశువులు బంద, సోంపురం బందులు, జిలుగులోవకు కరెంటు సౌకర్యం కల్గింది. ఇలా నిర్విరామంగా పోరాటాలు చేయడంతో తక్కువ జనాభా కల్గిన గిరిజన గ్రామాలకు గత దశాబ్ధకాలంలో అనేక రోడ్లు. ప్రత్యామ్నాయ పాఠశాలలు. జనన ధృవీకరణపత్రాలు, రేషన్‌కార్డులు, ఆధార్ కార్డులు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు వంటి సదుపాయాలు లభించాయి.

కె.గోవిందరావు

ఇటీవల నిర్మాణం ప్రారంభమైన రావికమతం మండలం నేరళ్ళబంద రోడ్డు

రోలుగుంటలో జరిగిన వినతుల కార్యక్రమంలో మా నీళ్లబందకు కరెంటు, రోడ్డు సౌకర్యం కల్పించాలని డోలీలు, కాగడాలతో నిరసన ప్రదర్శన చేపట్టాం. 2024 సెప్టెంబర్‌లో పిత్రిగడ్డలో ఇంటివద్ద ప్రసవించిన కిల్లో దేవి పాపకు ఆరోగ్యం బాగోలేక డోలు కట్టి ఆర్ల గ్రామం వరకు ఏడు కిలోమీటర్లు నడిచి, అక్కడ నుండి ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లిన విషయం పత్రికల్లో వచ్చింది. కలెక్టర్ కార్యాలయం వద్ద డోలీలతో ఆందోళన నిర్వహిస్తామని చెప్పడంతో 40 మంది జనాభా పిత్రిగడ్డకు ఆర్ల నుండి బిటి రోడ్డు నిర్మాణానికి నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు మంజూరుచేసి వారం రోజుల్లో పని ప్రారంభించారు. 30 మంది జనాభా కలిగిన పెదగరువులో కిల్లో కోమలి గర్భిణీని డోలిలో మూడు కిలోమీటర్లు మోసుకొని వైబి పట్నం తీసుకెళ్లి, అక్కడ నుండి బుచ్చింపేట పిహెచ్‌సికి తీసుకెళ్లారు. 2018-19లో 60 మంది పిల్లలున్న గ్రామానికి అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని పిల్లలు, బాలింతలతో ధర్నా చేయడంతో ఐసిడిఎస్ అధికారులు స్పందించి సరుకులు అందజేశారు. 2020-21లో 30 మంది పిల్లలకు ఆధార్ కార్డులు, జనన ధృవీకరణపత్రం, పాఠశాల కోసం వివిధ రూపాల్లో ఆందోళన చేయడంతో నర్సీపట్నం ఆర్‌డిఓ జయరాం పిత్రిగడ్డ గ్రామాన్ని సందర్శించి పిల్లల పేర్లు నమోదు చేసి, నివేదిక తయారుచేయాలని తహశీల్దార్, ఎంఇఓను ఆదేశించారు. ఈ నివేదికపై అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌కు స్పందించి పిత్రిగడ్డ. నీళ్లబందలో 18 మంది పిల్లలకు ప్రత్యామ్నాయ పాఠశాల పిత్రిగడ్డలో ఏర్పాటు చేశారు.

పెద్దగరువు, పాత లోసింగి, కొత్త లోసింగిలో 30 మంది పిల్లలున్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగిన రోజున డోలీలు. అడ్డాకుల టోపీ నెత్తిపై పెట్టుకుని ఆందోళన చేపట్టడంతో 2024 జూన్‌లో లోసింగిలో ప్రత్యామ్నాయ పాఠశాల ఏర్పాటు చేశారు.

రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ కొండ శిఖర గ్రామాలైన లోసింగి రెవెన్యూ పరిధిలో పిత్రిగడ్డ, పెద్ద గరువు, పాత లోసింగి. కొత్త లోసింగి, నీళ్ల బంద గ్రామాల్లో (పివిటిజి) కోందు తెగ గిరిజనులు 70 కుటుంబాలు కొండపైన జీవనం సాగిస్తున్నాయి. 2015 సంవత్సరంలో వైబిపట్నం నుండి ఎత్తైన కొండల మధ్య 5 కిలోమీటర్లు కాలినడకన పాతలోసింగి. పెదగరువు. పిత్రిగడ్డ. కొత్త లోసింగి గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి. పెద్దగరువులో తాగడానికి మంచినీరు లేదు. రాత్రి బసచేసి ప్రతీ సమస్యను ప్రత్యక్షంగా చూశాం. ఖాళీ బిందెలతో ఆందోళనచేసి, ఎంపిడిఓకు దరఖాస్తు చేశాము. ఈ గ్రామాలు రెవెన్యూ రికార్డులో లేనందున నిధులు కేటాయించడానికి అవకాశం లేదని ఆయన చెప్పడంతో రెండు గ్రామాల గిరిజనులు శ్రమదానంతో రెండు బావులను తవ్వుకున్నారు. ఈ విషయం పత్రికల్లో రావడంతో జిల్లా అధికార యంత్రాంగం స్పందించింది. రోలుగుంట మండలం శరభవరం పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి పైప్‌లైన్ ద్వారా ఇంటింటికి కొళాయి సౌకర్యం కల్పించారు. పెద్దగరువు. పిత్రిగడ్డ గిరిజన గ్రామాలకు కొళాయి నీరు సరఫరా చేయడంతో వారిలో విశ్వాసం కలిగింది. కొత్తగా పెళ్లయిన వారికి రేషన్‌కార్డులు లేని తొమ్మిది కుటుంబాలను గుర్తించి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేయడంతో వారికి రేషన్ కార్డులు మంజూరయ్యాయి. ఇలా ఫలితం వచ్చే వరకు సిపిఎం నాయకత్వం, పోరాటం కొనసాగించడంతో దశాబ్ధాలుగా లేని కనీస సౌకర్యాలు గిరిజనులు పొందగలుగుతున్నారు.

వ్యాస రచయిత - సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ సభ్యులు
సెల్: 9491763312

జనవాక్యం

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఉన్నతాధికారులు .. ఈ ఏడాది మన రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలను పెంచబోవటం లేదని ప్రకటించారు. కానీ ఆ ప్రతిపాదన ఒక్కటే సరిపోదు. గతంలో విద్యుత్ ఛార్జీల వంటివి భారీగా పెంచి సామాన్యుల నడ్డి విరిచింది. ట్రూఅప్ చార్జీలు, ఇంకా వివిధ రకాల సెస్సుల పేర్లతో విద్యుత్ సంస్థలు నెలనెలా వేయి రూపాయల పైగా బిల్లుల రూపంలో సామాన్య గృహ వినియోగదారుల నుండి వసూలు చేస్తున్నాయి. ఈ ప్రభుత్వ హయాంలోనూ ఆ ఆధిక ఛార్జీలను ప్రజలు భరిస్తూనే వున్నారు. ప్రభుత్వం అంటే లాభనష్టాలు బేరీజు వేసుకునే ప్రైవేటు సంస్థ కాదు. ఒకప్పుడు మన నేతలు సౌర, పవన విద్యుత్ ఉత్పత్తితో విద్యుత్ చార్జీలు తగ్గుతాయని భరోసా ఇచ్చారు. కానీ తగ్గకపోగా భారీగా పెంచటం దురదష్టకరం. కొన్ని ప్రైవేట్ సంస్థలతో జరిగిన ఒప్పందాల్లో జరిగిన అవకతవకల కారణంగా విద్యుత్ ఛార్జీలు పెరిగాయనే చెపుతున్నారు. కనుక ఈ ప్రభుత్వం కూడా తమిళనాడు ప్రభుత్వం మాదిరిగా ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని అదానీ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. అదానీ కంపెనీ స్మార్ట్ మీటర్లను తిరస్కరించాలి. ఛార్జీల భారం తగ్గిస్తుందనీ, పరిపాలన గాడిలో పెట్టగలదని ఆశించి ఓటర్లు తెలుగు దేశాన్ని గెలిపించారు. కనుక భారం తగ్గించవలసిన నైతిక బాధ్యత ఈ ప్రభుత్వంపైనే వుంది

-తిరుమలశెట్టి సాంబశివరావు
నరసరావుపేట.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

O.A. No.1145 of 2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

Bank of Baroda
AND
M/s. Sri Lakshmi Aditya Traders and others

To,

1) **M/s. Sri Lakshmi Aditya Traders, Rep by its Partners Mr. Udagandla Balu and Doddi Kishore Kumar,** Regd Off : D.No.25-2-75/A, Adapavari Street, R.Agraharam, Guntur, Guntur District, Andhra Pradesh-522004. **Also at :** D.No.8-125-5, Sri Lakshmi Narayana Coton Mills C/o. Jaya Coton Prodcts, Ananthavarapadu Road, Etukuru Road, Guntur, Guntur District, Andhra Pradesh-522003.
2) **Mr. Udagandla Balu S/o Sri Thomas,** Aged about 52 years, Occ : Business R/o Flat No.408 B, Temple Tree Park Apartments, Ankireddy Palem Road, Nallapadu, Guntur, Guntur District, Andhra Pradesh-522005.
3) **Mr. Doddi Kishore Kumar, S/o. Sri. D. Balakrishna,** Aged about 40 Years, Occ : Business R/o D.No.25-2-75/A, Adapavari Street, R. Agraharam, Guntur, Guntur District, Andhra Pradesh-522004.
4) **Mr. Yerraboina Venkateswara Rao, S/o. Sri Seshaiah,** R/o H.No. 20-18-402/A, D. S Nagar, 2nd Lane, Etukuru Road, Guntur, Guntur District, Andhra Pradesh-522003.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, **OA/1145/2024** was listed before Hon'ble Presiding Officer / Registrar on **21.03.2025**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against You for recovery of debts of **Rs.1,80,15,295/- (Rupees One Crore Eighty Lakhs Fifteen Thousand Two Hundred and Ninety Five Only)** In accordance with sub-section 4 of section 19 of the Act, You, the defendants are directed as under :-

(i) to show cause within thirty days of the Service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the Written Statement with a copy thereof furnished to the applicant and to appear before **Presiding Officer/Registrar on 21.03.2025 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of the Tribunal on this day of the 20th day of February, 2025.

Signature of the Officer / Authorizsed to issue summons

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

equitas Small Finance Bank
గతంలో ఇక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది
రిజిష్టర్డు ఆఫీసు : నెం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నాసాలై, చెన్నై, టిఎన్-600002. ఫోన్ : 044-4299 5000 / 044-4299 5050

స్థిరాస్తి/ల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9తో చదవగల సర్ఫేసి చట్టం, 2002 క్రింద

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూర్డు క్రెడిటార్‌కు తాకట్టుపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తులను ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనంలోకి తీసుకోబడినది, దిగువ వారి నుండి ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు దిగువ పేర్కొన్న బకాయిల మొత్తాలు **31.01.2025** నాటికి **రూ.6,18,94,355/- (రూపాయలు ఆరుకోట్ల పద్దెనిమిది లక్షల తొంభైనాలుగు వేల మూడువందల యాభైఐదు మాత్రమే)** మరియు **01.02.2025** నుండి తదపరి వడ్డీతో రికవరీ కొరకు "ఎక్కడ ఎలా వున్నది మరియు అక్కడ అలాగే" ప్రతిపాదికన **18-03-2024**న విక్రయించబడును.

క్రసం.	ఖాతా నంబర్లు	రుణగ్రహీత పేరు	బాకీపడిన మొత్తం రూ.
1	200001152237, 100TL31202090001	సన్‌రైజ్ సిటీ	3,79,74,477/-
2	200001152033 200001357483	చంద్ర ఆర్కేడ్	2,39,19,878/-.
		మొత్తం	6,18,94,355/-

1) మెస్సర్స్ సన్‌రైజ్ సిటీ: 1) మెస్సర్స్ సన్‌రైజ్ సిటీ, ప్రతినిధి దాని మేనేజింగ్ పార్టనర్ శ్రీ శ్రీనివాసరావు బండారు, డి.నెం.11-419, 11-418, కృష్ణా నగర్, ఓల్డ్ చెక్ పోస్ట్ సెంటర్, కానూరు, బందర్ రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520 007. **2) శ్రీ శ్రీనివాస రావు బండారు, తండ్రి భవనా రుషి బండారు** మరియు **3) శ్రీమతి బండారు శివ మల్లేశ్వరి, భర్త శ్రీ. శ్రీనివాసరావు,** ఇరువురి నివాసం: డి.నెం. 52-2-20, ఫ్లాట్ నెం.207, అరుణ టవర్స్, లయోలా కాలేజ్ రోడ్, సాయి మెస్ దగ్గర, గుణదల, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ -520 008. **4) శ్రీమతి బండారు కవిత, భర్త శ్రీ చంద్,** డి.నెం.23-39-49, లక్ష్మినగర్, డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ ఎదురుగా, సత్యనారాయణపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520011.

2) మెసర్స్ చంద్ర ఆర్కేడ్ : 1) శ్రీ బండారు శ్రీనివాసరావు, ప్రొప్రైటర్ -చంద్ర ఆర్కేడ్, డి.నెం. 27-6-79, ప్రకాశం రోడ్, గవర్నర్‌పేట్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002. **2) శ్రీ శ్రీనివాసరావు బండారు తండ్రి భావన రుషి బండారు,** మరియు **3) శ్రీమతి బండారు శివ మల్లేశ్వరి భర్త శ్రీ.శ్రీనివాసరావు,** ఇరువురినివాసం: డి.నెం.52-2-20, ఫ్లాట నెం.207, అరుణ టవర్స్, లయోలా కాలేజ్ రోడ్, సాయి మెస్ దగ్గర, గుణదల, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్80.20.

స్వాధీనం స్థితి	**భౌతిక స్వాధీనత**
రిజర్వ్ ధర	**ఆస్తి నెం.1- రూ.4,00,00,000/- (రూపాయలు నాలుగు కోట్లు మాత్రమే)** **ఆస్తి నెం.2- రూ.50,00,000/- (రూపాయలు యాభై లక్షలు మాత్రమే)**
ధరావత్తు	**ఆస్తి నెం.1 - రూ.40,00,000/- (రూపాయలు నలభై లక్షలు మాత్రమే)** **ఆస్తి నెం.2 - రూ.5,00,000/- (రూపాయలు ఐదు లక్షలు మాత్రమే)**
మల్టీప్లయర్ మొత్తం	**రూ.10,000/- (బిడ్ ఆఫర్‌ను మెరుగుపరచడానికి).**
తనిఖీ తేదీ & సమయం	**01/03/2025 నుండి 15/03/2025-ఉ.10.00 నుండి సా.04.00 వరకు. (సంప్రదించు నెం. శ్రీ ఎ. శివశంకర్ - మొబైల్ నెం.9884655547 శ్రీ సింహాద్రి వీర రాఘవేంద్రరావు-మొబైల్ నెం.9032612007)**
అవసరమైన పత్రాలతో పాటు ఈఎండి సమర్పించడానికి చివరి తేదీ & సమయం	**17/03/2025 - మ.1 గం.లు**
ఇ-వేలం అమ్మకం తేదీ & సమయం	**ఆస్తి నెం.1 - 18/03/2025 - మ.02.30 గం.ల నుండి 03.30 గం.ల వరకు** **ఆస్తి నెం.2 - 18/03/2025 -మ.03.30 గం.ల నుండి సా.04.30గం.ల వరకు**
ఇ-వేలం పోర్టల్ పేరు	**https://www.bankeauctions.com**
కమ్యూనికేషన్ చిరునామా	**అధీకృత అధికారి (ఎంఎస్ఎంఇ - లీగల్), ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, 4వ అంతస్తు, ఫేజ్-2, నెం.769, స్పెన్సర్ ప్లాజా, అన్నా సలై, చెన్నై-600002.**

సెక్యూర్డ్ ఆస్తి/లకు సంబంధించిన వివరణ :

ఆస్తి -1) శ్రీ బి.శ్రీనివాసరావుకు చెందిన కమర్షియల్ ఆస్తి.
ఎన్.టి.ఎస్.నెం.336, రెవెన్యూ వార్డ్ నం.9, పాత మున్సిపల్ వార్డ్ నెం.18, ప్రస్తుత మున్సిపల్ వార్డ్ 23, పాత అసిస్టెంట్ నెం.2232, తదుపరి అసిస్టెంట్ నెం.20331, ప్రస్తుత అసిస్టెంట్ నం.181179, డోర్ నెం.లు 27-19-47, 27-6-79, 27-6-80, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ తూర్పు, గుణదల, కృష్ణా జిల్లా, ప్రకాశం రోడ్ మరియు దుర్గయ్య వీధిలోని గవర్నర్‌పేట్ కార్నర్‌లోని 263.0చ.గ.ల విస్తీర్ణపు స్థలంలోని ఆస్తి మొత్తం భాగం మరియు దానిపైగల అన్ని ప్రస్తుత & భవిష్యత్ నిర్మాణాలతోకలిపి. **పేర్కొన్న ఆస్తి యొక్క నాలుగు మూలలు:** ఉత్తరం: తుళ్లూరు కుటుంబరావు ఆస్తి (పాతది) అన్నపూర్ణ కన్‌స్ట్రక్షన్ ఆస్తి (కొత్తది), దక్షిణం: ప్రకాశం రోడ్ @మున్సిపల్ రోడ్, తూర్పు: దుర్గయ్య వీధి@మున్సిపల్ [illegible]

ఆస్తి -2) శ్రీమతి బండారు శివ మల్లేశ్వరికి చెందిన నివాసిత ఆస్తి:
ఆర్.ఎస్.నెం.12/1, 312/2, 312/3, డి.నెం.378/3, 324/3, గుణదల, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ తూర్పు, గుణదల, కృష్ణా జిల్లా పరిధిలోని 2250.6 చ.గ.ల [illegible]

నియమ & నిబంధనలు:
[illegible] www.equitasbank.com [illegible] www.eauitasbank.com/notices [illegible]
1) వేలం అమ్మకం వెబ్‌సైట్: https://www.bankeauctions.com ద్వారా 'ఆన్ లైన్ ఇ-వేలం' [illegible]
[illegible]
రుణగ్రహీతలు/సహా రుణగ్రహీతలు/హామీదారులకు అమ్మకపు నోటీసు (సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) కింద).
[illegible]

ప్రదేశం : చెన్నై
తేది : 25.02.2025
అధీకృత అధికారి,
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

కేరళలో స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో

లెఫ్ట్ జయకేతనం

- 17 స్థానాల్లో ఎల్‌డిఎఫ్ గెలుపు
- ఖాతా తెరవని బిజెపి

తిరువనంతపురం : కేరళలో స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ఎల్‌డిఎఫ్ ఘన విజయం సాధించింది. 13 జిల్లాల్లో 30 స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా, ఎల్‌డిఎఫ్ 17 స్థానాలను గెలుచుకుంది. తిరువనంతపురం మున్సిపాలిటీ కార్పొరేషన్‌లోని శ్రీవరాహం వార్డుతో సహా 17 స్థానాలు ఎల్‌డిఎఫ్ వశమయ్యాయి. యుడిఎఫ్‌కు చెందిన నాలుగు సిట్టింగ్ స్థానాల్లోనూ ఎల్‌డిఎఫ్ జయకేతనం ఎగురవేసింది. యుడిఎఫ్ కేవలం 12 స్థానాలతో సరిపెట్టుకుంది. కాంగ్రెస్ మద్దతుతో ఇస్లామిక్ సంస్థ ఎస్‌డిపిఐ ఒక్క స్థానంలో విజయం సాధించింది. ఈ ఉప ఎన్నికల్లో బిజెపి ఒక స్థానం కూడా గెలుచుకోలేకపోయింది. ఎల్‌డిఎఫ్ కూటమిలో సిపిఎం 12 స్థానాలు, సిపిఐ రెండు స్థానాలు, కేరళ కాంగ్రెస్ (ఎం)కు ఒక్కటి లభించాయి. ఎల్‌డిఎఫ్ బలపర్చిన స్వతంత్ర అభ్యర్థి ఒక్క స్థానంలో విజయం సాధించారు. 2020లో జరిగిన గత ఎన్నికలతో పోలిస్తే దాదాపు అన్ని చోట్లా ఎల్‌డిఎఫ్ అభ్యర్థులు తమ ఓట్లను పెంచుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు ప్రజల మద్దతుకు ఈ విజయం పునరుద్ఘాటించిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

అలాగే ఈ ఏడాది చివరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు అధికార కూటమికి సానుకూలంగా ఈ ఫలితాలు వచ్చాయని చెబుతున్నారు. భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థలు, అసెంబ్లీ ఎన్నికల్లో కలిగే విజయాలకు ముందస్తు సూచనగా ఈ ఫలితాలను పరిగణిస్తున్నారు.

మణిపూర్ ఎదురుచూస్తోంది..

- ప్రధాని ఎప్పుడు పర్యటిస్తారు?: కాంగ్రెస్

న్యూఢిల్లీ : తాజాగా మూడు రాష్ట్రాల్లో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోడీ మణిపూర్ రాష్ట్రాన్ని సందర్శించకపోవడంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. మణిపూర్ ప్రజలను ప్రధాని పట్టించుకోవడం లేదని ఆరోపించింది. ఇటీవల మూడు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ మధ్యప్రదేశ్, బీహార్, అస్సాంలో పర్యటించారు. అస్సాంలో పర్యటించిన మోడీ మణిపూర్‌కు వెళ్లకపోవడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టింది. "ప్రధాని మరోసారి మణిపూర్ ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేశారు. గౌహతి వెళ్లి ఒక రోజు బస కూడా చేశారు. కానీ, సమీపంలో ఉన్న రాష్ట్రానికి వెళ్లలేకపోయారు. ఆయన రాక కోసం అక్కడి ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారు. ఆ ప్రాంతం రాష్ట్రపతి పాలనలో ఉన్నందున అక్కడ పరిస్థితి మరింత గందరగోళంగా మారింది. అసలు ఆయన మణిపూర్‌లో ఎప్పుడు పర్యటిస్తారు..?" అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ప్రశ్నించారు.

"గత 20 నెలలుగా మణిపూర్ ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. రాష్ట్రపతి పాలన విధించడం కేంద్రం, రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వాల వైఫల్యానికి అద్దం పడుతోంది. ప్రజలను ప్రధాని క్షమాపణలు అడగాలి" అని డిమాండ్ చేశారు.

ఇకపై ఏటా 'రెండు సార్లు' సిబిఎస్ఇ 10వ తరగతి పరీక్షలు

- కేంద్రం ప్రతిపాదనలు

న్యూఢిల్లీ : ఎన్ని విమర్శలు వస్తున్నా, నూతన జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో పలు కీలక మార్పులకు కేంద్రం రంగం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా 2026 నుంచి సిబిఎస్‌ఇ పదో తరగతి పరీక్షలను ఏడాదిలో రెండుసార్లు నిర్వహించేందుకు ప్రాథమిక రూపొందించింది. ఈ మేరకు ముసాయిదా నిబంధనలతో సిబిఎస్‌ఇ పబ్లిక్ నోటీసును తన అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది.

ఫిబ్రవరి - మార్చిలో మొదటి విడత పరీక్షలు, మే నెలలో రెండో విడత పరీక్షలు నిర్వహించనున్నట్లు అందులో పేర్కొంది. ఈ రెండు పరీక్షలు పూర్తిస్థాయి సిలబస్‌తోనే నిర్వహిస్తామని ముసాయిదాలో స్పష్టం చేసింది.

మరోవైపు, బోర్డు పరీక్షలు ఏడాదిలో రెండుసార్లు నిర్వహించినా.. ప్రాక్టికల్ / అంతర్గత మూల్యాంకనం మాత్రం ఒకేసారి చేయనున్నట్లు పేర్కొంది. ఈ తరహా విధానం విద్యార్థులు తమ ప్రదర్శనను మరింతగా మెరుగుపరుచుకునే అవకాశం కల్పిస్తుందని తెలిపింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ అంశాలపై చర్చించినట్లు ప్రకటనలో వెల్లడించింది. విస్తృత చర్చల అనంతరం రూపొందించిన ముసాయిదాను తమ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు తెలిపింది. ఈ ముసాయిదా విధానంపై విద్యార్థులు, తల్లిదండ్రులు మార్చి 9లోగా సూచనలు, సలహాలు ఇవ్వాలని బోర్డు సూచించింది.

తమకు వచ్చిన స్పందనలను పరిశీలించిన తర్వాత ఈ ముసాయిదాను సమీక్షించి, సవరించి తుది రూపం ఇచ్చి ఖరారు చేయనున్నట్లు సిబిఎస్‌ఇ పేర్కొంది. ఈ ముసాయిదా ప్రకారం.. 2026 నుంచి సిబిఎస్‌ఇ పదో తరగతి పరీక్షలు ఫిబ్రవరి 17 నుంచి మార్చి 6 వరకు మొదటి విడత, మే 5 నుంచి 20 వరకు రెండో విడత నిర్వహించనున్నారు. దీంతో పాటు ముసాయిదా డేట్ షీట్స్‌ను సైతం విడుదల చేశారు.

మాకెప్పుడు ఇచ్చారు

- యూఎస్ఎయిడ్ విరాళాలపై బంగ్లాదేశ్

ఢాకా : యూఎస్ఎయిడ్ ద్వారా బంగ్లాదేశ్‌కు రూ.251 కోట్లను (29 మిలియన్ డాలర్లు) సాయంగా అందించామని, ఆ నిధులతో వారు కమ్యూనిస్టులకు ఓటేశారని ట్రంప్ వ్యాఖ్యలపై బంగ్లాదేశ్ తీవ్రంగా స్పందించింది."ఆ నిధులు మా రికార్డుల్లో నమోదు కాలేదు. ఏఏ ఎన్జీవోల ప్రమేయం ఉందని వారు చెప్తే.. మేం వాటిని గుర్తిస్తాం. మా పరిధి దాటి వారు నిధులు ఎలా పంపుతున్నారో మాకు తెలియదు" అని బంగ్లాదేశ్ ఎన్‌జిఓ వ్యవహారాల బ్యూరో చీఫ్ వెల్లడించారు. తమ దేశంలో 75 ఎన్‌జిఓలకు విదేశీ నిధులు అందుతున్నాయని తెలిపారు. విదేశీ దాతలు నమోదిత ఎన్‌జిఓలకు విరాళం ఇస్తే.. ఆ వివరాలు తమ రికార్డులో ఉంటాయన్నారు. యూఎస్ఎయిడ్ నుంచి ప్రభుత్వానికి అందిన నిధులు ఏజెన్సీలకు బదిలీ అయితే ఆ లెక్కలు తమ దగ్గర ఉండవని తెలిపారు.

ఇరాన్ షాడో ట్యాంకర్లపై అమెరికా ఆంక్షలు

- భారత కంపెనీలపైనా ప్రభావం

వాషింగ్టన్ : ఇరాన్ నుంచి చమురును ఎగుమతి చేయకుండా అడ్డుకొనేందుకు అమెరికా చర్యలు చేపట్టింది. ఇరాన్ షాడో ట్యాంకర్లు, వాటి ఆపరేటర్లు, మేనేజర్లను లక్ష్యంగా చేస్తూ అమెరికా తాజాగా ఆంక్షలు విధించింది. వివిధ దేశాలకు చెందిన 30మంది వ్యక్తులు, కంపెనీలు, ట్యాంకర్లు ఈ జాబితాలో ఉన్నాయి. ఇందులో భారతీయుల పేర్లు కూడా చేర్చినట్లు సమాచారం. వీరంతా ఇరాన్ చమురు విక్రయాలు, బ్రోకరేజీల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. హాంకాంగ్, యుఎఇలోని చమురు బ్రోకర్లు, నేషనల్ ఇరానియన్ అయిల్ కంపెనీలు ఉన్నాయి. 'ఇరాన్ తరచూ లక్షల పీపాల చమురును ఎగుమతి చేయడానికి రహస్య ట్యాంకర్లు, షిప్పింగ్ కంపెనీలు, బ్రోకర్లపై ఆధారపడుతోంది. ఇలా వచ్చిన నిధులను ఇతర దేశాలను అస్థిరపరిచే చర్యలకు వాడుతోంది. ఇరాన్ చమురు సరఫరా గొలుసుకట్టు వ్యవస్థలను దెబ్బతీయడానికి అమెరికా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగిస్తోంది. ఎవరైనా ఇరాన్‌తో ఆయిల్ డీల్స్ చేస్తే తమ ఆంక్షల పరిధిలోకి వస్తారు" అని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ తెలిపారు.

ఈ తాజా ఆంక్షల పరిధిలోకి భారత్‌లోని కొన్ని కంపెనీలు రానున్నాయి. బిఎస్ఎం మారిటైమ్ లిమిటెడ్ లైబులిటీ పార్టనర్‌షిప్, ఆస్టిన్‌షిప్ మేనేజ్‌మెంట్ ప్రైవేటు లిమిటెడ్, కాస్మోస్ లైన్స్ ఐఎన్‌సీ సంస్థలు ఉన్నాయి. ఇవన్నీ ఉద్దేశపూర్వకంగానే ఇరాన్‌తో కలిసి చమురు రవాణా, కొనుగోలు, మార్కెటింగ్ వంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు అమెరికా చెబుతోంది. అలాగే, ఫ్లక్స్ మారిటైమ్ ఎల్ఎల్‌పీ సంస్థ ఓ నౌకకు టెక్నికల్ మేనేజర్‌గా పనిచేసింది. ఆ ఓడ లక్షల టన్నుల ఇరాన్ ముడి చమురును రవాణా చేసిందని అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ పేర్కొంది.

ఇరాన్‌పై వీలైనంత ఆర్థికఒత్తిడిని పెంచాలని ట్రెజరీ సెక్రటరీని ఆదేశిస్తూ ఈనెల ప్రారంభంలో ట్రంప్ ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేశారు. అలాగే, విదేశాంగ శాఖను కూడా ఆయన ఆదేశించారు. ఇరాన్ నుంచి చమురు ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయేలా చూడాలన్నారు.

---

299 మంది రోగులపై అత్యాచారం

- ఫ్రాన్స్‌లో సర్జన్ పైశాచికం

పారిస్ : పవిత్రమైన వైద్య వృత్తిలో ఉంటూ కూడా ఒక వైద్యుడు వికృతంగా మరిచి క్రూరంగా ప్రవర్తించాడు. తన వద్దకు వచ్చే రోగులకు వైద్యం చేసి నయం చేయాల్సింది పోయి వారిపై అకృత్యాలకు తెగబడ్డాడు. 30 ఏళ్ల పాటు తన సర్వీసులో ఏకంగా 299 మంది రోగులపై అత్యాచారానికి పాల్పడ్డాడు. వీరిలో ఎక్కువ మంది చిన్నారులే కావడం మరింత విచారకరం. ఫ్రాన్స్‌లో ఆలస్యంగా వెలుగుచూసిన ఈ కేసులో నిందితుడైన 74 ఏళ్ల జోయెల్ లి స్కౌర్నెక్‌పై విచారణ కొనసాగుతోంది. ఫ్రాన్స్‌లోని బ్రిటానీ అనే ప్రాంతంలో నిందితుడు జోయెల్ ఓ ఆసుపత్రిలో సర్జన్‌గా పని చేసేవాడు. రోగులకు చికిత్సలో భాగంగా మత్తుమందు ఇచ్చి లైంగిక దాడి చేసేవాడు. అయితే, ఈ దారుణాలు 2017లో తొలిసారిగా బయటపడ్డాయి. కేసు దర్యాప్తు నిమిత్తం పోలీసులు అతడి ఇంట్లో సోదాలు చేపట్టగా ఏకంగా 3 లక్షలకు పైగా ఫొటోలు,. 650 పైగా అశ్లీల వీడియోలను గుర్తించారు. 1989 నుంచి 2014 మధ్య 158 మంది అబ్బాయిలు, 141 మంది అమ్మాయిలపై అత్యాచారానికి పాల్పడినట్లు న్యాయస్థానంలో సదరు దుండగుడు తెలిపాడు. ప్రస్తుతం దీనిపై విచారణ కొనసాగుతోంది.

మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

motilal oswal Home Finance
నమోదిత కార్యాలయం : మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహిమ్‌తుల్లా సయాని రోడ్, పారెల్ ఎస్‌టి డిపోట్ ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400 025.
సిఎస్ : 8291889898, వెబ్‌సైట్: www.motilaloswalhf.com, ఇ మెయిల్: hfquery@motilaloswal.com

స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి/ల కొరకు)

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద)

ఏదైతే దిగువసంతకందారుడైన మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (గతంలో అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది) యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు యొక్క రసీదు తేది నుండి 60 రోజులలోగా పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించమని క్రింద పేర్కొన్న రుణగ్రహీత/లు పిలుస్తూ డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది.
రుణగ్రహీత/లు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు స్వాధీనం చేసుకోవడమైంది.

క్ర సం.	లోన్ ఒప్పందం నం./రుణగ్రహీత/ సహ రుణగ్రహీత/హామీదారుని పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి	స్వాధీనం చేసుకున్న తేది	స్థిరాస్తి వివరణ
1	LXMOVIJAYW5523-240670916 రుణగ్రహీత : సునీత గూడూరు, సహ రుణగ్రహీత : శ్రీనివాసు గూడూరు	07-11-2024 For Rs.1443837/-	21-02-2025	ఎస్‌వై.నం.98/1, అడవినెక్కలం వెల్వడం రోడ్డు, గనపవరం గ్రామ పంచాయతీ మైలవరం మండలం, మైలవరం 521230 కృష్ణ ఆంధ్రప్రదేశ్.

ప్రత్యేకించి రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని పేర్కొనడమైనది.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్, తేది : 26.02.2025
*అనువాదంలో వ్యత్యాసం ఉన్నట్లయితే, ఇంగ్లీష్ వర్షన్‌ను పరిగణించగలరు.
సం/- అధీకృత అధికారి, (మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్)

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Piramal Capital & Housing Finance
సిఐఎన్ : L65910MH1984PLC032639
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరమల్ అమితి భవనం, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400070-టి+91 22 3802 4000
శాఖా కార్యాలయం : డో.నం.7-1-615, 616 మరియు 617/ఎ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016. తెలంగాణ
సంప్రదించాల్సిన వ్యక్తి : 1. దుర్గ విజయప్రసాద్ వనచర్ల-9493330003, 2. రమణారావు-9849271633, 3. రోహన్ సావంత్-9833143013.

ఇ- వేలం అమ్మకపు ప్రకటన- తదుపరి అమ్మకం

రుణగ్రహీత/ల నుండి బకాయి మొత్తాల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 క్రింద పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే దిగువ పేర్కొన్న సెక్యూర్డు అసెట్ యొక్క స్వాధీనం చేసుకునేందుకు అనుగుణంగా స్వాధీనంలోని దిగువ వివరించినట్లుగా స్థిరాస్తి యొక్క కొనుగోలు కొరకు **"ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ప్రతిపాదికన"** క్రింది సంతకందారుడు ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు, వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.

లోన్ కోడ్/ బ్రాంచ్/ రుణ గ్రహీత(ల) సహ-రుణ గ్రహీత(ల)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి వివరణ - ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు (ఈఎండి) (ఆర్‌పిలో 10%)	బాకీపడిన మొత్తం (24-02-2025)
లోన్ కోడ్ నెం : 02400006984, విజయవాడ (బ్రాంచ్), మోహన్ చింతాడ (రుణగ్రహీత), అంజనా చింతాడ (సహ-రుణగ్రహీత 1)	తేది.04-11-2022 రూ. 851452/- (రూపాయలు ఎనిమిది లక్షల యాభైఒకవేల నాలుగువందల యాభై రెండు మాత్రమే)	245 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి యొక్క మొత్తం భాగం: ఇది ప్లాట్ నెం.14, ఎల్‌పి నెం.1168/5364/LP/VRLUPDU/ NRSHMRPLM/2018, సర్వే నెం.42-2, 43-2ఏ, నరసింహారావు పాలెం గ్రామ పంచాయతీ, నరసింహారావు పాలెం గ్రామం, కృష్ణా జిల్లాలో కలదు మరియు **సరిహద్దులు : ఉత్తరం:** 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.13, తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.5.	రూ. 1020000/- (రూపాయలు పదిలక్షల ఇరవైవేలు మాత్రమే)	రూ. 102000/- (రూపాయలు ఒకలక్షా రెండువేలు మాత్రమే)	రూ. 1143978/- (రూపాయలు పద కొండు లక్షల నలభై మూడువేల తొమ్మిది వందల డెబ్బైఎనిమిది మాత్రమే)
లోన్ కోడ్ నెం : 10600001221, గుంటూరు (బ్రాంచ్), యోగేష్ కుమార్ అవస్థీ (రుణగ్రహీత), విజయ్ కుమార్ అవస్థీ (సహ రుణగ్రహీత 1)	తేది.19-08-2020 రూ. 1513842/- (రూపాయలు పది హేను లక్షల పద మూడు వేల ఎనిమిది వందల నలభై రెండు మాత్రమే)	ఆర్.ఎస్.నెం.23/1, గాయత్రి నగర్ ప్రాంతం, లాల్‌పురం రోడ్డు, రామచంద్రపుర అగ్రహారం, గుంటూరు నగరం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని 89 చ.గ.ల విస్తీర్ణం కలిగియున్న ఆస్తి మొత్తం భాగం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.11, తూర్పు: గౌస్ పీరా ఆస్తి, పశ్చిమం: షేక్ ఇస్మాయిల్, జబీవుల్లా, మక్బుల్ అహ్మద్ ఆస్తి.	రూ. 1090000/- (రూపాయలు పదిలక్షల తొంభైవేలు మాత్రమే)	రూ. 109000/- (రూపాయలు ఒకలక్షా తొమ్మిదివేలు మాత్రమే)	రూ. 3148172/- (రూపాయలు ముప్పై ఒక లక్షల నలభై ఎనిమిది వేల ఒక వంద డెబ్బై రెండు మాత్రమే)

ఇ-వేలం తేది : 18.03.2025, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 2.00 గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది : 17.03.2025, సా॥ 4.00 గం.లకు ముందు.
అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, దయచేసి అందించిన లింక్ **www.piramalfinance.com/e-Auction.html** లేదా మా ఇ మెయిల్ **piramal.auction@piramal.com** ను చూడవచ్చును.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు సర్ఫేసీ యాక్ట్ క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకపు ప్రకటన

వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతోసహా పూర్తిగా సెక్షన్13(2) నోటీసులో పేర్కొన్నట్లుగా పూర్తి బకాయిని చెల్లించవలసిందిగా పై పేర్కొన్న రుణగ్రహీత/హామీదారును కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, ఆస్తి వేలంచేయబడుతుంది మరియు మిగతా బకాయిల కొరకు రుణగ్రహీత /హామీదారు నుండి వడ్డీ& ఖర్చులు ఏవేని ఉన్నట్లైతే వారి నుండే వసూలు చేయబడుతుంది.

తేది : 26-02-2025, ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
సం/- (అధీకృత అధికారి), పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్ : నెం. హెచ్.948, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్ : 0866-2433379, 2436365

స్థిరాస్తి అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) రూల్స్, 2002లోని రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనతో చదవబడింది. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి "ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, బ్యాంక్ అధీకృత అధికారి స్వాభావిక స్వాధీనం చేసుకొని బకాయి వసూలు చేసుకొనుటకు క్రింద ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో", "ఏది ఎలా ఉన్నదో" మరియు "ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదిన అమ్ముటకు నిర్ణయించడమైనది.

1. **రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: పనమల జయరాజు, తండ్రి : జార్జ్. **డిమాండ్ నోటీసు తేదీ:** 01/07/2023 బకాయి మొత్తం ది.30.06.2023 నాటికి రూ. **1,35,01,160/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: **01-2213-00-7178**లో. **ఆస్తి వివరణ:-** ప్రాపర్టీ హోల్డర్: పనమల జయ రాజు. డోర్ నెం.46-4-133, పడవల రేవు, గుణదల, విజయవాడ. గుణదల గ్రామంలోని సర్వే నెం.413/Aలో కొండ పోరంబోకు అసెస్‌మెంట్ నెం.1073148101 (పాత అసిస్‌మెంట్ నం.290589)తో ఉంది. గుణదల సబ్ రిజిస్ట్రీ ఆధ్వర్యంలో. RCC భవనం 187.47 చదరపు గజాల పరిధిలో నిర్మించబడింది.**హద్దులు:** తూర్పు:- చోళ్ల నారాయణ రహదారి మరియు ఆస్తి, దక్షిణం:- వెల్లటూరి కోటేశ్వరరావు, పశ్చిమం:- కొండ, ఉత్తరం:- పోలుకొండ దాసు. **రిజర్వు ధర : రూ. 35,00,000/- (అక్షరాల ముప్పై ఐదు లక్షలు మాత్రమే)** మరియు **ధరావత్తు సొమ్ము రూ.3,50,000/- (అక్షరాల మూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.13-03-2025, ఉ॥11:00గం॥లకు.
2. **రుణగ్రహీతల వివరాలు:** 1) **ప్రధాన రుణగ్రహీత:** గట్టి జ్యోతి భర్త : రామకృష్ణ. **డిమాండ్ నోటీసు తేదీ:** 01/07/2023 బకాయి మొత్తం ది.30.06.2023 నాటికి రూ.41,39,228/- మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: **012213008633**లో. **ఆస్తి వివరణ:-** ప్రాపర్టీ హోల్డర్: గట్టి జ్యోతి. డోర్ నెం.41-1/20-14A, ఫ్లాట్ నెం.FF-1, సాంబశివ నిలయం, బాలాజీ నగర్, కృష్ణ లంక, విజయవాడ. ఎన్‌టిఎస్ నెం.64/2 మరియు అసెస్‌మెంట్ నెం.660138. పటమట సబ్ రిజిస్ట్రీ. గ్రూప్ హౌస్‌లో 2BHK ఫ్లాట్ (850 SFT ప్లింట్ ఏరియా మరియు 100 SFT కార్ పార్కింగ్ ఏరియా మరియు కామన్ ఏరియా) 25 Sq.Yds UDSతో 261.08 Sq.Yds పరిధిలో నిర్మించబడింది. **అపార్ట్‌మెంట్ సరిహద్దులు:** తూర్పు:- రోడ్డు, దక్షిణం:- గట్టి సాంబ మూర్తి, పడమర:- గట్టి మురళీ కృష్ణ, ఉత్తరం:- రోడ్డు. **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు:- ఉమ్మడి మార్గం, దక్షిణం:- FF2, పశ్చిమం:- ఓపెన్ టు స్కై, ఉత్తరం:- ఓపెన్ టు స్కై, **రిజర్వు ధర : రూ. 38,00,000/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షలు మాత్రమే)** మరియు **ధరావత్తు సొమ్ము రూ.3,80,000/- (అక్షరాల మూడు లక్షల ఎనభై వేలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.15-03-2025, ఉ॥11:00గం॥లకు.
3. **రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన రుణగ్రహీత: మెల్లబోయిన జయ లక్ష్మి W/o M. వెంకటేశ్వర్లు. 2) సహ రుణగ్రహీత: మెల్లబోయిన శివ ప్రసాద్ S/o M. వెంకటేశ్వర్లు. 3) సహ రుణగ్రహీత: మెల్లబోయిన హేమంత్ హరి ప్రసాద్ S/o M.వెంకటేశ్వర్లు. **డిమాండ్ నోటీస్ తేది:**01-06-2023, **బకాయి మొత్తం:** రూ.**41,97,431/-** తేదీ: 31.05.2023 నాటికి + తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులను కలిపి రాబట్టుకొనుటకు. **గుంటూరు బ్రాంచ్ నందలి లోన్ నెంబర్ : 12-2213-000070 ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్:** మెల్లబోయిన జయ లక్ష్మి & వెంకటేశ్వరులు(లేటు), కొత్త డోర్ నెం.132-3-213 (పత్రాల ప్రకారం డోర్ నెం.7-11-176), ఫ్లాట్ నెం.41, నారాయణ స్కూల్ దగ్గర, 4వ లైను 2వ క్రాస్ రైట్ సైడ్, వల్లూరి వారి తోట, గుంటూరు M.వార్డ్ నెం. 3, బ్లాక్ నెం. 12. గుంటూరు(R.O) సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.4887/1973 & MODT నెం.2842/2018. టౌన్ ప్లానింగ్ సర్వే నెం.716/3,4,6లో 280.2/3 చ.గ.ల ఆస్తి పరిమాణం RCCB బిల్డింగ్‌ను కలిగి ఉంది. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:-** కొప్పుల వెంకటేశ్వర్లు, **దక్షిణం:-** మున్సిపల్ రోడ్డు, **పశ్చిమం:-** గండికోట అనసూయమ్మ, **ఉత్తరం:-** ఫ్లాట్ నెం.32. **రిజర్వు ధర : 90,00,000/- (అక్షరాల తొంభై లక్షలు మాత్రమే)** మరియు ధరావత్తు సొమ్ము రూ. **9,00,000/- (అక్షరాల తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే)** గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం : గుంటూరు బ్రాంచ్‌లో ది.28-03-2025, ఉ॥11:00గం॥ల నుండి మ॥ 02:00 గం॥ల వరకు.** ధరావత్తు సొమ్ము చెల్లించుటకు ఆఖరి తేది & సమయం: **ది.28-03-2025 ఉ॥ 11:00 గం॥ల లోపు.**

అమ్మకానికి సంబంధించిన సమాచారము కొరకు బ్యాంక్ **www.gandhicub.com** నందు లేదా బ్యాంక్ అధీకృత అధికారిని సంప్రదించగలరు.

ది.25-02-2025
సం/- అధీకృత అధికారి

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life
కార్పొరేట్ ఆఫీసు : చోళాక్రెస్ట్, సి54 & 55, సూపర్ బి-4, తిరువికా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600032, తమిళనాడు

ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకం)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీచేయబడిన హామీచూపిన స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా **సర్వజనులకు** మరియు ప్రత్యేకించి కాలం (ఎ) లో పేర్కొన్న రుణగ్రహీతలు& హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, **కాలం (సి)**లో వివరించిన, దిగువ వివరించిన స్థిరాస్తులు, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినవి /చార్జ్ చేయబడినవి, మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క **అధీకృత అధికారి** చేత **కాలం (డి)**లో వివరించినట్లు **భౌతిక స్వాధీనం/ నిర్మాణాత్మక స్వాధీనంచేసుకున్నారు.** మరియు దిగువ పేర్కొన్న వివరాల ప్రకారం **"ఎక్కడ ఏది, ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. ఇందుమూలంగా రుణగ్రహీత/ తాకట్టుదారులు/ చట్టబద్ధ వారసులు, సదరు రుణగ్రహీతలు/తాకట్టుదారులు (మరణించినవారి) వారి చట్టబద్ధ ప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియని)**, ఎగ్జిక్యూటర్స్, అడ్మినిస్ట్రేటర్స్, సక్సెస్సర్స్ మరియు అసైన్స్ ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) క్రింద **కాలం (ఎ)**లో గుర్తించబడినవి.
అమ్మకపు వివరణాత్మక నియమాలు & షరతులు కొరకు, **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ అనగా., **https://www.cholamandalam.com & www.auctionfocus.in** లో ఇవ్వబడిన లింకును పరిశీలించవచ్చును.

క్ర. సం.	[A] రుణ ఖాతా నంబరు/ రుణగ్రహీతలు/ తాకట్టుదారులు/ హామీదారుల పేర్లు	[B] రికవరీ చేయాల్సిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ డెట్స్)	[C] స్థిరాస్తి / సెక్యూర్డు అసెట్ వివరణ	[D] [illegible]	[E & F] రిజర్వు ధర (రూ.లో) / దరావత్తు (రూ.లో)	[G] వేలం తేది & సమయం
1.	LAN : HL04VJI000036821 **1. శ్రీ / శ్రీమతి యుగంధర్ ఎల్లిపిల్లి, 2. శ్రీ / శ్రీమతి అచ్చియామ్మ ఎల్లిపిల్లి, ఇరువురి నివాసం : 4-4/4-10,** చిట్టినగర్, టిఎంహెచ్ హైస్కూల్ రోడ్, కృష్ణా-520 001, ఆం.ప్ర; **మరియు :** 1. గొల్లపాలెంగట్టు, చిట్టినగర్, కొత్తపేట, కృష్ణా-520 001, ఆం.ప్ర.	**21.02.2025** నాటికి **రూ.33,95,822/-** (రూపాయలు ముప్పై మూడు లక్షల తొంభై ఐదు వేల ఎనిమిది వందల ఇరువై రెండు మాత్రమే)	ఎన్‌టిఆర్ జిల్లా, పాత కృష్ణ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ సబ్-రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ టౌన్, వించిపేట్, రెవెన్యూ వార్డు నం.4, బ్లాక్ నం.1, మున్సిపల్ వార్డు నం.37, ఎన్‌టిఎస్ నం.9/1, పాత అసెస్మెంట్ నం.4227, కొత్త అసెస్మెంట్ నం.1073018203, డోర్ నం.6-13/1-53,లో 76.25చ.గ.ల విస్తీర్ణంతో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుగల ఏదైతే ఆర్.సి.సి భవనముగల ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు : తూర్పు:** షేక్ యూసుఫ్ ఖాన్ & ఈ ఆస్తి మధ్య ఉమ్మడి బాట; **దక్షిణం:** మున్సిపల్ రోడ్; **పడమర:** షేక్ పీర్ బీ ఆస్తి; **ఉత్తరం:** షేక్ యూసుఫ్ ఆస్తి, అన్ని ఈజిమెంట్ హక్కులతో.	[illegible]	**రూ.22,00,000/-** (రూ. ఇరువై రెండు లక్షలు మాత్రమే) / **రూ. 2,20,000/-** (రూ. రెండు లక్షల ఇరువై వేలు మాత్రమే)	**18.03.2025 మ॥ 02.00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు** (టెండరు పత్రం యొక్క నియమాలలో ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
2.	LAN : HL05RAS000017641 **1. శ్రీ / శ్రీమతి వినోద్ కట్ట, 2. శ్రీ / శ్రీమతి కట్టా స్వాతి, ఇరువురి నివాసం:** డోర్ నం.3-157ఎ, కళ్యాణ మండపం దగ్గర, పెదకురపాడు, ఆం.ప్ర-522 402; **మరియు :** డోర్ నం.1-113, సర్వే నం.160, కట్టమూరు గ్రామం, సత్తెనపల్లి మండలం, గుంటూరు జిల్లా, పున్నయ్య అచ్చయ్య కళ్యాణ మండపం దగ్గర, పెదకురపాడు- 522402.	**21.02.2025** నాటికి **రూ.22,32,102/-** (రూపాయలు ఇరువై రెండు లక్షల ముప్పై రెండు వేల నూటా రెండు మాత్రమే)	గుంటూరు జిల్లా, నరసారావుపేట్ ఆర్.డి. పెదకురపాడు సబ్-రిజిస్ట్రార్, సత్తెనపల్లి మండలం, కట్టమూరు గ్రామ పంచాయతి పరిధులు, కట్టమూరు గ్రామం, డోర్ నం.160, డోర్ నం.1-113 సమీపాన 180చ.గ.ల విస్తీర్ణంలోని సైటు మరియు దాని లో నిర్మాణంలో ఉన్న ఆర్‌సిసి ధాబా గ్రౌండ్ ఫ్లోర్ 1200 చ.అ.లు & 1వ అంతస్తు 1200చ.అ.లు, మొత్తం 2400 చ.అ.లు (అసంపూర్తి) వద్దగల దానిపై ఫిక్చర్స్& ఫిటింగ్స్‌తో ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు : తూర్పు:** కంచేటి వేంకటేశ్వర్లుకు చెందిన ఇల్లు-61 అ.లు; **దక్షిణం:** రంగిశెట్టి వేంకటేశ్వర్లు & ఇతరులకు చెందిన దొడ్డి సైటు-26.6 అ.లు; **పడమర:** కల్లూర్ నరసింహం కు చెందిన సైటు 59 అ.లు; **ఉత్తరం:** సర్కార్ బాజారు 27.6 అ.లు, అన్ని ఈజిమెంట్ హక్కులతో	[illegible]	**రూ.19,00,000/-** (రూ. పందొమ్మిది లక్షలు మాత్రమే) / **రూ. 1,90,000/-** (రూ. ఒక లక్ష తొంభై వేలు మాత్రమే)	

1) పరిశీలన తేది & సమయం : (క్రసం.1 కొరకు) 15.03.2025 & క్రసం.2 కొరకు) 14.03.2025 ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.లకు ముందు.
2) కనీస బిడ్ పెంపుదల మొత్తాలు : రూ. 10,000/-
3) బిడ్/ధరావత్తు సమర్పించుటకు/పాల్గొనుట కొరకు అభ్యర్థన లేఖకు చివరి తేది: (క్రసం.1 కొరకు) 17.03.2025 & క్రసం.2 కొరకు) 15.03.2025న సా॥ 05.00 గం.లుకు ముందు.

చెల్లించు మరియు/లేదా దానిపై రియలైజేషన్ తేదీ వరకు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, వెచ్చించిన చార్జీలుతో రుణ ఒప్పందం యొక్క నియమాలలో వర్తించబడినట్లుగా తదుపరి వడ్డీతోసహా.
ఆస్తి పరిశీలనకు సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్ పత్రం పొందుట కొరకు మరియు ఏదేని ఇతర సందేహాల కొరకు, దయచేసి **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధికారులు (క్ర.సం.1 కొరకు) శ్రీ పరిమి శ్రీధర్, అతని మొబైల్ నం. **7337482233**, ఇ-మెయిల్ ఐడి: **Parimisv@chola.murugappa.com** / (క్ర.సం.2 కొరకు) శ్రీ రాజోలు సాయి కిషోర్, అతని మొబైల్ నం.: **9603972369**, ఇ-మెయిల్ ఐడి: **rajolusai@chola.murugappa.com** / శ్రీ మహ్మద్ అబ్దుల్ ఖవి మొబైల్ నం. **7305990872**తో సంప్రదిస్తూ ఉండండి. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి కి సమాచారం ఉన్నంతవరకు మరియు వారికి తెలిసినంత వరకు పై స్థిరాస్తులు/ సెక్యూర్డ్ అసెట్స్‌పై రుణభారాలు ఏవీ లేవు.

తేది : 24.02.2025 / 22.02.2025
ప్రదేశం : విజయవాడ/ గుంటూరు, ఆం.ప్ర.
సం/- అధీకృత అధికారి,
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్

- దేశంలోనే తొలి లైఫ్ సైన్సెస్ పాలసీ అమలు
- బయో ఆసియా సదస్సులో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశంలోనే మొట్టమొదటి 'లైఫ్ సైన్సెస్ పాలసీ'ని తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులోకి తేనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దేశ, విదేశాల పెట్టుబడులకు సులభతరమైన పారిశ్రామిక వాతావరణాన్ని అవలంభిస్తున్నామన్నారు. పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన, అందుకు అనుకూలమైన పాలసీ, తగిన సహకారాన్ని అందించడంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్తోందన్నారు. హైదరాబాద్ హెచ్‌ఐసిసిలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన బయో ఆసియా సదస్సు -2025ను ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సదస్సుకు ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, దేశీయ సంస్థలతో పాటు ఆ రంగంలో నిపుణులు, నిష్ణాతులు హాజరయ్యారు. ఈ వేదికగా జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డ్ 2025ను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రిసిషన్ హెల్త్ రీసెర్చ్ (ప్రిసి) సింగపూర్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ. పాట్రిక్ టాన్‌కు బహూకరించారు.

ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందన్నారు. ఈ రంగానికి సంబంధించి నగరంలో గొప్ప నిపుణులున్నారన్నారని చెప్పారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, ఎఐ సిటీ రాబోతున్నాయన్నారు. హైదరాబాద్‌ను సరికొత్త ఆవిష్కరణల కేంద్రంగా మారుస్తామన్నారు. రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ ఎకానమీగా మార్చాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఫార్మా రంగం అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంఎస్‌ఎంఇలను ప్రోత్సహిస్తోందన్నారు. ఎఐ, క్వాంటమ్, రోబోటిక్స్ సాయంతో వైద్య రంగం రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. ఇక్కడి ఎకో సిస్టమ్ అంతర్జాతీయ కంపెనీలను ఆహ్వానిస్తోందన్నారు. తమ ప్రభుత్వ విధానాలు చూసి అంతర్జాతీయ కంపెనీలు వస్తున్నాయని చెప్పారు. దేశంలోనే ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించే రాష్ట్రంగా తెలంగాణ మారిందన్నారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పనలో మిగతా రాష్ట్రాలకంటే ముందున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు వచ్చే కంపెనీల ద్వారా భవిష్యత్తులో ఐదు లక్షల ఉద్యోగాల సృష్టి జరగనుందన్నారు. "ఫార్మా, ఐటి, డిజిటల్ హెల్త్ రంగాల్లో గడిచిన 25 ఏళ్లుగా హైదరాబాద్‌ను ఒక పవర్ హౌజ్‌గా నిలబెట్టింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. బయో సైన్సెస్‌లో పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలనే దార్శనికతతో ప్రభుత్వం ముందు నుంచి పనిచేస్తోంది. జీనోమ్ వ్యాలీని ఏర్పాటు చేసుకున్నాం. హెల్త్‌కేర్ రంగం భవిష్యత్తును నిర్దేశించడంతో పాటు ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్షేత్రంగా బయో ఆసియా దేదీప్యమానంగా ఆకర్షిస్తోంది. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకోవాలని, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి దిగ్గజ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నాం." అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. "తెలంగాణ రాష్ట్రంలో తక్కువ ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికలో తెలంగాణ రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించింది. వివిధ రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. అలాగే, గడిచిన లైఫ్ సైన్సెస్ రంగంలో రూ. 40,000 కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150 పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు వినియోగించాం. ఒఆర్‌ఆర్, ఆర్‌ఆర్‌ఆర్ మధ్య ప్రాంతంలో మాన్యుఫాక్చరింగ్ హబ్, ఫార్మా క్లస్టర్ల అభివృద్ధి చేస్తున్నాం. తద్వారా ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. నెట్ జీరో సిటీ కింద అనేక లక్ష్యాలను నిర్దేశించాం. మీరంతా పెట్టుబడులకు తెలంగాణ అనువైన వేదికగా అవకాశాలను ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాం." అని సదస్సులోని ప్రతినిధులను ఉద్దేశించి సిఎం అన్నారు.

బయో ఆసియా సదస్సు -2025లో పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి

రాయదుర్గం కౌన్సిల్ మీట్‌లో రగడ

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం పురపాలక మండలిలో అధికార పాలకమండలి, వైసిపికి చెందిన వార్డు సభ్యుల మధ్య వాగ్వివాదం, వర్గ విభేదాల కారణంగా మంగళవారం నిర్వహించిన పురపాలక మండలి సాధారణ సమావేశం వాయిదా పడింది. ముందుగా సగం మంది సభ్యులతో కౌన్సిల్ సమావేశం మొదలైంది. సిబ్బంది అజెండా చదువుతుండగా సభ్యుడు బండి అజయ్‌కుమార్ జోక్యం చేసుకుని కోరం లేకుండా సమావేశాన్ని ఎలా జరుపుతారని కమిషనర్ దివాకర్‌రెడ్డిని ప్రశ్నించారు. మూడోవంతు సభ్యులు ఉంటే సమావేశం నిర్వహించవచ్చని కమిషనర్ వివరణ ఇచ్చారు. గతంలో 50శాతం వస్తేగాని సభ జరపలేదని అజయ్ తెలిపారు. కాగా బయటి వ్యక్తి కౌన్సిల్ హాలులో ప్రవేశించి వీడియోను ఎలా చిత్రీకరిస్తారని వైస్‌ఛైర్మన్ శ్రీనివాస్‌యాదవ్ ప్రశ్నించారు. ఇతర సభ్యులు కొందరు మాట్లాడుతూ రూ.50వేల డబ్బు తీసుకుని సమావేశానికి హాజరవుతున్నారా? అని ప్రశ్నించారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఛైర్‌పర్సన్ శిల్ప ప్రకటించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్‌లో ఇరువర్గాలకు చెందిన సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఛాంబర్ బయట కూడా ఘర్షణ జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. అనంతరం ఛైర్‌పర్సన్ శిల్ప మాట్లాడుతూ తమ పార్టీకి చెందిన కొందరు సభ్యులు తనపై అవిశ్వాసానికి ప్రయత్నించినట్లు చెప్పారు. అయినప్పటికీ పార్టీ అధిష్టానం మార్పే ఉద్దేశం లేదని చెప్పినట్లు తెలిపారు. దీంతో కోపోద్రిక్తులైన అసమ్మతి వర్గీయులు తనతోపాటు మహిళా సభ్యులపై అసభ్యంగా దూషించినట్లు ఆరోపించారు. వైస్‌ఛైర్మన్ వలిబాషా, శ్రీనివాస్‌యాదవ్, సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ ఛైర్‌పర్సన్, కుటుంబ సభ్యులు పురపాలక మండలిని తమ వ్యక్తిగత కుటుంబంగా భావించి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. టిడిపి సభ్యులు ప్రశాంతి, పద్మజ మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన సభ్యులే అసమ్మతిగా ఏర్పడి పురపాలక మండలి సమావేశం హుందాగా జరగాల్సి ఉండగా ఘర్షణ చోటు చేసుకోవడం విచారకరమన్నారు.

మామిడి రైతులకు రాయితీతో ఫ్రూట్ కవర్లు

- ఉద్యానశాఖ అధికారిణి శైలజ

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మామిడి రైతులకు రాయితీతో ఫ్రూట్ కవర్లు అందజేస్తున్నట్లు ఉద్యాన శాఖ అధికారిణి శైలజ తెలిపారు. ఈమేరకు మంగళవారం మండల పరిధిలోని బొమ్మలాటపల్లి గ్రామంలో మామిడిలో ఫ్రూట్ కేర్కే యాక్టివిటీ ఫుడ్ కవర్స్‌పై క్షేత్రస్థాయిలో మామిడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి పిందె దశ నుంచి నిమ్మకాయ లేదా గోలీసైజులో ఉన్నప్పుడు ఈ ఫ్రూట్ కవర్లు తొడగడం వల్ల కాయకు మంగు మచ్చలు, రంగు, మామిడి టెంక పురుగు, పండు ఈగ, వివిధ పురుగులు, తెగుళ్ల నుంచి రక్షణ పొందవచ్చన్నారు. ఈ ఫ్రూట్ కవర్లను ప్రభుత్వం 50శాతం రాయితీతో ఇస్తున్నట్లు తెలిపారు. పదెకరాల పొలంలో సాగు చేసిన మామిడి చెట్లకు 10 వేల కవర్లకు రూ.2 చొప్పున రూ.20వేలు అవుతుందన్నారు. అయితే ప్రభుత్వ రాయితీ రూ.10వే పోతే మిగతా సొమ్ము రైతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మామిడి రైతులు వెంకట్‌రెడ్డి, కుల్లారెడ్డి, కెకె అగ్రహారం మాజీ సర్పంచు గోవిందరెడ్డి, రైతు సేవా సిబ్బంది నవ్య, నదియా, అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం వద్ద పడిగాపులు

- లారీలు రాక రైతులు, ఏజెన్సీ నిర్వాహకులు గగ్గోలు

ప్రజాశక్తి రొద్దం

రైతుల నుంచి సేకరించిన కందులను తరలించడానికి మార్క్‌ఫెడ్ కంపెనీవారు లారీలను పంపించకపోవటంతో రైతులు ,కందులు కొనుగోలు నిర్వాహకులు గగ్గోలు పెడుతున్నారు. గత నాలుగు రోజులుగా ఏజెన్సీ నిర్వాహకుల వద్దనే కందులు నిల్వ ఉన్నాయి. అధికారులు లారీలు పంపించకపోవడంతో దాదాపు 7వేల క్వింటాళ్ల కంది కొనుగోలు కేంద్రం వద్దని ఉంచుకొని లారీల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి, ఆర్‌డిఒ, ఎంతమంది అధికారులు ఇక్కడ వచ్చి కంది నిల్వ ఉన్న కేంద్రాన్ని పరిశీలించారు. అయినా కూడా ఒక లారీ కూడా పంపించకపోవడంతో దాదాపు నాలుగైదు రోజులుగా రైతులు, కంది కొనుగోలు కేంద్రం వద్ద రాత్రింబవులు ఎదురుచూపులు చూస్తున్నారు. అయితే మంగళవారం సాయంత్రం ఒక లారీ రావడంతో కొద్దిపాటి సమస్య తీరింది. అధికారులు స్పందించి వెంటనే లారీలు పంపించి రైతులకు సమస్యలు పరిష్కరించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

ఆళ్లగడ్డలో నకిలీ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హల్‌చల్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ :

పట్టణంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పేరుతో మంగళవారం హల్‌చల్ చేశాడు. మందుల దుకాణాల వద్దకు వెళ్లి తాను డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌నంటూ జండుబాం, ఇతర మందులు తీసుకున్నారు. ఇతని వాలకంపై అనుమానం వచ్చిన మందుల దుకాణాల యజమానులు పోలీసుల దష్టికి తీసుకువెళ్లారు. విషయం తెలుసుకుని నకిలీ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పరారయ్యాడు . మందుల దుకాణాల యజమానులు ఫోటోతో సహా ఆళ్లగడ్డ అర్బన్ పోలీస్ స్టేషన్‌లో వివరాలు అందించారు. పరారీ అయిన వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఆళ్లగడ్డ పట్టణంలో నకిలీ డ్రగ్ ఇన్ స్పెక్టర్ హల్ చల్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎవరైనా అధికారులమని, డ్రగ్ ఇన్ స్పెక్టర్‌లమని వస్తే ఆధారాలు అడగాలని పోలీసులు సూచిస్తున్నారు. అనుమానం వస్తే ఆ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారుల ద్వారా వివరాలు తెలుసుకోవాలని సూచిస్తున్నారు. నకిలీలను నమ్మి మోసపోవద్దని పోలీసులు వ్యాపారులను హెచ్చరిస్తున్నారు.

మామిడి రైతును వెంటాడుతోన్న కష్టాలు

- తగ్గిన పూత
- నిలబడని పిందె
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి)

చిత్తూరు జిల్లాలో 1,50,000 హెక్టార్లలో మామిడి పంట విస్తరించి ఉంది. గత రెండు సంవత్సరాలుగా పంట దిగుబడి తగ్గడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈసారైనా దిగుబడులు బాగా వచ్చి ధర కూడా ఆశించిన రీతిలో ఉంటే ఎంతో కొంత లాభపడదామని మామిటి రైతులు ఎన్నో కలలు కంటున్నారు. అయితే వాతావరణ మార్పులు కారణంగా ఒకే మామిడి తోపులో మూడు రకాలుగా కొన్ని చెట్లల్లో లేత పూత, మరికొన్నింటి అసలు పూతే లేదు.. ఫిబ్రవరి నెల చివరికి వచ్చినా ఇప్పటివరకు పిందె నిలవకుండా ఉండడం రైతులను మరింత ఆందోళన గురి చేస్తుంది. ఇప్పటికే జిల్లాలో ఎండలు అధికంగా ఉండడంతో ఎండ తీవ్రత అధికమయ్యేకొద్దీ మామిడి పిందెలు ఎంతవరకు నిలుస్తాయో అని ఆందోళన ఉంది. ప్రస్తుతం మామిడి చెట్లలో పూత ఎక్కువగా ఉన్నా వేసవికి మామిడి పిందెలు రాలిపోతాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. గత మూడు సంవత్సరాలుగా దిగుబడి తక్కువైనా రేట్లు మాత్రం అంతంత మాత్రమే. ఒకవేళ కోతకు వచ్చిన పంటను మార్కెట్‌కు తీసుకెళ్తే దళారుల దోపిడీ అధికంగా ఉంది. వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి రైతుల నుంచి మామిడికాయలు తక్కువ ధరకు తీసుకుంటున్నారు. ఈ సంవత్సరం గాని ఇలాగే కొనసాగితే గిట్టుబాటు ధర లేకుండా మావిడి రైతులు తీవ్రనష్టం చవిచూడాల్సి వస్తుంది. పంటలు పండించడంలో రైతులు అతివష్టి అనావష్టితో ఇబ్బందులు పడుతూ ఉన్న ఉద్యాన పంటైనా రైతులకు ఆసరాగా నిలుస్తాయని ఆశిచారు. అయితే ఈసారి మామిడి పంట ఆశించిన మేర కాపు వస్తుందా.. కాపు వచ్చినా.. పంటకు గిట్టుబాటు రేటు వస్తుందో లేదో అని రైతులు ఆశనిరాశలతో ఎదురు చూస్తున్నారు.

నష్టం 100 కోట్లపై మాటే....

గత సంవత్సరం రష్యా ఉక్రెయిన్ యుద్ధం కారణంగా చిత్తూరు జిల్లాల నుండి మామిడి పల్ప్ ఎగుమతి కాకపోవడంతో జిల్లాలోని అన్ని మామిడి గుజ్జు పరిశ్రమల్లో టన్నుల కొద్దీ పల్ప్ నిల్వ ఉంది. దీంతో ఈసారి మామిడి గుజ్జు పరిశ్రమలు రైతుల వద్ద నుండి మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తారో లేదో అని రైతులు వాపోతున్నారు. మామిడి పల్ప్ ఈసారి కూడా విదేశాలకు ఎగుమతి లేకపోతే గిట్టుబాటు ధర మామిడి రైతులకు ప్రశ్నార్థకంగా మారనుంది.

మామిడికి విదేశాల్లో సైతం మంచి గిరాకీ ఉంది. ఉత్తర భారతదేశంలో పలు రాష్ట్రాల్లో ఇక్కడినుండి మామిడ కాయలు ఎగుమతి అవుతాయి. సాధారణంగా ఎకరా మామిడి తోటలో ఆరు నుండి ఐదు టన్నులకు దిగుబడి వస్తుంది. అందులో ఈసారి 25 శాతం కూడా ఉండకపోవచ్చు అనే రైతులు అంటున్నారు. గతేడాది జిల్లాలో మామిడి పంట చాలా వరకు దెబ్బతింది. ఈసారి వాతావరణ మార్పులు మామిడి పండుపై తీవ్ర ప్రభావం చూపనుంది. జనవరి నుండి పొగమంచు విపరీతంగా ఉంది. దీంతో పూతకు వచ్చిన మామిడి చెట్లలో పూత రాలిపోతుంది. విపరీతమైన బంకా తేనె మంచు పురుగులు దారాల పురుగులను అరికట్టేందుకు రైతులు మందులు పిచికారి చేశారు. ప్రతి సంవత్సరం పూత రాకముందు ఒకసారి పూత వచ్చిన తర్వాత ఒకసారి పిచికారి చేసేవారు. అయితే ఈసారి తెగులు నివారణ కోసం మూడు నుంచి నాలుగు సార్లు పిచికారి చేయాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

పేదలే లక్ష్యంగా దా'రుణం'

- గృహ రుణాల పేరుతో మోసం
- మంజూరు చేసిన రుణం రూ.3.17 లక్షలు
- ఖాతాలో జమ చేసింది రూ.2 లక్షలే..!

ప్రజాశక్తి-హిందూపురం

పేదలపై ప్రయివేటు కార్పొరేట్ ఫైనాన్స్ దా'రుణం' ఆగడం లేదు. కష్టంలో ఉన్న వారికి రుణాలు ఇస్తున్నట్లు నటించి నిబంధనల మాటును వారి రక్తాన్ని జలగల్లా పీల్చేస్తున్నారు. హిందూపురం ప్రాంతంలో వందలాది మంది ఇలా ఓ ప్రయివేటు ఫైనాన్స్‌లో డబ్బులు తీసుకుని ఏళ్ల తరబడి కంతులు చెల్లిస్తున్నా రుణ విముక్తి కాక వడ్డీ కూపంలో కూరుకుపోయారు. హిందూపురం కేంద్రంగా ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ఇంటి పత్రాలను తనాఖా పెట్టుకుని రుణాలను ఇస్తుంది. ఇచ్చిన రుణాలకు వాయిదాల పద్ధతుల్లో వడ్డీతో కలిపి కంతులను తీసుకుంటుంది. ఇంత వరకు బాగానే ఉన్నా రుణం మంజూరులో లెక్కలేనన్ని నిబంధనలతో జనం నెత్తిన టోపీ పెడుతున్నారు. పేదలు తీసుకున్న రుణం మొత్తం వడ్డీలకే సరిపోతుండడంతో ఏళ్లు గడుస్తున్నా అసలు తీరే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో బాధితులు నిత్యం ఆ ఫైనాన్స్ సంస్థ వద్దకొచ్చి వారి గోడును వెల్లబోసుకుంటున్నారు. ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ సంస్థ పేదలను లక్ష్యంగా చేసుకుని వారి అవసరాలను ఆసరాగా చేసుకుని ఇంటి పత్రాలను తనఖా పెట్టుకుని రూ.2లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రుణం మంజూరు చేస్తున్నట్లు ఆశ పెడుతున్నారు. తీసుకున్న రుణాలకు సంబంధించి ప్రతినెలా సిబ్బంది చెప్పిన విధంగానే నెలవారి కంతులను చెల్లిస్తున్నారు. రుణం పొందిన పేదలు చెల్లిస్తున్న నెలవారి కంతులు ఫైనాన్స్ సంస్థ వడ్డీలకు వడ్డీ వేసి వారు కడుతున్న కంతులను ఇచ్చిన రుణానికి వడ్డీ రూపంలోనే జమ చేసుకుంటున్నారు. చెల్లించే కంతులను వడ్డీ కింద ఫైనాన్స్ సంస్థ జమ చేసుకుంటే, తీసుకున్న రుణాలు ఎప్పుడు తీరుతాయని పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్ స్పందించాలి

ప్రయివేటు సంస్థలు ఇచ్చిన రుణాలు, కంతుల చెల్లింపు విధానంపై కలెక్టర్ స్పందించి ప్రత్యేక అధికారులతో విచారణ చేయిస్తే ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్‌లో రుణాలు తీసుకుని, నేటికీ వడ్డీలు చెల్లిస్తున్న వివరాలు బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు బాధితులు చెబుతున్నారు. ఈ ఫైనాన్స్ రుణ మంజూరుపై సమగ్ర విచారణ జరిపి పేదలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులూ కోరుతున్నారు.

21 నెలలు కంతులు కట్టినా వడ్డీకే సరి..!

చిలమత్తూరు మండలం టేకులోడు గ్రామానికి చెందిన సరోజమ్మ తనకున్న స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకుని తన సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలనుకుంది. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఈమెకు ఇళ్లు మంజూరు కాలేదు. సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు హిందూపురం పట్టణంలో ఉన్న ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్‌ను సంప్రదించింది. తన స్థలానికి సంబంధించిన పత్రాలను చూపించి, 2022 సంవత్సరం ఆగస్టులో రుణంకు దరఖాస్తు చేసుకుంది. సంస్థ ప్రతినిధులు అన్ని పత్రాలనూ పరిశీలించిన అనంతరం ఆమెకు రూ.3,17,844 మంజూరు చేసింది. ఇందులో ఫైనాన్స్ సంస్థ ఫీజులు పోగా మిగిలిన రూ.2,89,630 సంస్థ మంజూరు చేసింది. మంజూరు చేసిన నగదులో తొలివిడత ఆగస్టు 27వ తేదీన సరోజమ్మ ఖాతాకు రూ.1,00,681 జమ చేసింది. రెండవ విడత 2023వ సంవత్సరం జూన్ నెలలో రూ.1లక్షను ఫైనాన్స్ సంస్థ జమ చేసింది. మిగిలిన డబ్బులను ఇంతవరకు ఫైనాన్స్ సంస్థ సరోజమ్మ ఖాతాకు జమ చేయలేదు. రుణ మంజూరు సమయంలో ఇంటి నిర్మాణం పూర్తి అయిన తర్వాతే ఫైనాన్స్‌కు చెల్లించాల్సిన నెల వారి కంతులు చెల్లించాలని సిబ్బంది తెలిపారు. నెల వారి కంతులు రూపంలో నెలకు ఆమె రూ.3,812 సంస్థకు చెల్లిస్తోంది. ఇలా ఇప్పటికి 21 నెలలకు ఫైనాన్స్ సంస్థకు రూ.80 వేలు చెల్లించింది. ఈ చెల్లించిన మొత్తం వడ్డీకే సరిపోయిందని, అసలు ఇంకా రూ. 3.17 లక్షలు చెల్లించాల్సి ఉందని ఫైనాన్స్ సిబ్బంది తెలపడంతో సరోజమ్మ ఏమి చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో పడింది. ఇదే విషయంపై ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ కార్యాలయానికి వచ్చి తన ఆవేదనను కన్నీరు కార్చుకుంటూ కార్యాలయంలో ఉన్న సిబ్బంది ముందు పోయింది.

రుణం ఇవ్వకుండానే ఇచ్చినట్లు మోసం

సోమందేపల్లి చెందిన మహబూబ్ కూతురికి వివాహం నిశ్చయం అయ్యింది. డబ్బులు తక్కువగా ఉండడంతో తన ఇంటిని తాకట్టు పెట్టి డబ్బులు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో హిందూపురంలోని ఐఎఫ్ఎల్ ఫైనాన్స్‌లో ఇంటిని తాకట్టు పెట్టి రుణం పొందేందుకు అక్కడి సిబ్బందిని సంప్రదించాడు. ఇంటి పత్రాలను చూసిన సిబ్బంది అగ్రిమెంట్ చేయడానికి రూ.3 వేలు చెల్లించాలని, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మార్టిగేజ్ చేయించాలని సూచించారు. దానికి అతను రూ.6 వేలు ఖర్చు చేసుకున్నాడు. అనంతరం పరిశీలనకు వచ్చిన ఫైనాన్స్ సంస్థ ప్రతినిధి రూ.2500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ డబ్బునూ అతను ఇచ్చాడు. అన్నీ పూర్తయిన తర్వాత మాబుసాబ్‌కు రూ.3.18లక్షలు మంజూరు అయినట్లు, లోన్ ప్రాసెసింగ్ ఫీజు పట్టుకుని మిగిలిన రూ 2.90 లక్షలు ఖాతాకు జమ అయినట్లు సెల్ ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. మెసేజ్ అయితే వచ్చిందిగానీ ఇప్పటి వరకు డబ్బులు మాబూసాబ్ ఖాతాకు జమ కాలేదు. డబ్బులు జమ కాకపోయినప్పటికీ మొదటి నెల వాయిదా కంతును చెల్లించాలని సంస్థ నుంచి ఫోన్లు వచ్చాయి. కంగుతిన్న అతను పట్టణంలో ఉన్న ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ కార్యాలయంకు వచ్చి తన ఆవేదనను సిబ్బంది ముందు వ్యక్తం చేశారు.

కార్యాలయంలో తన రుణానికి సంబంధించి పరిశీలన చేస్తే పత్రాలు సరిగా లేకపోవడంతో రుణం మంజూరు కాలేదని సిబ్బంది చెప్పారు. రిజిస్టర్ పత్రాలు లేని కారణంగా రుణం మంజూరు కాదని వారు పేర్కొన్నారు. రుణం ఇవ్వక పోవడంతో తన ఇంటికి సంబంధించిన పత్రాలను ఇవ్వాలని సిబ్బందిని ఆయన అడిగాడు. రూ.1300 చెల్లించి, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మార్టిగేజ్‌ను రద్దు చేసుకుని వచ్చి దానికి సంబందించిన పత్రాలను ఇచ్చిన వారం తర్వాత ఇస్తామని అక్కడి సిబ్బంది చెప్పారు. రుణం ఇవ్వకుండానే ఇచ్చినట్లు రికార్డులు సృష్టించి, ఇప్పుడు రద్దు చేయాలని చెప్తే ఎందుకు చేయరని ఆయన సిబ్బందితో వాదించారు. రుణం మంజూరు కాకపోయినప్పటికీ దాదాపు రూ.15 వేలకు పైగా ఖర్చుపెట్టుకున్నానని, ఇప్పుడు మళ్లీ రద్దు చేయడానికి రూ.5వేలు ఖర్చు అవుతుందన్నారు. తన వద్ద డబ్బు లేదని సిబ్బంది ముందు కన్నీరు కార్చినప్పటికీ, ఫైనాన్స్ సిబ్బంది నిబంధనల పేరుతో అతన్ని బయటకు పంపారు.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
TATA
రిజిస్టర్డు ఆఫీసు: 11వ అంతస్తు, టవర్-ఏ, పెనిసులా బిజినెస్ పార్క్, గణపత్‌రావ్ కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013. సిఐఎన్ నం. U67190MH2008PLC187552. Contact No. (022) 61827414, (022) 61827375

సాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ విధంగా తేది నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలను సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీత, మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత, ప్రత్యేకించి ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని భౌతికంగా స్వాధీనంచేసుకున్నారు. ప్రత్యేకించి, రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు డిమాండ్ నోటీసు తేది నుండి దిగువ పేర్కొన్న మొత్తాలు తోపాటు దానిపై వడ్డీ & పెనల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటితోసహా చెల్లించుటకులోబడి ఉంటుంది. సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర. సం.	రుణ ఖాతా నం.	బాధ్యులు/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధుల పేరు	మొత్తాలు & డిమాండ్ నోటీసు తేది	భౌతిక స్వాధీనం తేది
1.	9790044	శ్రీ డి. శేఖర్ (రుణగ్రహీత) & కవిత దాస (సహ-రుణగ్రహీత)	11.08.2023 నాటికి మొత్తాలు రూ.36,91,304/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల తొంబై ఒక వేల మూడు వందల నాలుగు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది 12.08.2023	22 ఫిబ్రవరి, 2025.

సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తిల వివరణ: రిజిస్టర్డు సేల్ డీడ్ నం. 162/2017 ఆధారంగా, శ్రీ డి. శేఖర్ పేరున ఉన్న కృష్ణా జిల్లా, కంచికచెర్ల సబ్-రిజిస్ట్రీ, పరిటాల గ్రామం& గ్రామపంచాయతి వద్దగల ఆర్.ఎస్.నం.18(పి), ప్లాట్ నం.5, సిఆర్‌డిఎ ఎల్.పి.నం.122/2015 లో 1710 స్లాట్ ఏరియాలో 148.85చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: తూర్పు: 40అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.4, పడమర: రావూరి మల్లికార్జున రావు & కళ్యానం వెంకట నరసయ్య ల్యాండ్స్, ఉత్తరం: ప్లాట్ నం.6.

తేది: 26.02.2025,
ప్రదేశం: విజయవాడ.
సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున.

కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలి

- జలసాధన సమితి డిమాండ్

ప్రజాశక్తి-హిందూపురం

విభజన చట్టంలో కృష్ణానది యాజమాన్య బోర్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని పేర్కొనడం జరిగిందని, అందుకు అనుగుణంగా కర్నూలులో ఏర్పాటు చేయాలని జలసాధన సమితి నేతలు డిమాండ్ చేశారు. కృష్ణానది యాజమాన్య బోర్డు కర్నూలులో ఏర్పాటు చేయాలని, హంద్రీనీవా కాలువ లైనింగ్ రద్దుచేసి వెడల్పు చేయాలని, రాయలసీమ ప్రాజెక్టులకు ప్రత్యేక బడ్జెట్ విడుదల చేయాలని, మడచ్చురా బ్రాంచ్ కాలువ వెడల్పు చేయాలన్న డిమాండ్లతో జలసాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జలసాధన సమితి నేతలు, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు రామ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, హిందూపురం డివిజన్ అధ్యక్షులు ధనాపురం వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ, కృష్ణానది బోర్డును విజయవాడకు తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయం వల్ల రాయలసీమ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అతి తక్కువ వర్షపాతం, అతి తక్కువ నదీజలాలు పారే రాయలసీమలో కష్ణానది బోర్డు ఏర్పాటు చేయకుండా, వర్షపాతం ఎక్కువ ఉండి అధికశాతం కృష్ణాజలాలు అందే ప్రాంతంలో, ప్రకాశం బ్యారేజ్ నుండి ఏటా వందల టిఎంసీలు సముద్రం పాలయ్యే విజయవాడలో ఏర్పాటు చేయడం అన్యాయమని తెలిపారు. కరువు ప్రాంతమైన రాయలసీమలోని కర్నూలులో కృష్ణానది బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలో ఆరు లక్షల ఎకరాలకు నీరు అందించాల్సి వుండగా కేవలం 150-200 చెరువులకు అరకొరగా నింపుతున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో మల్యాల నుండి జీడిపల్లి వరకు 3850 క్యూసెక్కుల కాలువ వెడల్పు చేయటానికి, జీడిపల్లి నుండి క్రిందకు కాలువ వెడల్పు చేయకుండా కాలువ లైనింగు చేయటానికి ప్రభుత్వం 404-405 జీఓలను విడుదల చేయటం అన్యాయమన్నారు. సంబంధిత జీఓలను రద్దు చేసి మల్యాల నుండి జీడిపల్లి వరకు హంద్రీనీవా కాలువను 10వేల క్యూసెక్కులకు, జీడిపల్లి నుండి క్రిందకు 6వేల క్యూసెక్కులకు కాలువ వెడల్పు చేయాలని, పిల్ల కాలువలు ఏర్పాటు చేసి ఉమ్మడి అనంతపురం జిల్లాలో 3,45,000 ఎకరాలకు, రాయలసీమలో 6 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరివ్వాలని కోరారు. వచ్చే రెండేళ్లలో రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి చేయటానికి 30వేల కోట్ల రూపాయలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డిప్యూటీ తహాశీల్దార్ మైనుద్దీన్ కు వినతిపత్రం అందజేశారు.

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి- విజయనగరం కోట

పెదమానాపురం పోలీసు స్టేషనులో 2023 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో దత్తిరాజేరు మండలం పెదమానాపురం గ్రామానికి చెందిన మారోజు వెంకటేష్ (25)కు పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కె.నాగమణి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పారు. పెదమానాపురం గ్రామానికి చెందిన ఒక బాలిక గజపతినగరంలో ఒక ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతూ బస్ పాస్ కోసం 2023 జూన్ 29న విజయనగరం వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఆమె తల్లి ఫిర్యాదు మేరకు పెదమానాపురం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలిక ఆచూకీ గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి విచారణ చేశారు. పెదమానాపురం గ్రామానికి చెందిన మారోజు వెంకటేష్ గజపతినగరంలో ఒక ప్రైవేట్ కళాశాలలో టీచరుగా పనిచేస్తూ పెదమానాపురం గ్రామంలో ట్యూషన్ చెప్పేవారు. స్కూలులో చదువుతున్న సమయంలో ఆయన వద్దకు ట్యూషన్ కోసం వెళ్లిన ఆ బాలికతో పరిచయం ఏర్పరుచుకున్నారు. ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించి వేరే ప్రాంతానికి తీసుకెళ్లి అద్దె ఇంట్లో ఉంచినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ కేసును అప్పటి డిఎస్‌పి పి.శ్రీనివాసరావు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. కోర్టులో అభియోగపత్రాలు దాఖలు చేశారు. బాలికను అపహరించి అత్యాచారానికి పాల్పడినట్లు నేరం రుజువు కావడంతో నిందితుడికి 20 ఏళ్ల జైలు, రూ.4 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారని ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031.
టెలీ : +91 44 4564 4000 ఫ్యాక్స్ : +91 44 4564 4022.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభందనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఏ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తంను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదీలలో ఆమోదించబడతాయి.

క్ర సం.	లోను అకౌంట్ నెం.	లోను రకం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1	79447790	హోమ్ లోన్	1. యాసం నాగరాజు, 2. యాసం కనకదుర్గ	12.02.2025	INR 25,99,082.62/-

ఆస్తి చిరునామా : ఆంధ్రప్రదేశ్-520015, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, డిఓ, విజయవాడ, రాజీవ్ నగర్ కాలనీ, పాయకాపురం, న్యూ రాజీవ్ నగర్ యొక్క ఆర్ఎస్ నం. 34పి, 35, 38 లో ప్లాట్ నం.2457 లోని వార్డు నం.58 లో కొత్త మూల్యాంకనం నం.1073079393, మూల్యాంకన ఒనం.168262, పాత మూల్యాంకనం నం.43178/2458 మరియు మూల్యాంకనం నం.1073079393, పాత మూల్యాంకనం నం.43178/2457 ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ విస్తీర్ణం 80 చ.గ.లు. లేదా 66.89 చ.మీ.లు. తో 720.0 చ.అ.లు. ఆర్‌సిసి భవనం బేరింగ్ డో.నం.77-287-10, 77-150-19 మరియు హద్దులు : తూర్పు : ప్రైవేట్ సైట్, పడమర : రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నం.2456 లో ఆస్తి, దక్షిణం : ప్లాట్ నం.2459 లో ఆస్తి.

మీకు తెలియజేయవలసినది ఏమనగా ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) కు బకాయిలను చెల్లిచవలసిందిగా మరియు టేబుల్ లో చూపించిన దాని ప్రకారం కాంట్రాక్టువల్ రేటు ప్రకారం దాని యొక్క తేదీలతో పాటుగా ఇతర ఖర్చులు, చార్జీలు మరియు ఇతరమైనవి ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోగా చెల్లించవలెను., ఒకవేళ మీరు గనుక చెల్లించడంలో విఫలమైతే, దిగువసంతకాదారు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 14 మరియు సెక్షన్ 13(4) ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) బ్యాంకు వారు వారి యొక్క ప్రక్రియ మొదలుపెడతారు. కనుక మీరు సెక్షన్ 13(13) ప్రకారం మీరు మీ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అమ్మడం/లీసు కు ఇవ్వడం గానీ లేదా ఇతర పనులు చేయడానికి మీకు అనుమతి లేదు.

సం/- అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)

తేది : 26.02.2025
ప్రదేశం : విజయవాడ, ఆంధ్రప్రదేశ్

మతతత్వ బిజెపిని, అవినీతికర తృణమూల్‌ను ఓడిద్దాం

సిపిఎం సమన్వయకర్త ప్రకాశ్ కరత్ పిలుపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రంలో అధికారంలో ఉంటూ కార్పొరేట్, మతతత్వ విధానాలతో ప్రజల మధ్య చీలికలు తీసుకొస్తున్న బిజెపిని, పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వ యంత్రాంగాన్ని అవినీతిమయం చేసిన తృణమూల్ కాంగ్రెస్‌ను ఓడించితీరాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, సమన్వయకర్త ప్రకాశ్ కరత్ పిలుపునిచ్చారు. సిపిఎం పశ్చిమ బెంగాల్ 27వ రాష్ట్ర మహాసభ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా దంకుని ఫుట్‌బాల్ మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో కరత్ ప్రసంగించారు. మతతత్వ, అవినీతికర విధానాలకు వ్యతిరేకంగా ప్రజా మద్దతుతో విస్తృత పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వామపక్షాలు ప్రతిపాదిస్తున్న ప్రజా అనుకూల ప్రత్యామ్నాయ విధానాల వైపు ప్రజలు చూస్తున్నారని, ఇక్కడ విచ్చేసిన అశేష ప్రజానీకమే అందుకు నిదర్శనమని ఆయన తెలిపారు. బెంగాల్‌లో తృణమూల్ సర్కార్ దాడులను ప్రతిఘటిస్తూ, బిజెపి మతతత్వ వ్యూహాలను తిప్పికొడుతూ పార్టీ కార్యకర్తలు ధీరోచిత పోరాటం చేస్తున్నారని ఆయన అభినందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ కార్యకర్తలు అనునిత్యం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి మతతత్వ విధానాలకు, తృణమూల్ కాంగ్రెస్ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతోందన్నారు. దేశ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి కుట్రలు పన్నుతోందని, మతతత్వ శక్తుల నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు లౌకిక శక్తులతో కలిసి దేశవ్యాప్తంగా పోరాటాలు చేస్తున్నామని కరత్ తెలిపారు. బెంగాల్ అధికారంలో ఉన్న మమత బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిమయమైందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధిపత్య ధోరణుల కారణంగా బెంగాల్‌లో గ్రామీణ ఉపాధి హామీ పథకం సరిగ్గా అమల్జేయడం లేదన్నారు. 100 రోజుల పని దక్కడం లేదన్నారు. అటు కేంద్రంలోని బిజెపి, ఇటు రాష్ట్రంలోని మమత సర్కార్ కలిసికట్టుగా గ్రామీణ పేదలకు ఉపాధి దక్కనీయకుండా ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని, వారిపై దాడులు నిత్యకృత్యంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. మమత సర్కార్ గూండా రాజ్‌కు వ్యతిరేకంగా సిపిఎం మాత్రమే పోరాడుతోందని తెలిపారు. తొలుత వామపక్ష కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడిన తృణమూల్ సర్కార్ ఇప్పుడు ప్రజలపైనా అదే రీతిలో దాడులకు తెగబడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వామపక్షాలు అధికారంలో ఉన్నప్పుడు మతతత్వ శక్తుల ఆచూకీ ఉండేది కాదని, ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్ నిర్లక్ష్యం కారణంగా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ శక్తులు పడగ విప్పుతున్నాయని తెలిపారు.

ప్రతిరోజు ఒక పోరాటమే: ఎండి సలీం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎండి సలీం మాట్లాడుతూ రాష్ట్రంలో వామపక్షాలు తుడుచుకుపెట్టుకొని పోయాయంటూ తప్పుడు కథనాలు అల్లుతున్న ఒక గ్రూపు మీడియాకు ఇక్కడ ఈ బహిరంగ సభకు తరలివచ్చిన ప్రజానీకమే సమాధానమని పేర్కొన్నారు. పార్టీ ప్రజల్లో వేళ్లూనుకునేవుందని అని చెప్పడానికి ఈ ర్యాలీ సంకేతమన్నారు. ఎర్ర జెండా అమరవీరుల రక్తంతో రూపొందిందని, కార్మికులు, కర్షకులు, మహిళలు, దళితులు, గిరిజనలు, విద్యార్థులు, యుజనులు, మైనారిటీలు, ఇలా ప్రతి ఒక్కరి కోసం పోరాడుతూ ఆ పోరాటాల కాంతిపుంజంగా సిపిఎం ఆవిర్భవించిందని ఆయన గుర్తు చేశారు. అవినీతిలో మునిగిన తృణమూల్ కాంగ్రెస్..మతతత్వ బిజెపితో కలిసి సిపిఎంను ప్రజలకు దూరం చేయాలని కుట్రలు పన్నుతోందని, కానీ వారి కల ఏనాటికీ నెరవేరబోదని ఆయన అన్నారు. ప్రజల తరపున నిత్యం పోరాడుతూ పార్టీని బలోపేతం చేయడంతో పాటు రాష్ట్రంలో వామపక్షాలన్నీ కలిసికట్టుగా ఈ మతతత్వ, అవినీతికర శక్తులను ఎదుర్కోవాలని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభలో సిపిఎం నేతలు డెబ్లినా హెంబ్రామ్, మీనాక్షి ముఖర్జీ, దేబబ్రతా ఘోష్ తదితరులు ప్రసంగించారు.

రాష్ట్ర కార్యదర్శిగా మహ్మద్ సలీం

నాలుగు రోజుల పాటు నిర్వహించిన మహాసభ మంగళవారం ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 521 మంది ప్రతినిధులు, పరిశీలకులు మహాసభకు హాజరయ్యారు. వీరిలో 428 మంది పురుషులు, 93 మంది మహిళలు ఉన్నారు. రాజకీయ, నిర్మాణ నివేదికను రాష్ట్ర కార్యదర్శి ఎండి సలీం ప్రవేశపెట్టారు. దీనిపై ప్రతినిధులు చర్చించి, ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం రాష్ట్ర నూతన కమిటీని మహాసభ ఎన్నుకుంది. 80 మందితో రాష్ట్ర కమిటీ ఎన్నిక కాగా, రాష్ట్ర కార్యదర్శిగా మహ్మద్ సలీం తిరిగి ఎన్నికయ్యారు. ఈ మహాసభలో ప్రకాశ్ కరత్‌తో పాటు పొలిట్‌బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్, బృందాకరత్, సూర్యకాంత మిశ్రా, ఎంఎ బేబి, తపన్ సేన్, అశోక్ ధావలే, నీలోత్పల్ బసు, రామచంద్ర డోమ్, సీనియర్ నేతలు బిమన్ బసు, హన్నన్ మొల్లా తదితరులు పాల్గొన్నారు.

సజ్జన్‌కుమార్‌కు జీవిత ఖైదు

న్యూఢిల్లీ : సిక్కు వ్యతిరేక అల్లర్లకు చెందిన ఒక హత్య కేసులో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి సజ్జన్ కుమార్ (80)కు ఢిల్లీలోని కోర్టు మంగళవారం జీవిత ఖైదు విధించింది. 1984లో ఈ నేరం జరిగిన 40 ఏళ్ల తరువాత కోర్టు ఈ తీర్పు వెల్లడించింది. అలాగే ఈ అల్లర్లకు చెందిన మరో కేసులో సజ్జన్ కుమార్ ప్రస్తుతం జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. సిక్కు వ్యతిరేక అల్లర్లలో భాగంగా ఢిల్లీలోని రాజ్‌నగర్‌లో ఎస్ జస్వంత్ సింగ్, అతని కుమారుడు తరుణ్‌దీప్ సింగ్‌ను హత్య చేసిన కేసులో మంగళవారం తీర్పు వెల్లడించిన రౌస్ అవెన్యూ కోర్టు జడ్జి కావేరీ బవేజా తన తీర్పులో 'సజ్జన్‌కుమార్ నేతృత్వంలోని అల్లరి మూక తండ్రి, కుమారుడ్ని దారుణంగా హత్య చేయడమే కాకుండా, వారి ఇంటిని దగ్ధం చేశారని, వస్తువులు దొంగలించారని ఆధారాలు స్పష్టంగా ఉన్నాయి' అని పేర్కొన్నారు. ఈ నెల 12న కేసు విచారణ పూర్తి కాగా తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది.

నియోజకవర్గాల పునర్విభజనపై 5న అఖిలపక్ష సమావేశం

- తమిళనాడు సిఎం స్టాలిన్
- 8 పార్లమెంటు స్థానాలు కోల్పోయే ప్రమాదం

చెన్నై: జనాభా నియంత్రణ విధానాల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే తమిళనాడు 8 ఎంపి స్థానాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. పునర్విభజనపై చర్చించేందుకు మార్చి 5న అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఎలక్షన్ కమిషన్‌లో నమోదైన 40 రాజకీయ పార్టీలను ఆహ్వానించినట్లు చెప్పారు. మంగళవారం మంత్రివర్గ సమావేశం తరువాత స్టాలిన్ మీడియాతో మాట్లాడారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని 'దక్షిణాది రాష్ట్రాలపై వేలాడుతున్న కత్తి'గా స్టాలిన్ వ్యాఖ్యానించారు. 'జనాభాను నియంత్రించడం భారత్ ముందున్న అతిపెద్ద లక్ష్యం. ఇందులో తమిళనాడు విజయం సాధించింది. అయితే.. తక్కువ జనాభా ఉండడం వల్ల పార్లమెంట్ సీట్లు తగ్గే అవకాశం ఉంది. ఒకవేళ సీట్లు తగ్గితే.. 39 కాకుండా 31 మంది ఎంపిలు మాత్రమే ఉంటారు' అని స్టాలిన్ పేర్కొన్నారు. అలాగే అఖిలపక్ష సమావేశంలో త్రిభాష సమస్య, నీట్ అంశాలపై చర్చించనున్నట్లు స్టాలిన్ తెలిపారు. కేంద్రం చర్యలు మరో భాషా యుద్ధాన్ని రేకెత్తించేవిధంగా ఉన్నాయని, అలాంటి చర్యలను ప్రతిఘటించడానికి డిఎంకె సిద్ధంగా ఉందని తెలిపారు. మరో భాషా ఉద్యమం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

ముంబయి మెట్రో ప్రాజెక్టులకు అవినీతి చెద!

- ఫ్రెంచ్ కంపెనీ నుంచి లంచాల కోసం డిమాండ్
- ముడుపులు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టు రద్దు
- న్యాయస్థానాన్ని ఆశ్రయించిన 'సిస్ట్రా'

ముంబయి : మహారాష్ట్ర ప్రణాళికా, అభివృద్ధి సంస్థ అయిన ముంబయి మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంఎంఆర్‌డిఎ) అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని, వారు అడిగిన లంచాలు ఇవ్వలేదనే కారణంతో తమ కాంట్రాక్టును అర్ధంతరంగా రద్దు చేశారని ఫ్రెంచ్ సంస్థ సిస్ట్రా ఆరోపించింది. ముంబయి మహా నగరంలోని మెట్రో ప్రాజెక్టులకు ఈ సంస్థ కన్సల్టెన్సీ సేవలు అందిస్తుంది. కాగా మరోవైపు ఈ సంస్థకు చెందిన భారతీయ అనుబంధ సంస్థకు ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చేస్తూ ఎంఎంఆర్‌డిఎ నోటీసులు జారీ చేసింది. కాగా ఆ నోటీసులు హేతబద్ధంగా లేవని, ఏకపక్షంగా వున్నాయంటూ మంగళవారం బాంబే హైకోర్టు వాటిని కొట్టివేసింది.

ఎంఎంఆర్‌డిఎతో కలిసి మెట్రో ప్రాజెక్టులపై జనరల్ కన్సల్టెంట్‌గా సేవలు అందిస్తున్న సమయంలో తమకు ఎదురవుతున్న తీవ్రమైన వేధింపులు, సవాళ్ళ గురించి తొలుత ఎంబసీకి సిస్ట్రా ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదును ఉటంకిస్తూ ఈ అంశాన్ని కూలంకషంగా అధ్యయనం చేసి, సమస్యను పరిష్కరించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ గతేడాది నవంబరు 12న ఫ్రెంచ్ ఎంబసీ ఢిల్లీలోని మహారాష్ట్ర రెసిడెంట్ కమిషనర్ రూపిందర్ సింగ్‌కు లేఖ రాసింది. ఎంఎంఆర్‌డిఎ అధికారులు అనుచితమైన సాయాలు కోరుతున్నారని, చెల్లింపుల్లో జాప్యం చేస్తున్నారని, కాంట్రాక్టర్లకు ఆర్డర్లను పెంచాలని సంస్థపై ఒత్తిడి తెస్తున్నారని, కీలకమైన సిబ్బందికి ఆమోదాలు ఇవ్వకుండా నిలుపుచేస్తున్నారని, ఏకపక్షంగా పెనాల్టీలు విధిస్తున్నారని ఫ్రెంచి సంస్థ తన ఫిర్యాదులో పేర్కొంది

ఈ నేపథ్యంలో ఈ ఏడాది జనవరి 3 నుండి సిస్ట్రా ఎంవిఎ కన్సల్టెంగ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ సేవలను నిలుపుచేస్తూ అందుకు ఎంఎంఆర్‌డిఎ ఎలాంటి కారణాలను చూపలేదని బాంబే హైకోర్టు బెంచ్ మంగళవారం పేర్కొంది. ఎంఎంఆర్‌డిఎ తీసుకున్న చర్య ఏకపక్షంగా వుందని, హేతుబద్ధంగా లేదని బెంచ్ పేర్కొంది. కంపెనీ చెప్పేది విన్న తర్వాత తాజాగా నిర్ణయం తీసుకోవాలని ఎంఎంఆర్‌డిఎను కోరింది. ప్రధాన వేధింపులు 2023 ఆగస్టులో ప్రారంభమయ్యాయని సిస్ట్రా తన ఫిర్యాదులో పేర్కొంది. ఎంఎంఆర్‌డిఎ డిమాండ్ చేస్తోందనే సాకుతో నగదు మొత్తాలను చెల్లించాలని కొందరు సీనియర్ అధికారులు కంపెనీని కోరారని ఆ ఫిర్యాదు పేర్కొంది. అయితే తాము వాటిని ఇవ్వబోమని మర్యాదపూర్వకంగానే తెలియచేసినట్లు కంపెనీ ఇచ్చిన ఫిర్యాదు లేఖ పేర్కొంది. ముంబయి మెట్రోపాలిటన్ ప్రాంతంలోని పలు మెట్రో ప్రాజెక్టులకు సిస్ట్రా జనరల్ కన్సల్టెంట్‌గా పనిచేస్తోంది. మెట్రో లైన్లు 5, 6, 7ఎ, 9 లైన్లలోల కన్సల్టెన్సీ సేవలకు సంబంధించి పరిష్కారమైన అంశాలకు సంబంధించి కొన్ని లోపాలు వున్నాయని ఆరోపిస్తూ గతేడాది జనవరిలో చెల్లింపులు నిలిపివేస్తున్నట్లు ఎంఎంఆర్‌డిఎ నోటీసు జారీ చేసిందని ఆ ఫిర్యాదు లేఖ పేర్కొంది. తర్వాత కాంట్రాక్టర్లలో ఒకరికి కాంట్రాక్టులు పెంచాలంటూ తమపై ఒత్తిడి తెచ్చిందని తెలిపింది. వారు చెప్పినదానికి అనుగుణంగా చేయనందువల్లే తమకు చెల్లింపులు నిలిపివేసిందని తాము భావిస్తున్నట్లు ఆ లేఖ పేర్కొంది. ఇలా పేరుకుపోయిన బకాయిల మొత్తం దాదాపు రూ.30కోట్లు వుందని సిస్ట్రా తన ఫిర్యాదులో తెలిపింది. కాగా దీనిపై ఎంఎంఆర్‌డిఎ ప్రతినిధి ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

తమ కాంట్రాక్ట్‌ను రద్దు చేస్తూ నోటీసులివ్వడాన్ని కంపెనీ బాంబే హైకోర్టులో సవాలు చేసింది. తొలుత చేసుకున్న కాంట్రాక్టు 2024 నవంబరుతోనే ముగియాల్సి వుండగా, తర్వాత దాన్ని 2026 డిసెంబరు వరకు పొడిగించారు. కానీ ఈ ఏడాది జనవరి 3న ఒక్కసారిగా ఎంఎంఆర్‌డిఎ సిస్ట్రాకు నోటీసు ఇచ్చి, ఇక వారి సేవలు అవసరం లేదని పేర్కొంది. దాంతో సిస్ట్రా హైకోర్టును ఆశ్రయించింది.

గాజాలో శీతల గాలులకు ఆరుగురు చిన్నారుల మృతి

గాజా : గాజాలో శీతల గాలుల తీవ్రతకు ఆరుగురు చిన్నారులు చనిపోయారు. ఇజ్రాయిల్ అమానవీయ దాడులకు సర్వం కోల్పోయి తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న అరకొర శిబిరాల్లో బిక్కుబిక్కుమంటూ పాలస్తీనియన్లు కాలం వెళ్లదీస్తున్నారు. శిబిరాల్లో సరైన వసతులు లేక నానాయాతన పడుతున్నారు. శీతల గాలుల నుంచి రక్షించేందుకు వివిధ స్వచ్ఛంద సంస్థలు మానవతాసాయాన్ని అందించాలని ప్రయత్నించినా.. ఇజ్రాయిల్ అమానవీయంగా అడ్డుకొని సరిహద్దులను దాటనివ్వడం లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో చలి తీవ్రతకు చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. అత్యంత శీతల వాతావరణం కారణంగా గత రాత్రి నవజాత శిశువుతో సహా ఆరుగురు చిన్నారులు మృత్యువాత పడ్డారు. వీరిలో ఐదుగురు గాజాలోని రీమల్ ప్రాంతంలోని ఆస్పత్రిలో మరణించారు. ఖాన్ యూనిస్ నగరంలో ఆరవ చిన్నారి కన్నుమూసిందని వైద్యులు తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా స్వస్థలాలకు తిరిగివచ్చిన వేలాదిమంది పాలస్తీనియన్లు శిధిలమైన తమ ఇళ్ళ వద్దనే రాళ్ళ రప్పల్లో తాత్కాలికంగా వేసుకున్న శిబిరాల్లో నివసిస్తున్నారు. అయితే బలంగా వీచే గాలులు, భారీ వర్షాలతో ఆ శిబిరాలు నివాస యోగ్యంగా వుండడం లేదు. పైగా పాలస్తీనా భూభాగంలోకి శిబిరాలను, మొబైల్ ఇళ్లను రానివ్వకుండా ఇజ్రాయల్ కట్టుదిట్టం చేస్తుండడంతో పరిస్థితులు మరింత దారుణంగా తయారయ్యాయి. మరోవైపు ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో కూడా గాజాలో ఉపయోగించిన యుద్ధ ఎత్తుగడలనే ఇజ్రాయిల్ అమలు చేస్తోందని పాలస్తీనియన్లు వాపోతున్నారు. ఇజ్రాయిల్ ఆంక్షల కారణంగా గాజాలో మానవతా సంక్షోభం పెచ్చరిల్లుతోందని విమర్శిస్తున్నారు. ఇదిలావుండగా ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయిల్ దాడుల ప్రభావం పట్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తోంది. డబ్ల్యుహెచ్‌ఓ ప్రతినిధి రిక్ పీపర్‌కార్న్ విలేకర్లతో మాట్లాడుతూ వెస్ట్ బ్యాంక్‌లో ఆరోగ్య సంరక్షణ అనేది తీవ్రమైన ముప్పులో పడిందని చెప్పారు.

ఉక్రెయిన్‌కు ఇచ్చిన నిధులన్నీ రుణాలే!

- ట్రంప్ వ్యాఖ్యలు
- చేయి పట్టి ఆపి మరీ..తన మాట వినిపించిన మాక్రాన్!
- శాంతి అంటే లొంగిపోవడం కాదని వ్యాఖ్య

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సోమవారం ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ భేటీ అయ్యారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే ఉద్దేశ్యంతో ట్రంప్ రంగంలోకి దిగడం, ఉక్రెయిన్‌పై మారిన అమెరికా వైఖరి నేపథ్యంలో మాక్రాన్ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. భేటీ అనంతరం ఇరువురు కలిసి సంయుక్త పత్రికా సమావేశంలో పాల్గొన్నారు. 'రష్యాతో యుద్ధం సందర్భంగా ఉక్రెయిన్‌కు అమెరికా నుండి అటు యూరప్ దేశాల నుండి నిధులు అందాయి. అయితే యూరప్ నుండి అందిన నిధులన్నీ కేవలం రుణాల రూపంలోనే., వాటన్నింటినీ తిరిగి ఉక్రెయిన్ చెల్లించాల్సిందే' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. కానీ అమెరికాకు అలా వెనక్కి రావని అన్నారు. ట్రంప్ ఈ మాటలు అంటుండగానే మాక్రాన్ ఆయన చేయి పట్టుకుని మరీ ఆపుతూ తన వాదన వినిపించారు. 'అదేమీ లేదు, నిజానికి, మొత్తం నిధుల్లో 60శాతం మేమే ఇచ్చాం. ఇందులో రుణాలు వున్నాయి, గ్రాంట్లు, గ్యారంటీలు ఇలా పలు రూపాల్లో వున్నాయి.' అని చెప్పారు. దానిపై ట్రంప్ నవ్వుతూ, 'మీరు దాన్ని నమ్మితే, నాకేమీ సమస్య లేదు' అని వ్యాఖ్యానించారు.

శాంతి నెలకొనడమంటే లొంగిపోవడం కాదని మాక్రాన్ వ్యాఖ్యానించారు. ట్రంప్‌తో చర్చల అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌కు శాంతి పరిరక్షక బలగాలను పంపే ఆలోచనపై చర్చలు సాగుతున్నాయని, కొంత పురోగతి వుందని మాక్రాన్ చెప్పారు. అయితే ఉక్రెయిన్‌కు భద్రతాపరమైన హామీలు కల్పించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై తలో దారి!

(మొదటి పేజీ తరువాయి)

విరమణ పాటిస్తున్నట్లు అర్థమూ కాదు' అని స్పష్టం చేశారు.

సర్వసభ్య సమావేశంలో...

యుద్ధంపై ఈయూ, ఉక్రెయిన్ తీర్మానాన్ని ప్రతిపాదించగా అమెరికా, రష్యా, బెలారస్, ఉత్తర కొరియా వ్యతిరేకంగా ఓటేశాయి.అయితే తీర్మానానికి అనుకూలంగా 93 ఓట్లు, వ్యతిరేకంగా 18 ఓట్లు వచ్చాయి. భారత్, చైనా సహా 65 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయాయి. రష్యా ప్రతిపాదించిన సవరణ కూడా వీగిపోయింది. ఇక అమెరికా ప్రతిపాదించిన తీర్మానానికి యూరోపియన్ దేశాలు భారీగా సవరణలు ప్రతిపాదించాయి. ఇవన్నీ ఉక్రెయిన్‌కు అనుకూలమైనవే. అమెరికా తీర్మానాన్ని ఐరాస సమావేశం ఆమోదించిన ప్పటికీ చివరికి దానిని ట్రంప్ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. సవరణలకు 93 దేశాలు అనుకూలంగా ఓటేయగా కేవలం 8 దేశాలు మాత్రమే వ్యతిరేకించాయి. 73 దేశాలు ఓటింగుకు గైర్హాజరు అయ్యాయి.

ఓటింగుకు దూరంగా భారత్

అందరూ భావించినట్లుగానే రెండు తీర్మానాలపై జరిగిన ఓటింగుకు భారత్ దూరంగా ఉంది. రష్యాను విమర్శిస్తూ ఈయూ ప్రతిపాదించిన తీర్మానంపై జరిగిన ఓటింగులో భారత్ పాల్గొనలేదు. గత మూడు సంవత్సరాల కాలంలో భారత ప్రభుత్వం ఇంత బహిరంగంగా ఎన్నడూ తన వైఖరిని బహిర్గతం చేయలేదు. అమెరికా ప్రతిపాదించిన తీర్మానంలో కఠినమైన భాషను వాడకపోవడంతో దానికి మద్దతుగా భారత్ ఓటింగులో పాల్గొంటుందని అందరూ అనుకున్నారు. అయితే రష్యా ఆక్రమణను వ్యతిరేకిస్తూ సవరణ ప్రతిపాదించగానే భారత్ ఓటింగుకు దూరమైంది. ఐరాసలో ఉక్రెయిన్‌పై గతంలో చేసిన తీర్మానాల విషయంలో ఎలా వ్యవహరించిందో ఇప్పుడూ అదే వైఖరి తీసుకుంది. ఐరాస సమావేశంలో అమెరికా ప్రతిపాదించిన తీర్మానానికి ఫ్రాన్స్ తెచ్చిన మూడు కీలక సవరణలు ఆమోదం పొందాయి.

భద్రతా మండలిలోనూ...

ఉక్రెయిన్‌పై అమెరికా, ఈయూ మధ్య సోమవారం మధ్యాహ్నం జరిగిన ఐరాస భద్రతా మండలి సమావేశంలో మరోసారి విభేదాలు బయటపడ్డాయి. రష్యాను సమర్ధించేలా అమెరికా తీర్మానాన్ని ప్రవేశపెట్టగా దానికి ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. తీర్మానాన్ని 10 దేశాలు సమర్ధించగా యూరోపియన్ కౌన్సిల్ దేశాలైన ఫ్రాన్స్, బ్రిటన్, గ్రీస్, స్లొవేనియా, డెన్మార్క్ గైర్హాజరు అయ్యాయి. దీంతో ఉక్రెయిన్‌పై భద్రతామండలి మొట్టమొదటిసారిగా తీర్మానాన్ని ఆమోదించింది. గతంలో రెండుసార్లు ఆ ప్రయత్నం జరిగినప్పటికీ రష్యా వీటో చేసింది.

విభేదాలకు బీజం

అట్లాంటిక్ ప్రాంతంలో విభేదాలకు ఈ నెల ప్రారంభంలోనే బీజం పడింది. ట్రంప్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో చర్చించారు. యుద్ధాన్ని ఆపేందుకు చర్చలు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ పరిణామంపై యూరోపియన్ యూనియన్ దేశాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. యూరోపియన్ నేతలను పట్టించుకోకుండా ట్రంప్ ఏకపక్షంగా వ్యవహరిస్తారేమోనని అవి భావించాయి. అమెరికా రక్షణ మంత్రి హెగ్‌సేథ్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బ్రెజెల్స్, మ్యూనిచ్‌లో పర్యటన జరిపిన తర్వాత ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఏదేమైనా రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై పశ్చిమ దేశాల మధ్య నెలకొన్న విభేదాలు ఐరాస సర్వసభ్య సమావేశంలోనూ, భద్రతా మండలిలోనూ బయటపడ్డాయి. మండలిలో శాశ్వత సభ్య దేశాలైన అమెరికా, రష్యాలు యూరోపియన్ యూనియన్ మద్దతిచ్చిన తీర్మానాన్ని వ్యతిరేకించాయి. సర్వసభ్య సమావేశంలో చైనా ఓటింగుకు దూరంగా ఉండగా బ్రిటన్, ఫ్రాన్స్ ఆ తీర్మానానికి మద్దతు ఇచ్చాయి. హంగరీ మినహా మిగిలిన ఈయూ దేశాలన్నీ రెండు తీర్మానాలకూ అనుకూలంగా ఓటేశాయి. నాటో సభ్య దేశాల విషయానికి వస్తే అమెరికా, హంగరీ మాత్రమే ఈయూ కూటమితో విభేదించాయి. జీ-77లోని 134 దేశాల మధ్య కూడా ఏకాభిప్రాయం కన్పించలేదు. ఆసియా, ఆఫ్రికా దేశాల మధ్య ఈ విభేదాలు మరింత ఎక్కువగా ఉన్నాయి. దక్షిణాసియా దేశాల్లో మిశ్రమ స్పందన కన్పించింది. భారత్, పాకిస్తాన్, శ్రీలంక దేశాలు రెండు తీర్మానాల ఓటింగుకూ దూరంగానే ఉన్నాయి. నేపాల్, మాల్దీవులు, భూటాన్ దేశాలు ఈయూ తీర్మానానికి అనుకూలంగా ఓటేయగా దానికి బంగ్లాదేశ్ దూరంగా ఉండిపోయింది. కానీ ఆ తర్వాత అమెరికా తీర్మానానికి చేసిన సవరణలకు మద్దతు ఇచ్చింది.

అమెరికా వైఖరిలో మార్పు వెనుక మతలబు !

ఉక్రెయిన్‌ను రష్యాపైకి ఎగదోసిన అమెరికా ఇప్పుడు ఉన్నఫలంగా తన వైఖరిని మార్చుకోవడం వెనుక భారీ కుట్రపూరిత వ్యూహాలున్నట్లు అంతర్జాతీయ రాజకీయ పరిణామాల విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అమెరికా మాజీ అధ్యక్షులు, డెమొక్రాటిక్ నేత బైడెన్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీని ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా కీర్తించారు. రిపబ్లికన్ నేత, ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు జీ7 దేశాలను సైతం కాదని ఐరాసలో రష్యాకు అనుకూలంగా నిలబడ్డారు. అయితే గాజాలో సామాన్య పౌరులపై అమానవీయ యుద్ధ నేరాలకు పాల్పడుతున్న ఇజ్రాయిల్‌కు నాడు బైడెన్ అండదండలందించగా..నేడు ట్రంప్ మద్దతును కొనసాగిస్తున్నారు. అన్ని రకాల విదేశీ సాయాలకు చరమగీతం పాడినా..ఇజ్రాయిల్‌కు మాత్రం అమెరికా సాయాన్ని ట్రంప్ కొనసాగిస్తున్నారు. మరోవైపు ఇన్నాళ్లు రష్యా వైఖరిపై నిప్పులు చెరుగుతూ జెలెన్ స్కీని ఉసిగొల్పిన ఇదే అమెరికా ఇప్పుడు పుతిన్ ప్రభుత్వానికి మద్దతుగా నిలబడటం కేవలం నటన అని, దీని వెనుక చైనాను ఒంటరి చేయాలనే కుట్రపూరిత వ్యూహాలున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.

యుసిసిపై గుజరాత్‌లో ఆందోళన

అహ్మదాబాద్ : ఉమ్మడి పౌరస్మృతిపై (యుసిసి) చర్చించి ముసాయిదాను రూపొందించేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది. యూసీసీని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచిన విషయం తెలిసిందే. ఉన్నత స్థాయి కమిటీకి నేతృత్వం వహించేందుకు ఉత్తరాఖండ్‌లో యుసిసి బిల్లును రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి రంజనా దేశాయ్‌ని గుజరాత్ ప్రభుత్వం ఎంపిక చేసింది. నివేదికను సమర్పించేందుకు కమిటీకి 45 రోజుల సమయం ఇచ్చారు. కాగా రాష్ట్రంలో యుసిసి అమలుపై సామాజిక కార్యకర్తలు, పౌర సమాజ నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. అసలే మతపరమైన ఉద్రిక్తతలతో అట్టుడికిపోయే గుజరాత్‌లో యుసిసి అమలుతో ఘర్షణలు మరింత పెచ్చరిల్లుతాయని పలువురు సామాజిక కార్యకర్తలు, స్థానికులు, మేధావులు ఆందోళన వ్యక్తం చేశారు. భారత ప్రజాస్వామిక స్వభావాన్ని యుసిసి విచ్ఛిన్నం చేస్తుందని సామాజిక, సాంస్కృతిక కార్యకర్త హిరేన్ గాంధీ చెప్పారు. 'గుజరాత్ ఇప్పటికే పూర్తిగా ఫాసిస్టుల లేబొరేటరీగా మారిపోయింది. 1980వ దశకం నుండి ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. ముస్లింలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తున్నారు. 1980ల నుండే రాష్ట్రంలో యుసిసి మూలాలు కన్పిస్తున్నాయి. అప్పటి నుండి అది బిజెపి అజెండాలోనే ఉంది' అని ఆయన అన్నారు. యూసీసీ అమలుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను గుజరాత్‌లోని పలు మితవాద సంస్థలు ఇప్పటికే సమర్థిస్తున్నాయి. మైనారిటీలు మాత్రం తమ మతపరమైన గుర్తింపును కోల్పోతామని, హక్కులకు భంగం వాటిల్లుతుందని ఆందోళన చెందుతున్నారు.

ఉత్తరాఖండ్‌లో యుసిసి అమలులోకి వచ్చిన రెండు వారాలకే ప్రభుత్వానికి అనేక సవాళ్లు ఎదురయ్యాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా పౌరులు అందించే వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని, తృతీయ పక్షానికి అందుబాటులో ఉంచబోమని ప్రభుత్వం నచ్చచెబుతోంది. గుజరాత్‌లో ప్రజల్లో భయాందోళనలు ఇంకా ఎక్కువగానే ఉన్నాయి. చట్టాలను ఆయుధాలుగా చేసుకొని ముస్లిం సమాజాన్ని ప్రాసిక్యూట్ చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో యూసీసీ కూడా భాగమేనని పీయూసీఎల్ సభ్యుడు ప్రసాద్ చాకో విమర్శించారు. ముస్లింల ప్రాబల్యాన్ని తగ్గించే దిశగా చట్టాలను రూపొందిస్తున్నారని, విద్వేష ప్రసంగాలు, వ్యాఖ్యలతో కించపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి తరుణంలో యుసిసి అవసరం ఉన్నదా అని ప్రశ్నించారు.

ఢిల్లీ స్కూళ్లలో టీచర్ల కొరత : కాగ్

- తక్షణ నియామకాలకు సిపిఎం డిమాండ్

న్యూఢిల్లీ : ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసిడి) పాఠశాలల్లో ఉపాధ్యాయులకు తీవ్ర కొరత నెలకొంది. దీంతో విద్యార్థులకు విద్యా బోధన ప్రమాణాలు సన్నిగిల్లుతున్నాయి. 2021 కాగ్ నివేదిక ప్రకారం కొన్ని పాఠశాలల్లో 60 శాతం టీచర్ల పోస్టులు ఖాళీగా వున్నాయి. సరైన మౌలిక వసతులు లేవు, దీంతో విద్యార్థుల భవితవ్యం అనిశ్చితిలో పడుతోంది. దేశ రాజధానిలోనే ఇంతటి దుర్భర పరిస్థితులు నెలకొనడంపై సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తూర్పు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో 58 శాతం, ఉత్తర ఢిల్లీ కార్పొరేషన్‌లో కేవలం 45 శాతం టీచర్లు వున్నారు. దక్షిణ ఢిల్లీ కార్పొరేషన్‌లో అయితే పరిస్థితి మరీ ఘోరంగా వుంది. కేవలం 39 శాతం ఖాళీలే భర్తీ అయ్యాయి. విద్యార్థి-టీచర్ నిష్పత్తి ఆందోళనకర స్థాయిలో వుంది. ఇవన్నీ చూస్తే విద్యా హక్కు పట్ల ఢిల్లీ ప్రభుత్వం, మున్సిపల్ యంత్రాంగం ఎంత ఉదాసీనంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించారో స్పష్టమవుతోందని సిపిఎం పేర్కొంది.

ఇక్కడ సంక్షోభమనేది కేవలం టీచర్ల కొరత వల్లనే కాదని, విద్యా రంగం పట్ల మొత్తంగా ప్రభుత్వ ఉదాసీనత ఇందులో ప్రతిఫలిస్తోందని సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అనురాగ్ సక్సేనా విమర్శించారు. ఎంసిడి పాఠశాలల్లో చదువుకునే నిరుపేదలు, కార్మికుల పిల్లల పట్ల ఈ వివక్షను ఎంత మాత్రమూ సహించరాదన్నారు. ప్రతి ఒక్క బిడ్డకు నాణ్యత గల చదువు అందే హక్కు వుందని అన్నారు. ఎంసిడి పాఠశాలల్లో తక్షణమే టీచర్ల నియామకాన్ని చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఖాళీలను భర్తీ చేసేందుకు పారదర్శకమైన, కాలపరిమితితో కూడిన కార్యాచరణను రూపొందించాలని కోరింది. తరగతి గదులు, టాయిలెట్లు లైబ్రరీలు, డిజిటల్ సదుపాయాలతో సహా మౌలిక వసతుల కొరతను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సిపిఎం ఢిల్లీ శాఖ కోరింది. బడ్జెట్‌లో కేటాయించిన నిధులను సక్రమంగా ఖర్చు పెట్టాలని, జవాబుదారీతనం కోసం స్వతంత్ర పర్యవేక్షక కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది.

15 అడుగుల ఎత్తున బురద

- టన్నెల్‌లో పెరుగుతున్న నీటి ఊట

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎల్‌ఎల్‌బిసి సొరంగం టన్నెల్ ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మందిని సురక్షితంగా బయటకు తీసుకురావడానికి రక్షణ బృందాలు నిర్విరామంగా శ్రమిస్తున్నాయి. అందుబాటులో ఉన్న అత్యున్నత పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. సొరంగంలో అడ్డుగా ఉన్న ఇనుప సామగ్రిని గ్యాస్ కట్టర్లతో తొలగించారు. గత రెండు రోజులుగా చేస్తున్న కృషితో సొరంగంలో 11.5 కిలోమీటర్ల వరకు రక్షణ బృందాలు వెళ్లగలిగాయి. అక్కడ నుంచి 15 అడుగుల ఎత్తులో బురద కమ్మేసింది. పెద్ద మొత్తంలో వస్తున్న ఊట నీరు కూడా రక్షణ బృందాలకు ప్రధాన ఆటంకంగా మారింది. కన్వేయర్ బెల్టు మరమ్మతులు పూర్తయితేనే బురద తొలగింపు సాధ్యమవుతుంది. ఈ పనులు బుధవారం సాయంత్రానికి పూర్తయ్యే అవకాశం ఉంది. టన్నెల్‌లో 13.50 కిలోమీటరు వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్ (టిబిఎం) ఉంది. దానికి సమీపంలోనే ఎనిమిది మంది చిక్కుకుని ఉంటారని రక్షణ బృందాలు ప్రాథమికంగా నిర్ధారించాయి. మంగళవారం రాత్రి వరకు రక్షణ బృందాలు సొరంగంలో 11.5 కిలోమీటరు వరకు వెళ్లగలిగాయి. అంటే బోరింగ్ మిషన్‌కు కిలోమీటరున్నర దూరం వరకు రక్షణ బృందాలు చేరుకున్నాయి. అక్కడ 15 అడుగుల ఎత్తులో 200 మీటర్ల వరకు బురద, రాళ్లు ఉండటంతో సహాయక చర్యలు నెమ్మదించాయి. ఎయిర్ సప్లై పైప్‌లైన్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైంది. ప్రస్తుతం టన్నెల్‌లో 10 వేల ఘనపుటడుగుల (క్యూబిక్ మీటర్లు) బురద ఉందని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఎంజిఆర్ఐ బృందం ప్రాథమికంగా అంచనా వేసింది. కన్వేయర్ బెల్టు పునరుద్ధరిస్తే గంటకు 800 టన్నుల బురదను బయటికి తీయవచ్చని అధికారులు తెలిపారు. టన్నెల్ వద్ద సహాయక చర్యలను ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు మంగళవారం సమీక్షించారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అందుబాటులో ఉన్న ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోవడం లేదని భట్టి అన్నారు. పెద్ద మొత్తంలో బురద, ఉబికివస్తున్న ఊట నీరు కారణంగా సహాయక చర్యలు కష్టమవుతోందని ఆయన తెలిపారు.

కెనడా వీసా ని'బంధనాల'తో భారతీయుల ఇబ్బందులు

న్యూఢిల్లీ : అమెరికాలో వలస భారతీయుల కష్టాలు తీరక ముందే..ఇపుడు కెనడాలోనూ అవే బాధలు మనోళ్లను ఇబ్బందుల్లోకి పడేయనున్నాయి. ఇప్పటికే వలసలను నివారించేందుకు కెనడా ప్రభుత్వం చేపట్టిన తాజా చర్యల కారణంగా వేలాది మంది విదేశీ విద్యార్థులు, కార్మికులు సమస్యల వలయంలో చిక్కుకొని విలవిలలాడుతున్నారు. వీరిలో భారతీయులు కూడా ఉండడం ఆందోళన కలిగిస్తోంది. పని, నివాస పర్మిట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిపై కూడా కెనడా నిర్ణయం ప్రతికూల ప్రభావం చూపుతోంది. కెనడా ప్రభుత్వం విధించిన తాజా వీసా నిబంధనలు ఈ నెల ప్రారంభం నుండే అమలులోకి వచ్చాయి. విద్యార్థులు, కార్మికులు, వలసవాదుల వీసా హోదాను ఏ సమయంలో అయినా మార్చేసే అధికారాన్ని సరిహద్దు అధికారులకు కట్టబెడుతూ కెనడా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే ఈ గందరగోళానికి కారణమైంది.

నూతన ఇమ్మిగ్రేషన్-రెఫ్యూజీ ప్రొటెక్షన్ నిబంధనల ప్రకారం తాత్కాలిక నివాస పత్రాలను నిరాకరించే లేదా తిరస్కరించే అధికారం కెనడా సరిహద్దు సిబ్బందికి ఉంటుంది. అంటే దీనర్థం సరిహద్దు అధికారులు అలాంటి పత్రాలను రద్దు చేయవచ్చు. వీటిలో వర్క్ పర్మిట్లు, స్టూడెంట్ వీసాలు కూడా ఉన్నాయి. అయితే పర్మిట్లు, వీసాలు రద్దు చేసేందుకు కొన్ని మార్గదర్శకాలను రూపొందించారు. నూతన నిబంధనలు అనిశ్చితికి దారితీసే అవకాశం ఉన్నదని, వేలాది మందిపై ప్రభావం పడుతుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కెనడాలో నివసిస్తున్న విదేశీ విద్యార్థులు, ఉద్యోగుల్లో భారతీయుల సంఖ్యే అధికం. భారతీయ విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు, చట్టబద్ధమైన వలసవాదులకు కెనడా అనువైన ప్రదేశం. కెనడాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న భారతీయ విద్యార్థుల సంఖ్యే 4.2 లక్షలకు పైగా ఉంటుంది.

విద్యార్థి, కార్మికుడు, ఉద్యోగి లేదా వలసదారుడు...ఎవరైనా సరే తిరస్కరణకు గురైతే దేశంలో ప్రవేశించే చోటే నిలిపివేసి స్వదేశానికి పంపుతారు. ఒకవేళ పర్మిట్ రద్దయిన వ్యక్తి అప్పటికే అక్కడ నివసిస్తున్నా, చదువుకుంటున్నా నిర్దిష్ట సమయం లోగా దేశం విడిచి వెళ్లాల్సిందిగా నోటీసు ఇస్తారు. విద్యార్థులు, ఉద్యోగులే కాదు. పర్యాటకులు కూడా అధిక సంఖ్యలో కెనడా వెళుతుంటారు. వారందరికీ తాత్కాలిక పర్మిట్లు జారీ చేస్తారు. ఎంత కాలం నివసించవచ్చో నిర్దేశిస్తారు. గత సంవత్సరం తొలి ఆరు నెలల కాలంలో కెనడా 3.6 లక్షల మందికి పైగా భారతీయులకు పర్యాటక వీసాలు జారీ చేసింది. కాగా ఒకవేళ పర్మిట్లు, వీసాలు రద్దయితే అప్పటికే మదుపు చేసిన సొమ్ము గతి ఏమిటన్నది ఇంకా తెలియడం లేదు. విద్యకో, రుణానికో, తనఖాకో, అద్దె రూపంలోనో చెల్లించిన డబ్బు బూడిదలో పోసిన పన్నీరేనా అనే ఆందోళన వ్యక్తమవుతోంది.

మీ కోసం

ఒక కప్పు ఉసిరి పొడి, రెండు కప్పుల పెరుగు కలిపి రాత్రంతా నాననిచ్చి, మరుసటి రోజు తలకు పట్టించి, ఒక గంట తర్వాత కడిగేయాలి. వారానికోసారి ఇలా చేస్తుంటే తెల్లజుట్టు నల్లబడుతుంది.

జీవన సౌరభం

చేయగలిగే శక్తి ఉన్నవాడికంటే, చెయ్యాలనే కోరిక, సంకల్పం ఉన్నవాడు ఎక్కువ చెయ్యగలడు.

పుస్తక పరిమళం

ఏ అత్తరు ఇవ్వనిది
ఏ పువ్వుకు లేనిది
ఏ కొమ్మకు పూయనిది
ఏ రెమ్మకు అంటుకోనిది
అన్ని కాలాల్లోను
అన్ని రుతువుల్లోను
ప్రకృతిలో అణువణువూ
గుబాళించు పరిమళం
పుస్తక పరిమళం

అత్తర్ల పువ్వుల
గంధం సుగంధల
జీవిత కాలం
మితం పరిమితం
పుస్తక పరిమళం
శాశ్వతం సుస్థిరం
జీవితాంతం
ఆచంద్రతారార్కం
నిలిచిపోయేది
నిలిపోయేది
పుస్తక పరిమళం
ఎప్పటికీ బాధలు ఇబ్బందులు
లేనిది పుస్తక పరిమళం
పరిమళ పుస్తకం

- రాళ్లబండి సంగం నాయుడు, జరాజాపు పేట, నెల్లిమర్ల, విజయనగరం, 94909 35258.



లెక్క చేయండి

పిల్లలూ, ఇక్కడ ఉన్న బొమ్మలను అంకెలుగా గణించి సమాధానాలు ఇచ్చాం. క్లూ ఆధారంగా చివరి వరుస సమాధానం మీరు రాబట్టండి.

నేను గీసిన బొమ్మ

- హెచ్.పూజ, 4వ తరగతి, ఎంపిపి స్కూలు, చిరు మండాడ, కర్నూలు జిల్లా.

పరీక్షల వేళ .. భయమేల?

పరీక్షల కాలం వచ్చేసింది. పరీక్షలు రాయవలసిన రోజులు దగ్గర పడేకొద్దీ 'ఫెయిల్ అవుతామేమో, మార్కులు తక్కువగా వస్తాయేమో' అని విద్యార్థులు తెగ భయపడిపోతుంటారు. పరీక్షలంటే కలిగే భయాన్ని విద్యార్థుల నుంచి తొలగించాలి. అప్పుడే పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాస్తారు. భవిష్యత్తులో అనుకున్నది సాధిస్తారు. కాబట్టి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో నెగటివ్ ఫీలింగ్స్ ఫీడ్ చేయకుండా ఆత్మవిశ్వాసం కలిగే నాలుగు మాటలు మాట్లాడాలి.

విద్యార్థులను మొదట ప్రతి విషయాన్నీ సానుకూల దృక్పథంతో ఆలోచించేలా తయారుచేయాలి. విద్యార్థి తనకు తానే సలహాలు ఇచ్చుకోవాలి. పరీక్షలన్నీ పూర్తిగా అయ్యేదాక సినిమాలకు, టీవీలకు దూరంగా ఉండాలి. ఇతరుల కంటే నేను తక్కువ అనే ఆలోచన మనసులోకి రానివ్వకూడదు. ఎంత కష్టమైనా ఇష్టంగా భరించడం నేర్చుకోవాలి.

సంకల్పబలం మనలో గట్టిగా ఉన్నప్పుడే విజయం సాధించగలుగుతాం. అందుకోసం విద్యార్థులు పుస్తకాలు చదివేటప్పుడు ఏకాగ్రత కలిగే చోటు ఎంచుకోవాలి. సమయం, వాతావరణం కూడా సహకరించేవిగా ఉండాలి. మనసు పెట్టి చదవడానికి బయటి నుంచి ఎలాంటి ఆటంకాలు రాకుండా చూసుకోవాలి. ఆత్మస్థైర్యంతో చదివితే అనుకున్న దానికన్నా ఎక్కువ మార్కులు వస్తాయి.



పిల్లల మనస్తత్వాన్ని బట్టి మనస్తాపానికి గురయ్యే సందర్భాలను, పరిస్థితులను, చర్చలను వారి చుట్టూ కల్పించకూడదు. ఇతర పిల్లలతో పదేపదే పోల్చకూడదు. దానివల్ల పిల్లల్లో ఆత్మన్యూనతా భావం ఏర్పడుతుంది. ఇలా కాకుండా వాళ్లను సానుకూలంగా ప్రోత్సహించాలి.

పేపరు ఎలా ఉంటుందో భయపడొద్దు. ఏవరేజ్ స్టూడెంటును దృష్టిలో ఉంచుకుని ప్రశ్నాపత్రాన్ని తయారు చేస్తారని గుర్తుంచుకోవాలి. పరీక్షల సమయంలో వీలయినంత వరకు మాంసాహారాన్ని, నూనె వంటకాలను భుజించకపోవడం మంచిది.

ఎక్కువసేపు మేలుకోకూడదు. దీనివల్ల చదువుకున్నది గుర్తుకురావడానికి అవరోధం ఏర్పడవచ్చు. పరీక్షకు కనీసం 2 గంటల ముందే చదవడం ఆపేసి ప్రశాంతంగా ఉండడం మంచిది. అలా చేయని పక్షంలో ఏకాగ్రత తక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. పరీక్షాకేంద్రంలో కనీసం అరగంట ముందు కూర్చుని శ్వాసను బాగా పీల్చి వదులుతూ ప్రశాంతంగా ఉండాలి.

ప్రశ్నాపత్రం ఇచ్చిన వెంటనే గాబరా పడకుండా స్పష్టంగా 2,3 సార్లు పేపరు చదవాలి. తెలిసిన వాటికి ఎక్కువ సమయం వృథా చెయ్యకుండా అన్ని ప్రశ్నలకూ ఉన్న సమయాన్ని కేటాయించాలి.

ప్రతి సబ్జెక్టును ఎప్పటికప్పుడు మళ్లీ మళ్లీ చదువుతుండాలి. టైమ్ మేనేజ్మెంటును అలవర్చుకోవాలి. పరీక్షలకు కావలసిన వస్తువులను ముందు రోజే సమకూర్చుకోవాలి. పరీక్ష హాలుకు అరగంట ముందే చేరాలి.

తల్లిదండ్రులు గుర్తుంచుకోవాల్సిన విషయాలు ఏమిటంటే ... మాటిమాటికీ ఎక్కువ మార్కులు రావాలని టార్గెట్ పెట్టి గుర్తు చేయకూడదు. 'మేం మా ఆర్థిక స్థోమతకు మించి మీ కోసం ఖర్చుపెట్టామని, కాబట్టి మంచి మార్కులు వచ్చి తీరాలని, నలుగురిలో మా పరువు నిలపాలనీ' లాంటి మాటలు పిల్లలతో చెప్పకూడదు. దానివల్ల పిల్లల్లో చదివేటప్పుడు ధ్యాస లోపిస్తుంది.

పిల్లలు చదివేటప్పుడు వాళ్లకు కష్టతరమైన సబ్జెక్టులను గమనించి వాటికి కాస్త ఎక్కువ సమయం కేటాయించాలి. తోటి విద్యార్థులతో చర్చిస్తే బాగా గర్తుండే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా పరీక్షల సమయంలో తోటి విద్యార్థులతో పోల్చుకోకూడదు, వారి కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకుంటానో లేదో అనే ఒత్తిడితో ఇంకా వెనుకబడే అవకాశం ఉంటుంది.

ప్రతి అరగంటకోసారి కళ్లు మూసుకుని అయిదు నిమిషాలు రెస్టు తీసుకోవాలి. చదివే సబ్జెక్టు ఓ పద్ధతిగా చదవాలి. అలా చేయలేకపోతే ఏకాగ్రత అంత తొందరగా కుదరదు.

చాలా మంది విద్యార్థులు పరీక్షల కోసమే చదువుతూ కంఠస్తం చేసి, ఆ పరీక్ష కాస్తా పూర్తయ్యాక వాటిని మరచిపోతుంటారు. అధ్యయనాన్ని కేవలం పరీక్షలకే పరిమితం చేయకూడదు. ఇవాళ చదువుకున్న విషయాన్ని మెదడులో భద్రపరచుకుంటే అది తర్వాత బాగా ఉపయోగపడవచ్చు.

ఎంతసేపు చదివాం అన్నది ముఖ్యం కాదు, ఎంత అర్థం చేసుకున్నామన్నది ముఖ్యం. కొంతమంది విద్యార్థులు రాత్రులు మెలకువగా ఉండి టీలు తాగుతూ చదువుతుంటారు. ఆషామాషీగా చదివే విద్యార్థుల కంటే ప్రణాళిక ప్రకారం తక్కువ సమయం చదివేవారే ఎక్కువ మార్కులు తెచ్చుకుంటారు. చదువు మీద అంకిత భావం, నిజాయితీ, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, క్రమశిక్షణ చాలా అవసరం. అనవసర విషయాల మీద ఆలోచన మీద చర్చ పెట్టి మానసిక శక్తిని వృథా చేసుకోకూడదు.

ప్రతి పాఠం చదివిన తర్వాత దాన్ని సంక్షిప్తంగా ఒక చోట రాసుకోవాలి. దీనివల్ల ముఖ్యమైన విషయాలు గుర్తుంటాయి ఎంత అవసరమో అంతే చదవండి. ఆసక్తి ఉన్న సబ్జెక్టుపై కాకుండా ఆసక్తి లేని సబ్జెక్టుపై ముందే దృష్టి కేంద్రీకరించండి.

-డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు అనంతపురం.

దోమలను ఇలా తరిమికొట్టండి

వేసవి మొదలైంది. దోమల బెడద క్రమక్రమంగా పెరుగుతోంది. దోమ కాటు వల్ల ఆరోగ్యం తీవ్రంగా ప్రభావితమౌతుంది. అయితే ఈ దోమలను వదిలించుకోవడానికి చాలామంది మార్కెట్లో లభించే దోమల నివారణ మందులు వాడుతుంటారు. వీటి వల్ల దోమల బెడద తగ్గినా వాటిలో ఉండే రసాయనాలు ఆరోగ్యానికి, ముఖ్యంగా చిన్న పిల్లలకు హానికరం. ఈ సమస్య నుంచి బయటపడాలంటే ఇంట్లో తయారు చేసుకోగల కొన్ని దోమల నివారణలను నిపుణులు సూచిస్తున్నారు.

అవసరమైన పదార్థాలు : ఎండిన వేప ఆకులు, కర్పూరం, ఒక దీపం

ఎలా ఉపయోగించాలంటే ...

ఒక దీపం తీసుకుని అందులో ఎండిన వేప ఆకులు, కొంచెం కర్పూరం వేయాలి. కర్పూరం తేలికగా మండుతుంది కాబట్టి దానిని వెలిగించాలి. పొగ కనిపించడం ప్రారంభించగానే, దీపాన్ని దోమలు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఉంచాలి. దీని నుంచి వెలువడే సహజ సువాసనను దోమలు ఇష్టపడవు. కాబట్టి అవి వెంటనే ఇంటి నుండి దూరంగా పారిపోతాయి.

మరికొన్ని చిట్కాలు..

వెల్లుల్లి వాసనను కూడా దోమలు ఇష్టపడవు. వెల్లుల్లి రసాన్ని నీటిలో కలిపి పిచికారీ చేయడం వల్ల దోమల బెడద ఇట్టే తొలగిపోతుంది.

నిమ్మకాయ, లవంగాలు : నిమ్మకాయ ముక్కలుగా కట్ చేసి, లవంగాలను వాటిపై అమర్చి గదిలో ఉంచాలి. ఈ వాసన దోమలను పారిపోయేలా చేస్తుంది.

వెనిగర్ : నీరు, వెనిగర్ కలిపి గదిలో స్ప్రే చేయడం వల్ల దోమల సంఖ్య తగ్గుతుంది.

సువాసన గల మొక్కలు : సిట్రోనెల్లా, తులసి వంటి మొక్కలు దోమలను దూరంగా ఉంచుతాయి. కాబట్టి ఇంటి పెరట్లోనే కాక, చిన్న చిన్న కుండీల్లో అలాంటి మొక్కలను ఇంట్లో కూడా ఉంచడం వల్ల దోమల బెడదను తగ్గించవచ్చు.

అనిల్‌తో సినిమా వేసవి నుంచే ...

చిరంజీవి తన కొత్త సినిమా గురించి ఓ కార్యక్రమంలో మాట్లాడారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తాను ఓ ఫుల్ కామెడీ ఎంటర్ టైనర్‌లో నటించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఆ చిత్రం వేసవిలో ప్రారంభమవుతుందని తెలిపారు. 'ఇది పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రం. ఆ మూవీ సెట్స్‌లో అడుగుపెట్టేందుకు నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అని చెప్పారు. ఈ సినిమాలో చిరంజీవి ద్విపాత్రాభినయం చేయబోతున్నట్లు తెలుస్తోంది. అనిల్ రావిపూడి చెప్పే సీన్స్ గురించి కూడా చిరంజీవి మాట్లాడారు. 'సినిమాలో ఆయా సన్నివేశాల గురించి అనిల్ నాకు చెబుతుంటే కడుపుబ్బా నవ్వుకున్నాను. దర్శకుడు కోదండ రామిరెడ్డితో పని చేసిన సమయంలో ఎలాంటి ఫీలింగ్ ఉందో ఇప్పుడు అనిల్‌తో అలాంటి ఫీలింగే ఉంది. ఈ సినిమా కచ్చితంగా అభిమానులకు నచ్చుతుంది' అని అన్నారు. సాహు గారపాటి, సుస్మిత (చిరంజీవి కుమార్తె) సంయుక్తంగా ఈ సినిమాకు నిర్మాతలు.

మా స్టార్‌డమ్ ఇంటి బయటే : జ్యోతిక

జ్యోతిక చాలా కాలం తర్వాత సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించారు. తాజాగా ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కిన వెబ్ సిరీస్ 'డబ్బా కార్టెల్' నెట్ ఫ్లెక్స్‌లో ఫిబ్రవరి 28 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ వెబ్ సిరీస్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో జ్యోతిక తన కెరీర్ గురించి, కుటుంబం గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 'తమిళ్‌లో తొలి సినిమానే సూర్యతో చేయడం ఎప్పటికీ మర్చిపోలేను. ఈ చిత్రం తర్వాత తమిళ్‌లో వరుస అవకాశాలు వచ్చాయి. నా కెరీర్‌లో చాలా మంచి పాత్రలు చేశాను. వాటిలో 'మోజి' సినిమా నాకు చాలా ఇష్టం. అందులో మూగ చెవిటి అమ్మాయిగా నటించాను. ఆ సినిమా నా కెరీర్‌కు మైలురాయి లాంటిది. న్యాయవాదిగా నటించిన సినిమా, ప్రిన్సిపల్‌గా చేసిన చిత్రాలు కూడా ఇష్టం. ఈ 'డబ్బా కార్టెల్' సిరీస్‌లో ప్రతి అంశం నన్ను ఆకర్షించింది. ఈ సిరీస్ కంటెంటే కింగ్ షవానా. అలాంటి గొప్పవారితో చేయడం మరింత ఆనందంగా ఉంది' అని తెలిపారు. 'ఇంట్లో సూర్య, మీరు ఫ్యామిలీతో ఎలా ఉంటారు?' అన్న ప్రశ్న ఎదురైనప్పుడు, 'మేము మా స్టార్ డమ్‌ను బయట వదిలేస్తాం. ఇంట్లోకి అడుగుపెట్టగానే మేం మామూలు తల్లిదండ్రులమే. పిల్లలకు బాక్స్‌లు ఇస్తాం. ప్రతి ఉదయం వారి ఆహారం గురించి ఆలోచిస్తాం. వాళ్ల పనులకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తాం' అని తెలిపారు.

కొత్త కథానాయిక

'సర్కార్ నౌకరి' ఫేమ్, ప్రముఖ సింగర్ సునీత తనయుడు ఆకాష్ కథానాయకుడిగా తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నం.1 మూవీలో భైరవి కథానాయికగా నటించింది. ఇది ఆమెకు డెబ్యూ మూవీ. శివ దర్శకత్వంలో తాటి బాలకృష్ణ నిర్మాణంలో సీనియర్ నటులు రఘుబాబు, పృథ్వీ, ప్రభావతి తరులు రఘుబాబు, పధ్వి, ప్రభావతి తదితరులు కొత్త సినిమాలో నటించారు. ఈ సందర్భంగా నిర్మాత తాటి బాలకృష్ణ మాట్లాడుతూ 'ఈ మూవీ విలేజ్ బ్యాక్‌గ్రౌండ్‌లో రూపొందిస్తున్నాం. రొమాంటిక్ లవ్ సస్పెన్స్, కామెడీ చిత్రం. కథానాయికగా భైరవిని తెలుగు తెరకు పరిచయం చేస్తున్నాం.' అని చెప్పారు. త్వరలోనే టైటిల్, విడుదల తేదీ ప్రకటిస్తామన్నారు.

పరోటా మాస్టర్‌గా విజయ్ సేతుపతి

కోలీవుడ్ నటుడు విజయ్ సేతుపతి నటించిన మరో సినిమా త్వరలో విడుదల కానుంది. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పార్టు పూర్తయి విడుదలకు సిద్ధంగా ఉంది. ఇందులో జోడీగా జాతీయ అవార్డు గ్రహీత నిత్యామీనన్ నటిస్తున్నారు. సత్యజ్యోతి ఫిలింస్ సంస్థ ఈ చిత్రాన్ని తెరకెక్కిందింది. యోగిబాబు, సెంబన్ వినోద్‌జోస్, దీపాశంకర్, శరవణన్, రోషిని హరిప్రియన్ ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ఇందులో విజయ్‌సేతుపతి పరోటా మాస్టర్‌గా నటిస్తున్నారు. ఆయన నటించిన 50వ సినిమా 'మహారాజా' సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది.

'మ్యాడ్ స్క్వేర్' టీజర్ విడుదల

'మ్యాడ్'కి సీక్వెల్‌గా 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం రూపొందింది. తాజాగా టీజర్ విడుదలైంది. ఓ వేడుకకు సంబంధించి.. దర్శకులు వెంకీ అట్లూరి (1116), అనుదీప్ కేవీ (516), నిర్మాత నాగవంశీ (116) పేర్లతో కూడిన చదివింపులతో టీజర్ ప్రారంభమైంది. కళ్యాణ్ శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ఓఐ ప్రధాన పాత్రల్లో నటించారు. సూర్యదేవర నాగవంశీ సమర్పణలో హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మార్చి 29న ఈ చిత్రం విడుదల కానుంది.

'ప్రేమకు జై' ప్రీ రిలీజ్ వేడుక

అనిల్ బురగాని, ఆర్.జ్వలిత జంటగా నటించిన చిత్రం 'ప్రేమకు జై'. మల్లం శ్రీనివాస్ దర్శకత్వంలో అనసూర్య ఈ చిత్రాన్ని నిర్మించారు. మల్లం శ్రీనివాస్ దర్శకత్వంలో అనసూర్య నిర్మించిన ఈ చిత్రం మార్చిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకకు దర్శక, నిర్మాత సాయివెంకట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సినిమా విజయం సాధించాలని ఆకాంక్షించారు. గ్రామీణ నేపథ్యంలో ఓ వాస్తవ సంఘటన ఆధారంగా ఈ సినిమా తీశామని మల్లం శ్రీనివాస్ చెప్పారు.

కదం తొక్కిన ఢిల్లీ బౌలర్లు

గుజరాత్ జెయింట్స్ మహిళలపై ఘన విజయం

బెంగళూరు: మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో గుజరాత్ జెయింట్స్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న ఢిల్లీ కెప్టెన్ లానింగ్ నమ్మకాన్ని బౌలర్లు వమ్ము చేయలేదు. ఢిల్లీ బౌలర్లు శిఖా పాండే(2/18), మారిజన్ కాప్(2/17), (4-1-17-2), అన్నాబెల్ సదర్‌ల్యాండ్(2/20)కి తోడు టిటాస్ సధు, జెస్ జొనాస్సెన్ తలా ఒక వికెట్‌తో చెలరేగారు. దీంతో గుజరాత్‌ను 127పరుగులకే పరిమితమైంది. ఆ లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ 15.1ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 131పరుగులు చేసి విజయం సాధించింది. ఢిల్లీ బ్యాటర్లు జొన్నాసెన్(61; 32బంతుల్లో 9ఫోర్లు, 2 సిక్సర్లు), షెఫాలీ వర్మ(44; 27బంతుల్లో 5ఫోర్లు, 3సిక్సర్లు) కీలకపాత్ర పోషించారు. అంతకుముందు గుజరాత్ బ్యాటర్లలో భారతి ఫుల్మలి (40నాటౌట్; 29బంతుల్లో, 4ఫోర్లు, 2సిక్సర్లు) ఒక్కరే చెప్పుకోదగ్గ స్కోర్ చేసింది. భారతి ఇన్నింగ్స్ చివరి వరకు క్రీజ్‌లో నిలిచింది. ఆ తర్వాత డియాంద్రా డొటిన్(26), తనూజా కన్వర్(16), బెత్ మూనీ(10) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. హర్లీన్ డియోల్ 5, ఫోబ్ లిచ్‌ఫీల్డ్ 0, కెప్టెన్ ఆష్లే గార్డ్‌నర్ 3, కశ్వీ గౌతమ్ 0, సిమ్రన్ షేక్ 5, మేఘనా సింగ్ 0 పరుగులకు ఔటయ్యారు. ప్రియా మిశ్రా ఒక్క పరుగుతో అజేయంగా నిలిచింది.

మహిళల ప్రిమియర్ లీగ్‌లో నేడు...
ముంబయి ఇండియన్స్ × యుపి వారియర్స్
(వేదిక: బెంగళూరు; రాత్రి 7.30గం॥లకు)

స్కోర్‌బోర్డు...

గుజరాత్ జెయింట్స్ మహిళల ఇన్నింగ్స్: మూనీ (సి)నిక్కి ప్రసాద్ (బి)శిఖా పాండే 10, హర్లీన్ డియోల్ (సి)బ్రైస్ (బి)కాప్ 5, లిచ్‌ఫీల్డ్ (ఎల్‌బి)కాప్ 0, గార్డినర్ (బి)టిటాస్ సద్దు 3, కశ్వీ గౌతం (సి)నిక్కి ప్రసాద్ (బి)శిఖా పాండే 0, డోటిన్ (బి)సథర్లాండ్ 26, తనూజ కన్వార్ (రనౌట్)షెఫాలీ/మిన్ను మణి 16, భార్తి ఫుల్మాలీ (నాటౌట్) 40, సిమ్రన్ షేక్ (సి)లానింగ్ (బి)సథర్లాండ్ 5, మేఘ్నా సింగ్ (బి)జొన్నాసెన్ 0, ప్రియా మిశ్రా (నాటౌట్) 1, అదనం 21. (20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 127పరుగులు. **వికెట్ల పతనం:** 1/16, 2/16, 3/20, 4/20, 5/41, 6/60, 7/111, 8/121, 9/122 **బౌలింగ్:** శిఖా పాండే 3-0-18-2, కాప్ 4-1-17-2, టిటాస్ సద్దు 2-0-15-1, సథర్లాండ్ 4-0-20-2, మిన్ను మణి 4-0-21-0, జొన్నాసెన్ 3-0-24-1.

ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల ఇన్నింగ్స్: లానింగ్ (సి)కశ్వి గౌతమ్ 3, షెఫాలీ వర్మ (ఎల్‌బి)గార్డినర్ 44, జొన్నాసెన్ (నాటౌట్) 61, రోడ్రిగ్స్ (సి)ఫుల్మాలీ (బి)తనూజ కన్వార్ 5, సథర్లాండ్ (సి)మూనీ (బి)కశ్వీ గౌతమ్ 1, మారిజానే కాప్ (నాటౌట్) 9, అదనం 8. (15.1ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 131పరుగులు. **వికెట్ల పతనం:** 1/14, 2/88, 3/114, 4/115 **బౌలింగ్:** డోటిన్ 4-0-30-0, కశ్వీ గౌతమ్ 4-0-26-2, గార్డినర్ 3-0-33-1, మేఘ్నా సింగ్ 1-0-8-0, ప్రియా మిశ్రా 1.1-0-18-0, తనూజ కన్వార్ 2-0-13-1.

మహిళల ప్రిమియర్ లీగ్ పాయింట్ల పట్టిక

జట్లు	ఆ	గె	ఓ	పా	నె.ర.
ఢిల్లీ క్యాపిటల్స్	5	3	2	6	-0.22
బెంగళూరు	4	2	2	4	+0.61
ముంబయి	3	2	1	4	+0.61
యుపి వారియర్స్	4	2	2	4	+0.16
గుజరాత్ జెయింట్స్	4	1	3	2	-0.97

ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మ్యాచ్ వర్షార్పణం



రావల్పిండి: ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్ల మధ్య మంగళవారం జరగాల్సిన గ్రూప్-బి లీగ్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. వర్షం కారణంగా కనీసం టాస్ వేసేందుకు కూడా అవకాశం దక్కలేదు. దీంతో ఇరుజట్లకు ఒక్కో పాయింట్ కేటాయించారు. ఈ క్రమంలో గ్రూప్-బి నుంచి సెమీస్‌కు చేరే జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లకు ఇది రెండో మ్యాచ్ కావడంతో మూడో, చివరి లీగ్ మ్యాచ్‌లో ఈ జట్లు ప్రత్యర్థి జట్టుపై గెలిస్తేనే సెమీస్‌కు చేరే ఛాన్స్ దక్కనుంది. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు తమ తొలి లీగ్ మ్యాచ్‌లో గెలుపొందగా.. ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లండ్ జట్లు ఓటమిపాలయ్యాయి. ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లండ్ జట్లకు రెండేసి మ్యాచ్‌లు ఉన్న క్రమంలో ఈ రెండు జట్లు తమ చివరి రెండు మ్యాచుల్లో తప్పనిసరిగా గెలవాల్సి ఉంది. దక్షిణాఫ్రికా జట్టు తన చివరి లీగ్ మ్యాచ్‌ను ఇంగ్లండ్‌తో, ఆస్ట్రేలియా జట్టు తన చివరి లీగ్ మ్యాచ్‌ను ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడనున్నాయి. ఇంగ్లండ్-ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య బుధవారం జరిగే లీగ్ మ్యాచ్‌లో ఓడిన జట్టు సెమీస్‌కు చేరే ఛాన్స్ కోల్పోయినట్లే.

ఛాంపియన్స్ ట్రోఫీలో నేడు **ఆఫ్ఘనిస్తాన్ × ఇంగ్లండ్** (వేదిక: లాహోర్; మ.2.30గం॥లకు)

నెదర్లాండ్స్‌కు మహిళల జట్టు ఝలక్

భువనేశ్వర్: ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్‌లో భారత పురుషుల, మహిళల జట్లు సత్తా చాటాయి. సోమవారం ఇంగ్లండ్ చేతిలో పురుషుల జట్టు, నెదర్లాండ్స్ చేతిలో మహిళల జట్టు ఓటమిపాలవ్వగా.. మంగళవారం జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో మహిళలజట్టు షూట్-ఆఫ్‌లో ఒలింపిక్ ఛాంపియన్ నెదర్లాండ్స్‌కు ఝలక్ ఇవ్వగా.. ఇంగ్లండ్ జట్టుపై పురుషుల జట్టు 2-1 గోల్స్‌తో విజయం నమోదు చేసుకుంది. కళింగ హాకీ స్టేడియంలో తొలుత జరిగిన మహిళల మ్యాచ్ నిర్ణీత సమయం ముగిసేసరికి ఇరుజట్లు 2-2గోల్స్‌తో సమంగా ఉండగా.. షూట్ ఆఫ్‌లో దీపిక, ముంతాజ్ ఖాన్‌లో గోల్స్ చేయగా.. నెదర్లాండ్స్ తరఫున మారిజ్ వీస్ మాత్రమే గోల్ చేయగల్గింది. సోమవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 2-4గోల్స్ తేడాతో నెదర్లాండ్స్ చేతిలో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఇక పురుషుల జట్టు రెండో క్వార్టర్ ముగిసేసరికి ఇరుజట్లు 1-1గోల్స్‌తో సమంగా నిలిచాయి. మూడో క్వార్టర్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీని గోల్‌గా మలచడంతో భారత్ 2-1గోల్స్ ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత ఇరుజట్లు గోల్స్ చేయడంలో విఫలమయ్యాయి. భారత్ తరఫున తొలి గోల్‌ను హర్మన్‌ప్రీత్, ఇంగ్లండ్ తరఫున తొలి గోల్‌ను విలియమ్సన్ కానర్ చేశారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68